kids around the world

www.katw.net

KIDStory®

KIDStory is a program of

kids around the world®

# సంవత్సరము A

“ఒక తరమువారు మరియొక తరమువారి యెదుట నీ క్రియలను కొనియాడుదురు
నీ పరాక్రమక్రియలను తెలియజేయుదురు.” కీర్తనలు 145:4

Unless otherwise indicated, all Scripture quotations are from The Holy Bible, New Century Version®. Copyright © 2005 by Thomas Nelson, Inc. Used by permission. All rights reserved.

©Kids Around the World 2016

katw.net

# కిడ్‌స్టోరీ మరియు స్టోరీ క్లబ్స్‌కు స్వాగతము

**ఒక తరమువారు మరియొక తరమువారియెదుట నీ(దేవుని) క్రియలను కొనియాడుదురు**
**నీ పరాక్రమక్రియలను తెలియజేయుదురు.** కీర్తనలు 145:4

యేసు అనే సినిమా ద్వారా మీరు మీ సమాజములోని చిన్నారులను దేవుని కొరకు పట్టుకొని శిష్యులనుగా చేయుటకు నిర్ణయించుకున్నందుకు మేమెంతో సంతోషిస్తున్నాము. ఈ సినిమా ప్రపంచమంతటా మిలియన్లమంది ప్రజలను ప్రభావితం చేస్తుంది మరియు చిన్నారుల కొరకు చిన్నారుల వర్షన్ కుడా ఇప్పుడు అందుబాటులో ఉన్నది.

ఈ కరదీపికలోని అంశములు మరియు పాఠాలు కిడ్‌స్టోరీ (KIDStory) అనే వ్యూహంలో భాగం, ఇది పిల్లలు యేసును తెలుసుకునే అనుకూల వాతావరణమును సృష్టించడానికి నాయకులను సిద్ధపరుస్తుంది. మీరు ఇక్కడ కనుగొనేది మీరు బైబిల్ నుండి బోధించే విధానంలో విప్లవాత్మక మార్పులను కలిగిస్తుందని మేము నమ్ముతున్నాము మరియు ఆయన వాక్యము మరియు ఆత్మ ద్వారా మీ జీవితం కూడా రూపాంతరం చెందుతుంది. పిల్లలు దేవుని కథలో కేవలం ప్రేక్షకులు కాకుండా ప్రత్యక్ష సాక్షులు మరియు దేవుని కథలో చురుకుగా పాల్గొనేవారు అవుతారు. కిడ్‌స్టోరీ యేసు బోధనా పద్ధతిపై అనగా: కథలు చెప్పడం, పరస్పర అనుభవాలు మరియు అర్థవంతమైన చర్చలపై ఆధారపడుతుంది

ఈ వ్యూహాలు నేర్చుకోవడం సరదాగా ఉంటాయి మరియు వీటిని ఇతరులతో పంచుకొనుటకు మరియు వాడుకొనుటకు సులభంగా ఉంటాయి. నాయకులకు ఉపన్యాసం కాకుండా వినడం నేర్పుతాయి... పరిశుద్ధాత్మ మరియు చిన్నారుల ప్రతిస్పందనలను వినండి, ఆ తరువాత చిన్నారులను కూడా వినడానికి మరియు దేవుని స్వరానికి విధేయులుగా ఉండటానికి ప్రోత్సహించండి. నాయకులు అడిగే ప్రశ్నలు మరియు పరస్పర చర్యలు కేవలం సమాచారాన్ని నేర్చుకోవడమే కాదు, హృదయం మరియు మనస్సు యొక్క పరిశుద్ధాత్మ ద్వారా పరివర్తనను సులభతరం చేస్తాయి. కిడ్‌స్టోరీ అనేది దేవుడు తన కథ మరియు అయన ఆత్మ ద్వారా ఒక జీవితాన్ని, ఒక కుటుంబాన్ని మరియు చివరికి ఒక సమాజాన్ని మార్చడం గురించి తెలియ జేస్తుంది.

## ప్రాముఖ్యమైన అంశములు

నాయకులకు శిక్షణ ఇస్తున్నా లేదా పిల్లల బృందమునకు నాయకత్వం వహిస్తున్నా, కిడ్‌స్టోరీ యొక్క ప్రతి అంశంలో మీరు కనుగొనే కొన్ని విషయాలు ఉన్నాయి అవి ఏమనగా. పిల్లలు నేర్చుకునే వాతావరణాలను సృష్టించాలని మేము కోరుకుంటున్నాము: దేవుడు ఎవరు, వారు ఎవరు (వారి ఉద్దేశ్యం మరియు విలువ) మరియు యేసుతో నిజమైన మరియు వ్యక్తిగత సంబంధం ఎలా కలిగి ఉండాలి. కింది ప్రాముఖ్యమైన అంశములను సాధన చేసినప్పుడు ఈ విషయాలు జరుగుతాయని మేము నమ్ముతున్నాము:

- **బైబిల్ కేంద్రితము:** పిల్లలకు బోధించడంలో మరియు నాయకులకు శిక్షణ ఇవ్వడంలో ప్రతి పాఠం యొక్క ప్రధాన అంశం బైబిల్ కథ. ప్రతి అంశము ఎల్లప్పుడూ కథకు తిరిగి వస్తూ, దేవుడు ఎవరో మరియు ఆయనను ఎలా అనుసరించాలో తెలుయజేస్తుంది.
- **సరదా:** ఈ సత్యాలు పిల్లల దైనందిన జీవితంలో ఒక భాగంగా ఉండాలని మేము కోరుకుంటున్నాము. ఇది జరగడానికి మరియు చిన్నారులను నిమగ్నం చేయడానికి, ఇది సరదాగా ఉండాలి. ఆహ్లాదం మరియు నవ్వు ఉన్నప్పుడు, పిల్లలు పాల్గొనాలని కోరుకుంటారు, తిరిగి వచ్చి వారి స్నేహితులను వారితో తీసుకువస్తారు.
- **సాధికారత:** కిడ్‌స్టోరీ సరళమైనది మరియు ఆచరణాత్మకమైనది. ఈ వ్యూహాన్ని ఎలా ఉపయోగించాలో నాయకులు ఇతరులకు చూపించగలరు మరియు పిల్లలు బైబిల్ కథలను కుటుంబ సభ్యులకు మరియు స్నేహితులకు తిరిగి చెప్పవచ్చు.
- **సంబంధర్ధకమైనది:** పిల్లలను యేసుకు దగ్గర చేసే అన్ని విషయాలలో, సన్నిహిత సంబంధాలు చాలా ప్రాముఖ్యం. ఇది కేవలంపాఠం నేర్పించడం మాత్రమే కాదు, అది పిల్లలను గురించి తెలుసుకోవడం మరియు వారి హృదయాల్లో మరియు ఆత్మలలో ఏమి జరుగుతుందో తెలుసుకొనుట.
- **ఆత్మ ద్వారా నడిపించబడుట:** యేసు బోధించిన అన్ని విషయాలను పరిశుద్ధాత్మ మీకు బయలుపరచునని యేసు వాగ్దానం చేశాడు. పరిశుద్ధాత్మ ఒక జీవితాన్ని మార్చేవాడు. పరిశుద్ధాత్మ మనలను నడిపించే దిశలలో మనం వినడం మరియు కదలడం అవసరం.

# స్టోరీ క్లబ్స్

*స్టోరీ క్లబ్స్ అనునవి పిల్లలు నాయకుల ద్వారా మరియు ప్రభువు ద్వారా స్వాగతించబడుటకు, ప్రేమించబడుటకు మరియు ఆశీర్వదించ బడుటకు యేసు ద్వారా సృష్టించబడినట్లు ఉండాలి.*

**స్టోరీ క్లబ్ అనేది పిల్లలు ఆనందించే** మరియు వారు నేర్చుకుంటున్న మరియు అనుభవిస్తున్న వాటిని పంచుకోవడానికి ఉచితమైన ప్రదేశం; అక్కడ దేవుని సన్నిధి చాలా నిజముగా మరియు స్పష్టంగా కనిపిస్తుంది. పిల్లలు కేవలం పుస్తకం నుండి కాక సంబంధాల నుండి నేర్చుకుంటారు. ఇక్కడే వారు సురక్షితంగా భావిస్తారు మరియు ఇతరుల ద్వారా వారు అంగీకరించబడతారు. పిల్లలను ఆత్మీయంగా ఎలా నడిపించాలో తల్లిదండ్రులు మరియు నాయకులు తెలుసుకోవడానికి మరియు ఎదగడానికి  స్టోరీ క్లబ్‌లు కూడా సురక్షితమైన ప్రదేశం – ప్రజలు స్థిరంగా సన్నద్ధమయ్యే మరియు ప్రోత్సహించబడే ప్రదేశం.

**స్టోరీ క్లబ్లు ఎక్కడైనా, ఎప్పుడైనా కూడుకొనుటకు** ఎంతో సౌకర్యవంతముగా ఉంటుంది మరియు నాయకులు వాటికీ తమ అనుకూలమైన పేరులు కూడా పెట్టుకొనవచ్చును. తమ పేరును కూడా ఇవ్వగలరు. స్టోరీక్లబ్‌ను ప్రత్యేకమైనదిగా చేసేదేదనగా 5 ప్రధాన ప్రాముఖ్యతల యొక్క అనువర్తనం. స్టోరీక్లబ్‌లో, బైబిల్ యొక్క కథలు సరదాగా, సృజనాత్మకంగా, బైబిల్ ప్రకారం ఖచ్చితమైనవిగా చెప్పబడ్డాయి. దేవుని కథ చెప్పడం ఎంత ముఖ్యమైనా అంత మాత్రమే సరిపోదు కానీ వినడం కూడా ప్రముఖ్యమినదే. – ఆత్మచెప్పేది ఆలకించడం మరియు చిన్నారులు చెప్పేది కూడా ఆలకించడం ద్వారా అది చిన్నారుల హృదయాన్ని  ఆత్మఎలా కదిలిస్తుందో తెలుపుతుంది.

**దేవుని కథను చెప్పడానికి మరియు తిరిగి చెప్పడానికి ఉపయోగించే పద్ధతులు** పిల్లల హృదయాలలో పరిశుద్ధాత్మ పనిచేయడానికి అనుమతించే ఆకర్షణీయమైన ప్రశ్నలతో కూడి ఉంటాయి. ఇది పిల్లలు వినిన మరియు నేర్చుకున్నదానిపై ఆధారపడి వుంటుంది, తద్వారా ఇది నిజమైన జీవితములో మార్పును తెస్తుంది. నాయకులు అడిగే ప్రశ్నలు కథ జ్ఞాపకం కోసం మాత్రమే కాదు, హృదయం మరియు మనస్సు యొక్క మార్పు కోసం, నిజ జీవిత అన్వయింపుకు దారితీస్తాయి. ఈ రకమైన వాతావరణాన్ని పెంపొందించడం నాయకులకు పరిశుద్ధాత్మ బోధించే మరియు బహిర్గతం చేసే విషయాలను అనుసరించే అవకాశాన్ని అందిస్తుంది.

---

మనము వాస్తవ పాఠాలను తెలుసుకోవడానికి ముందు, KIDStory పాఠం మరియు స్టోరీక్లబ్ యొక్క విభిన్న అంశాలను క్లుప్తంగా మీకు తెలియజేయాలనుకుంటున్నాము. తరువాత 3 పేజీలు ఈ విభిన్న భాగాలను క్లుప్తీకరించదానికి మరియు వివరించడానికి సృష్టించబడ్డాయి – ప్రతి ఒక్కటి పిల్లలను బైబిల్లో, ఒకరిని ఒకరు మరియు దేవునితోనే నిమగ్నం చేయడానికి ఒక ప్రత్యేకమైన ఉద్దేశ్యం ఉంది.

ప్రపంచ నలుమూలలా చిన్నారులను గురించి మరిన్ని వివరాల కొరకు katw.net దర్శించండి.
ప్రత్యేకముగా కిడ్‌స్టోరీ గురించి మరిన్ని వివరాల కొరకు katw.net/kidstory దర్శించండి.

కాబట్టి, స్వాగతం!! దేవుని కథను చెప్పుట ద్వారా మరియు ఆయన ఆత్మ పని చేయుట ద్వారా జీవితాలను దేవుని మార్పు చేసే దేవుని నిరీక్షణతో చిన్నారులను ప్రభావితం చేయుటకు దేవుడు అనేక ద్వారములను తెరవాలని మేము ప్రార్థిస్తున్నాము.

# కిడ్‌స్టోరీ కొరకు పాఠపు ఫార్మాట్

**ప్రారంభము:**

- చిన్నారులు వ్యక్తిగత కథను పంచుకోనునట్లు ఒక ప్రశ్న లేక ఆక్టివిటీని ఎంపిక చేసుకోండి.
- జవాబు చిన్నారుల నుండి ఒక ఉద్రేకమును సృష్టించాలి.
- అవును లేక కాదు అని జవాబు కంటే ఎక్కువ జవాబును ఇచ్చే ప్రశ్న అడగాలి.

> ప్రారంభము చిన్నారులను ప్రత్యక్షంగా బైబిల్ కథలోనికి నడిపించదు కానీ చిన్నారులు ఆ దిశలో అలోచించునట్లు నడిపిస్తుంది.

**నేపథ్యం:**

- పదాలను నిర్వచించండి లేదా పిల్లలకు తెలియని భౌగోళిక స్థానాలు మరియు సాంస్కృతిక వ్యత్యాసాలను వివరించండి.
- ఈరోజు కథకు ముందు జరిగిన ముఖ్యమైన సంఘటనలను వివరించండి.
- అనువర్తిస్తే మునుపటి కథలోని ముఖ్యమైన అంశాలను సమీక్షించండి.

> పదాలను వివరించడానికి మీరు కథ సమయంలో ఆగిపోవాలనుకోవడం లేదు, కాబట్టి నేపథ్య సమయంలో వాటన్నింటి గుండా వెళ్లాలని నిర్ధారించుకోండి.

**కథ చెప్పండి:**

- కథను 4 లేక 5 అధ్యాయములుగా విభజించండి.
- చిన్నరులను కథలో నిమగ్నమగునట్లు చేయండి.
- కథ మరింత ఆకర్షణీయంగా మరియు ఇంటరాక్టివ్‌గా ఉండునట్లు నాటకీయ అంశాలను ఉపయోగించండి. వీలైతే బృందమునకు చూపించడానికి దృశ్య వస్తువులను ఉపయోగించండి.
- పిల్లలు నేర్చుకోవడానికి కథ యొక్క పొడవును తగిన విధంగా ఉంచండి, తద్వారా వారు ఇతరులకు చెప్పగలరు.

> బైబిల్‌లో ఎలా ఉందో అలాగే కథను చెప్పండి. మీ స్వంత మాటలు లేక అర్థాలు కలపవద్దు. దానిని జ్ఞాపకమున్చుకొనునట్లు చేయండి కానీ దేవుని వాక్యము మీద నిలబడండి.
>
> ఈ కథ బైబిల్ నుండి వచ్చినదనీ మరియు అది సత్యమనీ చిన్నారులు తెలుసుకోనునట్లు చేయుట కష్టతరమైనది.

**తిరిగి చెప్పండి:**

- చిన్నారులు కథ చదివి మరియు తిరిగి చెప్పటానికి వారు బైబిల్స్ కలిగి యుండునట్లు చూడండి.
- చిన్నారులను నిమగ్నము చేయుటకు ఒక ఆట లేక ఆక్టివిటీని ఎన్నుకోండి.

> చిన్నారులు తిరిగి కథ చెప్పేటప్పుడు బైబిల్ ప్రకారముగా ఖచ్చితముగా ఉండునట్లు చూడండి.

**అన్వేషణ & స్పందన ప్రశ్నలు:**

- పరిశుద్ధాత్మ దేవుడు సంభాషణను నడిపించునట్లు పాఠము కొరకు ప్రార్థించండి.
- కేవలం మెదడును మాత్రమే కాక హృదయమును కూడా నిమగ్నమగునట్లు చేసే ప్రశ్నలు అడగండి.

> చిన్నారుల హృదయాల్లో మరియు మనస్సులో దేవుడు ఏమి చేస్తున్నాడో వాటిని గురించిన వాస్తవాలను జ్ఞాపకముచుకొనునట్లు చిన్నారులను కదిలించండి. ప్రతి వ్యక్తి ప్రత్యేకించి తనకు తాను అన్వయిచుకొనుటకు ప్రత్యేకంగా వారి కోసం మాట్లాడే ఆత్మ వారికి అవసరమని మేము కోరుకుంటున్నాము.

# కిడ్‌స్టోరీ పాఠములకు ఆలోచనలు

**కథ చెప్పండి:**

- కాస్ట్యూమ్స్ లేదా వస్తువులను ఉపయోగించండి.
- పిల్లలు శబ్ధములను సృజించే లాగున చూడండి (వర్షం ధ్వని పుట్టించడానికి చేతులు రుద్దడం).
- గది అంతా తిరగండి. చాలా ముఖ కవళికలను ఉపయోగించండి.
- కర్త లాగా కథ చెప్పండి (మీరు కథలోని పాత్రలలో ఒకరు అయినట్టు).

**తిరిగి చెప్పండి:**

- ఆట: మ్యూజికల్ చైర్స్. కుర్చీ లేకుండా ఓడిపోయిన వ్యక్తి లేదా మిగిలిన వ్యక్తి కథలోని మొదటి భాగమును చెప్పాలి. కథ పూర్తిగా చెప్పబడేంత వరకు దీనిని చేస్తూ ఉండండి.
- ఆర్ట్: బిల్ బోర్డ్: కథను చెప్పుటకు రోడ్డు ప్రక్కన బిల్ బోర్డును రూపకల్పనా చేయండి.
- డ్రామా: చిన్నారులకు ఒక వస్తువును ఇచ్చి కథను చెప్పుటకు దానిని ఎన్ని విధాలుగా ఉపయోగించవచ్చునో చూడండి.
- మ్యూజిక్: కథలోని ప్రధాన సంఘటనలను ఉపయోగించి రాప్‌ను సృష్టించండి.
- వ్రాయుట: తరువాత ఏమిటి, చిన్నారులు కథలో ఏమి విన్నారో దానిలో దేవుడేమి చేయమని చెప్పాడో దానిని వ్రాయునట్లు చేయండి.

---

**అన్వేషణ & స్పందన ప్రశ్నలు: తల ప్రశ్నలు (వాస్తవాలు)**

- ఈ కథలో ఏది ప్రాముఖ్యమైనది?
- మీరు అక్కడ ఉండునట్లు ఊహించారా? మీరేమి విన్నారు / చూసారు / వాసన చూసారు / భావించారు?
- ఈ కథలో దేవుడు / యేసు ఏమి బోధించారు?
- ఇలా జరిగినప్పుడు దేవుడు / యేసు ఎలా స్పందించారు?
- దేవుడు / యేసు ఎలా ఉంటారనుటను గురించి మనమేమి నేర్చుకున్నాము?
- ఈ కథలో వ్యక్తులు ఒకే విధముగా / విభిన్నముగా ఎలా ఉంటారు?

**చేతి ప్రశ్నలు (క్రియ)**

- మీ జీవితములో మార్పు అవసరమని తెలియజేసిన సంగతులు ఈరోజు మీరు ఏమి విన్నారు?
- కథ వినిన తరువాత, మీరెలా విభిన్నముగా జీవించగలరు?
- ఈ వారము మీరు ఈ కథను ఎవరితో పంచుకుంటారు?
- దేవుడు తన కథలో మీరెలాంటి భాగమును కలిగి యుండాలని దేవుడు ఆశిస్తున్నాడు?

**హృదయ ప్రశ్నలు (భావనలు)**

- కథలోని అత్యంత ప్రముఖ్యమైన భాగామేదని మీరనుకుంటున్నారు?
- మీరు కథను వినుచుండగా మీరెటు వంటి భావనలను కలిగి యున్నారు?
- ఈ కథలో ________________________ హృదయము మరియు మనస్సులో ఏమి జరుగుతుందని నీవు ఆలోచిస్తున్నావు?
- ఇప్పుడు దేవుడు / యేసును గురించి మీరెలా భావిస్తున్నారు?
- దేవుడు ఈ కథను బైబిల్‌లో ఎందుకు ఉంచాడని నీవు అనుకుంటున్నావు?

# స్టోరీ క్లబ్స్  కొరకు పాఠపు ఫార్మాట్

**ప్రారంభము:**

- పిల్లలను పలకరించండి మరియు వారికి స్వాగతించే వాతావరణాన్ని సృష్టించండి
- క్లబ్ సమయాన్ని అధికారికంగా ప్రారంభించుట
- ప్రార్థన

**ఆటలు:**

- సరదాగా ఆనందించండి!
- ఎక్కడైతే సంబంధాలు నిర్మించబడుతున్నాయో అక్కడ పిల్లలు మరియు నాయకులు పనితో ఖాళీ లేకుండా ఉంటారు.
- పిల్లలందరూ నిమగ్నమయ్యే ఆటలను ఎంచుకోండి.

**పెద్ద సమూహం:**

- కిడ్‌కనెక్ట్: పిల్లలు వారి నాయకులతో కలిసి చిన్న బృందములుగా కూడుకొని వారములోని కథలను పంచుకుంటారు ఇందులో హ్యాండ్ ప్రశ్నలకు సమాధానముల నుండి మునుపటి నిర్ణయాలను అనుసరిస్తారు. ఓపెనింగ్ ఇక్కడ లేదా పెద్ద సమూహంలో చేయవచ్చు.
- ఆరాధన: దేవునితో అనుసంధానము
- బైబిల్ కథ యొక్క నేపథ్యం మరియు మరియు వాటిని సృజనాత్మక చెప్పడం.
- కథ పునర్విమర్శ మరియు కథను తిరిగి చెప్పే ఒక ఆక్టివిటీ.

**చిన్న సమూహం:**

- ప్రతి వారం వివిధ రకాల కార్యకలాపాలను ఉపయోగించి బైబిల్ కథను తిరిగి చెప్పండి.
- తల, గుండె మరియు చేతి ప్రశ్నలను అడగండి.
- ప్రార్థనలో ముగించి ఆశీర్వదించండి.

**ముగింపు:**

- బైబిల్ కథను తిరిగి చెప్పడానికి స్వచ్చందముగా ముందుకు రండి.
- ముగింపు పదాలు, ప్రకటనలు, ప్రార్థన.
- తల్లిదండ్రులను శుభాకాంక్షలు తెలియజేయండి.

ప్రారంభము అనేది పిల్లల్ని ఒక చోట చేర్చి, వారికి స్వాగతించే అనుభూతిని కలిగించి నాయకులతో మరియు వారి స్నేహితులతో అనుసంధానము కలిగించుట.

పిల్లలు ఆనందించే చోట మీరు సురక్షితమైన వాతావరణాన్ని సృష్టించాలనుకుంటున్నారు, ప్రతి ఒక్కరూ పాల్గొంటారు మరియు వారి స్నేహితులను ఆహ్వానించాలనుకుంటున్నారు.

వ్యక్తిగత పరస్పర చర్య, కిడ్ కనెక్ట్ సమయంతో మరియు చేతి ప్రశ్నలకు గత సమాధానములతో జరుగుతుంది కాబట్టి శిష్యత్వము కొనసాగుతుంది. పిల్లలు అక్కడ ఉన్నట్లు ఊహించే విధంగా బైబిల్ కథ చెప్పబడుతుంది. చిన్న సమూహ పరస్పర చర్య ద్వారా సమాజం ఏర్పడుతుంది మరియు ఆరాధన మరియు ఆయన వాక్యం ద్వారా దేవునితో అనుసంధించబడతాము.

పిల్లలను దేవుని వాక్యంతో క్రమశిక్షణను నేర్పిస్తున్నప్పుడు మరియు ఆత్మ యొక్క నాయకత్వానికి ప్రతిస్పందనగా ప్రేమ మరియు శ్రద్ధ చూపించే సమయం ఇది.

సాక్ష్యములు మరియు స్నేహితులతో తిరిగి రావడానికి ఉత్సాహాన్ని కల్పిస్తూ క్లబ్ సమావేశాన్ని దగ్గరగా తీసుకురండి.

# కిడ్ స్టోరీ

# బైబిల్ కథల సంపుటి - సంవత్సరము ఏ

**1. దేవుడు సమస్తమును సృష్టించును** – ఆదికాండము 1:1, 3–5; 6–25 (క్లుప్తీకరణ), 26, 31; 2:1–3

**2. ఆదాము మరియు హవ్వ : మొదటి పాపము** – ఆదికాండము 3:1–7

**3. నోవాహు ఓడను నిర్మించుట** – ఆదికాండము 6:17–22

**4. నోవాహు: జంతువులు ఓడలోనికి ప్రవేశించుట** – ఆదికాండము 7:5–10

**5. నోవాహు: రంగులతో కూడిన ఒక వాగ్దానము** – ఆదికాండము 9:8–15

**6. బాబెల్ గోపురం** – ఆదికాండము 11:1–9

**7. మోషే – జమ్ముపెట్టెలో బాలుడు** – నిర్గమకాండము 2:1–10

**8. మోషే మరియు మండుచున్న పొద** – నిర్గమకాండము 3:1–12

**9. మోషే ఆరిన నేలను ఎర్ర సముద్రమును దాటుట** – నిర్గమకాండము 14:21–31

**10. మోషే వాగ్దాన భూమికి వేగులను పంపించుట** – నిర్గమకాండము 13:25–33

**11. యెహొషువా: యెరికో గోడలు కూలి పోవుట** – యెహొషువా 6:8–16,20

**12. ఎలిషా: నామాను స్వస్థ పరచబడుట** – 2 రాజులు 5:9–15

**13. యెషయా కు దేవుడిచ్చిన దర్శనము** – యెషయా 6:1–8

**14. యేసు జననము: మరియా వద్దకు దేవదూత వచ్చుట** – లూకా 1:26–38

**15. ఒక బాలుడుగా యేసు** – లూకా 2:41–52

**16. నికొదేము యేసును దర్శించుట** – యోహాను 3:1–8, 16– 17

**17. యేసు: తప్పి పోయిన గొర్రె కథ** – లూకా 15:1–7

**18. పుట్టు గ్రుడ్డి వానిని యేసు స్వస్థ పరచుట** – యోహాను 9:1–11

**19. యాయీరు కుమార్తెను స్వస్థ పరచుట** – లూకా 8:49–56

**20. జక్కయ్య యేసును చూడవలసి యుండుట** – లూకా 19:1–10

**21. యేసు విజయోత్సవముతో యెరూషలేము లోనికి ప్రవేశించుట** – లూకా 19:29–41

**22. యేసు పరలోకమునకు వెళ్ళుట** – అపోస్తలుల కార్యములు 1:8–11; లూకా 24:52–53

**23. యేసు తనను హింసించిన సౌలును ఏర్పరచుకొనుట** – అపోస్తలుల కార్యములు 9:3–18

**24. తబిత తిరిగి జీవమును పొందుట** – అపోస్తలుల కార్యములు 9:36–42

**అపెండిక్స్:** అక్టివిటీస్ తిరిగి చెప్పుట, తల, హృదయము మరియు చేతిని గురించిన ప్రశ్నలు

# దేవుడు సమస్తమును సృష్టించెను (1)

## ఆదికాండము 1:1, 3-5; 6-25 (క్లుప్తీకరణ), 26, 31; 2:1-3

### ①పునర్విమర్శ

- నూతన సంవత్సరములో మీ బృందముతో ఇది మొదటి వారముగా యుండవచ్చు. ప్రతి చిన్నారిని గురించి ఏదో ఒకటి కనుగొనండి. మీ గురించి ఏదైనా పంచుకొనుట ద్వారా మీరు ప్రారంభించ వచ్చును. ఈ మొదటి తరగతికు ముందు మీకు సమయం ఉనట్లైతే మీ కథను చెప్పుటకు సహాయపడే వస్తువులను ఒక బాక్సులో పెట్టండి. మీరు చిన్న బిడ్డగా ఉన్నప్పుడు మీకు గుర్తులుగా ఉన్న వస్తువులను తీసుకోండి.

### ②ప్రారంభించుట

మీరు చేసిన మీకిష్టమైన వస్తువు ఏది?

### ③నేపథ్యం ⟶

### ④బైబిల్ కథను చెప్పండి ⟶

### ⑤మరలా చెప్పండి

**కథ పునర్విమర్శ:** ప్రశ్నలు, పూరించుట మరియు తప్పు ప్రకటనలను ఉపయోగించుట ద్వారా తిరిగి కథలోనికి వెళ్ళండి.

**త్రాడు ఆట:** ఒక త్రాడు ముక్కను తీసుకోండి అది 15 అంగుళాలు ఉండాలి. ఆ త్రాడు యొక్క రెండు కొనలను ముడివేయండి. ప్రతి పిల్లవాడు త్రాడును పట్టుకొని ఒక గుండ్రని ఆకారంలో నిలబడేలా చూడండి. త్రాడును ఒక వైపు నుండి కదలించండి. మీరు ఆపండి లేదా స్టాప్ అన్నప్పుడు త్రాడు ముడికి దగ్గరగా ఉన్న వారు కథ యొక్క మిగితా భాగం చెప్పాలి. కథ పూర్తిగా అయ్యే వరకు ఇలా కొనసాగించండి.

### నేపథ్యం

బైబిల్ మనకివ్వబడిన మరియు మనమెలా దేవుని కొరకు జీవించాలనే విషయాన్ని తెలిపే దేవుని వాక్యము. బైబిల్ యొక్క ప్రారంభములో దేవుడు మాట్లాడి సమస్తమును దేవుడు ఎలా సృష్టించాడనే విషయాన్ని తెలుపుతుంది. ఆయన సమస్తమును ఆరు దినములలో దీనిని చేసి 7వ దినమందు ఆయన విశ్రాంతి తీసుకున్నాడు.

### బైబిల్ కథ

ఈ విధముగానే ఆరు దినములు దేవుడు లోకములో ఉన్న సమస్తమును అనగా, ఆకాశమును, ఆరిన నేలను మరియు సముద్రములను, విత్తనములిచ్చు మొక్కలను మరియు ఫలములిచ్చే చెట్లను సృష్టించాడు.

ఆయన ఆకాశములో వెలుగునిచ్చు సూర్యుని చంద్రుని మరియు నక్షత్రములను చేసియున్నాడు. ఆయన ప్రతి విధమైన చేపలు మరియు పక్షులను మరియు ప్రతి విధమైన జంతువులను నేలను ప్రాకు ప్రతి పురుగును సృష్టించెను. మరియు దేవుడు: "సమస్తమును బాగున్నదని" చెప్పాడు!"

## ⑥ అన్వేషణ ప్రశ్నలు

- ఈరోజు బైబిల్ కథ నుండి మీరు దేనిని ఇష్టపడుతున్నారు?
- దేవుడు సృష్టించిన వాటిల్లో నుండి మీరెక్కువగా దేనిని ఇష్టపడుతున్నారు? సాధారణము కానిది ఏది?
- ఒకవేళ మనము దేవుని పోలికలో సృష్టించబడినట్లైతే, మనము దేవుని వలె ఎలా ఉంటాము? మనము ఎలా విభిన్నముగా ఉంటాము?
- కేవలం మనము ఎందుకు దేవుని పోలిక చొప్పున సృష్టించ బడ్డాము?
- మీరు దేవుని పోలిక చొప్పున సృష్టించబడటం ద్వారా ఎలా భావిస్తున్నారు?
- దేవుడు ఈ కథను బైబిల్‌లో ఎందుకు ఉంచాడు?
- ఈరోజు నేను దేవుని గురించి నేర్చుకొనిన విషయమేదనగా దేవుడు ________________________ అయి యున్నాడు.

## ⑦ వ్యక్తిగత స్పందన ప్రశ్నలు

- ఈరోజు మీరు నేర్చుకొనిన దానిని బట్టి పరిశుద్ధాత్మ దేవుడు మీరు ఏమి చేయాలనీ కోరుకుంటారని నీవు భావిస్తున్నావు?
- మనము ఈరోజు నేర్చుకొనిన దాని నుండి దేవుడు మిమ్ములను ఏమి అడుగుతున్నాడని భావిస్తున్నావు?
- ఈ వారము ఈ కథను నీవు ఎవరితో పంచుకుంటావు?

## బైబిల్ కథ (కొనసాగింపు)

## ⑧ ముగింపు ఆశీర్వాదము

తండ్రియైన దేవా, ఈ చిన్నారులు మీరు చేసిన ఈ సృష్టిని చాల సన్నిహితముగా చూసి అనుభవించాలని మరియు మీ సృష్టి ద్వారా మిమ్మును అనుభవించాలని ప్రార్థిస్తున్నాను తండ్రీ!

# దేవుడు సమస్తమును సృష్టించెను (౨)

KIDStory

## ఆదికాండము 1:1, 3–5; 6–25 (క్లుప్తీకరణ), 26, 31; 2:1–3

### ①పునర్విమర్శ

- గత వారపు బైబిల్ కథను చిన్నారులలో ఎవరైనా చెప్తారేమో చూడండి.
- ఎవరు సృష్టిని గురించిన కథను ఇతరులకు చెప్తారు? ఏమి జరిగియున్నదో వారిని పంచుకొనుటకు అనుమతించండి.
- గత వారము నుండి పరిశుద్ధాత్మ నడిపింపుకు నీవెలా స్పందిస్తావు?

### ②ప్రారంభించుట

దేవుడు సృష్టించిన జంతువులలో ఏది హాస్యాస్పదమైనది?

### ③నేపథ్యం ⟶

### ④బైబిల్ కథను చెప్పండి ⟶

### ⑤మరలా చెప్పండి

**కథ పునర్విమర్శ:** ప్రశ్నలను, తప్పు ప్రకటనలను సరిదిద్దుటను ఉపయోగించుట ద్వారా మరలా కథను చెప్పండి.

**భాగస్వామ్యము గలవారు:** ఇద్దరు నుండి ముగ్గురు వరకు – భాగస్తులు – ఇద్దరు లేక ముగ్గురు చిన్నరులు చిన్న చిన్న గుంపులుగా కూడు కొనవలెను. ప్రతి చిన్నబిడ్డ కథను మరలా తిరిగి వంతుల వారిగా చెప్పవలెను. ఎవరైనా ఆగిపోతే మరియు తరువాత భాగము మర్చిపోతే బృందములో ఉన్న ఇతరులు వారికి సహాయపడవచ్చును.

### నేపథ్యం

ఆదియందు దేవుడు తన మాటతో సమస్తమును సృష్టించాడని బైబిల్ చెప్తుంది. అయన దేవదూతలను ఎప్పుడు సృష్టించాడో ఎవరికీ తెలియదు కానీ వారిని గురించి బైబిలంతటిలో చెప్పబడియున్నది.

కీర్తనలు 103:19–22 లో చెప్పబడిన వారి పని ఏదనగా: వారు దేవుని సేవించాలి మరియు ఆరాధించాలి. దేవుడు భూమిని నిర్మించుచుండగా దూతలు అప్పటికే ఆయనను ఆరాధిస్తూ దేవుడు ఎంత గొప్ప వాడనే విషయాన్ని మాటలు పలుకుతున్నారు.

### బైబిల్ కథ

ఇదే విధముగా లోకములో ఉన్న సమస్తమును: ఆకాశమును; పొడి నేలను మరియు సముద్రములను, విత్తనములిచ్చు మొక్కలను మరియు ఫలములిచ్చు చెట్లను దేవుడు సృష్టించి యున్నాడు.

ఆయన ఆకాశములో జ్యోతులైన సూర్యుడు, చంద్రుడు మరియు నక్షత్రములను సృష్టించియున్నాడు. ఆయన ప్రతి విధమైన జలచరములను ఆకాశ పక్షులను మరియు ప్రతి విధమైన జంతువులను, నేలను ప్రాకు ప్రతి పురుగును సృష్టించాడు. మరియు దేవుడు “ఇది మంచిది!” అని పలికెను.

## ⑥అన్వేషణ ప్రశ్నలు

- ఈ కథ నుండి నీవేం నేర్చుకొని యున్నావు?
- దేవుడేలాంటి వాడని నీవు నేర్చుకొని యున్నావు?
- ఈ కథ చెప్పబడుచుండగా మీరు దేనిని గురించి ఊహించి యున్నారు?
- మీరు విడిచిపెట్టకూడని ఏ విషయమునైనా మీరు సృష్టించుకొనియున్నారా?
- దేవుడు మిమ్మును ప్రత్యేక సృష్టిగా చేసి యున్నాడు – అది మీకు ఎటువంటి అనుభూతి నిచ్చి యున్నది?
- మనము దేవుని సృష్టియైనట్లైతే మనము ఒకరినొకరము ఎలా చుచుకోవాలనే విషయమును గురించి దేవుడేమి చెప్పి యున్నాడు?
- దేవునికి నిజముగా ప్రాముఖ్యమైనది ఏదని నీవు భావిస్తున్నావు?

## ⑦వ్యక్తిగత స్పందన ప్రశ్నలు

- ఈరోజు నీవు దేనిని నేర్చుకున్నవో దాని నుండి పరిశుద్ధాత్మ దేవుడు మిమ్మల్ని ఏమి కోరుతున్నాడని ఆలోచిస్తున్నావు?
- ఆయన కథలో మీరు ఒక భాగమై వుండడానికి ఏమి చేస్తారు?

## బైబిల్ కథ (కొనసాగింపు)

## ⑧ముగింపు ఆశీర్వాదము

ఈ లోకములో మీరు చేసిన సృష్టినంతటినీ ప్రేమించునట్లు మాకు సమస్తమును అనుగ్రహించినందుకు వందనములు. మాకు ఇవ్వబడిన సమస్తమునకు మంచి గృహ నిర్వాహకులుగా ఉండునట్లు నాకు సహాయం చేయుము.

KIDStory®

# ఆదాము మరియు హవ్వ: మొదటి పాపము (1)

## ఆదికాండము 3:1-7

### ①పునర్విమర్శ

- గతములో చెప్పబడిన కథలను పిల్లలు ఎవరైనా మరలా చెప్తారేమో చుడండి.
- ఎవరైనా గత కథలను ఎవరికైనా తిరిగి చెప్పరా? ఏమి జరిగిందో వారిని చెప్పమనండి.
- గత వారముల నుండి పరిశుద్ధాత్మని నడిపింపుకు నీవెలా స్పందించావు?

### ②ప్రారంభించుట

మిమ్మల్ని ఎవరైనా మోసగించినా లేక మీరు ఎవరినైనా మోసగించిన సన్నివేశాన్ని పంచుకోండి.

### ③నేపథ్యం ⟶

### ④బైబిల్ కథను చెప్పండి ⟶

### ⑤మరలా చెప్పండి

**కథ పునర్విమర్శ:** ప్రశ్నలు, పూరించుట మరియు తప్పు ప్రకటనలను ఉపయోగించుట ద్వారా తిరిగి కథలోనికి వెళ్ళండి.

**బంతి ఆట:** 'మీరు వెళ్ళండి" అని చెప్పినప్పుడు మీరు ఆపండి అని చెప్పేంత వరకు చిన్నారులు బంతిని వృత్తాకారములో ఉన్న చిన్నారులకు ఒకరి తరువాత ఒకరికి అందించవలెను. బంతిని కలిగి యున్న వ్యక్తి కథలోని తరువాత భాగమును చెప్పాలి. మీరు వెళ్ళండి అని చెప్పినప్పుడు, మీరు ఆపండి అని చెప్పేంత వరకు బంతిని ప్రక్కన ఉన్న వారికి అందించవలెను. లేక చిన్నారులలో ఎవరైతే కథలోని తరువాత భాగమును పంచుకొనునట్లు చిన్నారులు టాస్ వేసి లేక బంతిని ఎవరి మీదకు విసురుతారో వారు తరువాత భాగమును పంచుకోవాలి.

### నేపథ్యం

గత వారము మన ప్రపంచములో దేవుడు చేసిన సృష్టిని గురించి మాట్లాడియున్నాము. దేవుడు దేవదూతలను కూడా చేసి యున్నాడు.

అత్యంత సుందరమైన దేవదూత దేవుని మీద పరిపాలన చేయాలని ప్రయత్నించాడు – కానీ దేవుని కంటే గొప్పది ఏదియు లేదు. సాతానుడైన ఈ దూత ఇప్పటికీ దేవునికి అవిధేయత చూపుచూ దేవునికి దూరముగా జీవిన్చునట్లు ప్రజలను ప్రోత్సహిస్తున్నాడు. అతడు దానిని ఎలా చేయుచున్నాడో చూద్దాము.

### బైబిల్ కథ

దేవుడు సృష్టించిన అడవి జంతువులలో సర్పము చాల యుక్తి గలదిగా యుండెను. ఒకరోజు ఆ సర్పము స్త్రీతో, "దేవుడు నిజముగా ఈ తోటలో చెట్ల పండ్లు తిఅనవద్దని చెప్పెనా?" అని అడిగెను. అందుకు ఆ స్త్రీ "ఈ తోటలోని చెట్ల పండ్లన్నియు తినవచ్చును. కానీ తోట మధ్యలో ఉన్న చెట్టు యొక్క పండును మాత్రమే తినవద్దని చెప్పెను, ఒకవేళ దానిని తింటే చనిపోవుదువని" చెప్పాడు.

కానీ ఆ స్త్రీ సర్పముతో, "మీరు చావనే చావరు. మీరు ఆ చెట్టు పండ్లు తినినట్లితే మీరు మంచి చెడుల తేడాను తెలుసు కుంటారని మరియు మీరు దేవదూతల వలె మారతారని దేవునికి తెలుసు" అని చెప్పాడు.!" ఆ వృక్షము చాల అందముగా మరియు ఆ పండు తినుటకు రుచిగా ఉంటుందని ఆలోచించి ఆమె చాల జ్ఞానమును కలిగియున్నానని అనుకుంది. ఆమె అందులోని కొన్ని పండ్లను తీసుకొని తిని యున్నది మరియు అందులో కొన్ని తన భర్తకు ఇవ్వగా అతడు కుడా తినెను.

(తరువాత పేజీలో ఈ కథ కొనసాగుతుంది)

## ⑥అన్వేషణ ప్రశ్నలు

- కథలోని విభిన్న వ్యక్తులు ఎవరు?
- మీరు అక్కడ ఉన్నట్లు ఊహించుకుంటారా? కథ చెప్పబడు చుండగా మీరేమి విన్నారు మరియు చూసారు?
- మీరు కథను వినుచుండగా మీరెలాంటి భావనలను కలిగి యున్నారు? మీరు ఆదాము లేక హవ్వ అని ఊహించు కున్నట్లైతే మీరెలా భావించే వారు?
- కథ చెప్పబడుచుండగా మీరు దేనిని గురించి ఆశ్చర్యపడ్డారు? ఆదాము మరియు హవ్వ ఎటువంటి భావనలను కలిగి యున్నారని మీరు భావిస్తున్నారు? దేవుని గురించి ఏదైనా చెప్పండి?
- మీరు ఆదాము లేక హవ్వ అయినట్లయితే మీరేమి చేసి యుండేవారు మరియు మీరెలా భావించి యుండేవారు?
- ఈరోజు ప్రజలు ఏ విధముగా దేవునికి అవిధేయత చూపుతున్నారు? దేవుడు ఈ అవిధేయతను గూర్చి ఏమి బావిస్తాడని మీరనుకుంటున్నారు?
- దేవునికి విధేయత చూపుటకు మీరెలా ప్రయత్నిస్తున్నారు? మీరు ఆయనకు ఎలా అవిధేయత చూపి యున్నారు?

## ⑦వ్యక్తిగత స్పందన ప్రశ్నలు

- ఈరోజు నీవు నేర్చుకున్న దాని నుండి పరిశుద్ధాత్ముడు మీతో ఏమి చెప్తున్నాడని మీరు భావిస్తున్నారు?
- ఈరోజు మీరు దేవునికి ఎలా స్పందిస్తారు?

## బైబిల్ కథ (కొనసాగింపు)

అప్పుడు వారి కళ్ళు తెరవబడ్డాయి. వారు దిగంబరులని గుర్తించారు కాబట్టి వారు అంజూరపు చెట్ల ఆకులతో వారిని కప్పుకున్నారు.

## ⑧ముగింపు ఆశీర్వాదము

దేవా, మేము ఒప్పు నుండి తప్పును తెలుసుకొనునట్లు మాలో ప్రతి ఒక్కరినీ ఆశీర్వదించండి. మేము పొరపాట్లు చేసినప్పటికీ మమ్మల్ని తృణీకరించకుండా ఉన్నందుకు వందనములు.

KIDStory®

# ఆదాము మరియు హవ్వ: మొదటి పాపము (౨)

## ఆదికాండము 3:1-7

### ①పునర్విమర్శ

- గతములో చెప్పబడిన కథలను పిల్లలు ఎవరైనా మరలా చెప్తారేమో చుడండి.
- ఎవరైనా గత కథలను ఎవరికైనా తిరిగి చెప్పరా? ఏమి జరిగిందో వారిని చెప్పమనండి.
- గత వారముల నుండి పరిశుద్ధాత్మని నడిపింపుకు నీవెలా స్పందించావు?

### ②ప్రారంభించుట

మీరు నిజముగా ఇష్టపడినది మిమును నాశనం చేసిన సందర్భమును పంచుకోండి.

### ③నేపథ్యం ⟶

### ④బైబిల్ కథను చెప్పండి ⟶

### ⑤మరలా చెప్పండి

**కథ పునర్విమర్శ:** ప్రశ్నలు, పూరించుట మరియు తప్పు ఒప్పుల ప్రకటనలను ఉపయోగించుట ద్వారా తిరిగి కథలోనికి వెళ్ళండి.

**చేతి కదలికలు:** తిరిగి బైబిల్ కథలోనికి వెళ్ళండి మరియు కథలోని ప్రతి భాగమును జ్ఞాపకముంచు కొనునట్లు మీ బృందము విభిన్న చేతి కదలికలతో రమ్మని చెప్పండి. కథ మొత్తము మరలా తిరిగి చెప్పబడునట్లుగా మరికొన్ని చేతి కదలికలను కలుపుతూ కొనసాగించండి.

### నేపథ్యం

దేవుడు ఎంపికలను ఇస్తాడు. మనము చేయవలసి యుండుట కాక మనము ప్రేమించాలి కాబట్టి ప్రేమించడం ఆశించుచున్నాము కనుక మనము ఆయనను ప్రేమించి విధేయత చూపించాలని ఆశిస్తున్నాడు.

దేవుడు మనలను ప్రేమించుటలో కొనసాగాలని ఆశిస్తున్నాడు కానీ మనము తీసుకునే నిర్ణయాల వలన దాని పర్యవసానములు జరుగుతున్నాయి.

### బైబిల్ కథ

దేవుడు సృష్టించిన అడవి జంతువులలో సర్పము చాల యుక్తి గలదిగా యుండెను. ఒకరోజు ఆ సర్పము స్త్రీతో, "దేవుడు నిజముగా ఈ తోటలో చెట్ల పండ్లు తినవద్దని చెప్పేనా?" అని అడిగెను. అందుకు ఆ స్త్రీ "ఈ తోటలోని చెట్ల పండ్లన్నియు తినవచ్చును. కానీ తోట మధ్యలో ఉన్న చెట్టు యొక్క పండును మాత్రమే తినవద్దని చెప్పెను, ఒకవేళ దానిని తింటే చనిపోవుదువని" చెప్పాడు.

కానీ ఆ సర్పం స్త్రీతో, "మీరు చావనే చావరు. మీరు ఆ చెట్టు పండ్లు తినినట్లైతే మీరు మంచి చెడుల తేడాను తెలుసుకుంటారని మరియు మీరు దేవదూతల వలె మారతారని దేవునికి తెలుసు" అని చెప్పాడు.!" ఆ వృక్షము చాల అందముగా మరియు ఆ పండు తినుటకు రుచిగా ఉంటుందని అలోచించి ఆమె చాల జ్ఞానమును కలిగి యున్నానని అనుకుంది. ఆమె అందులోని కొన్ని పండ్లను తీసుకొని తినియున్నది మరియు అందులో కొన్ని తన భర్తకు ఇవ్వగా అతడు కుడా తినెను.

(తరువాత పేజీ లో ఈ కథ కొనసాగుతుంది)

## ⑥అన్వేషణ ప్రశ్నలు

- మీరు ఈ కథలో దేనినైన ఇష్టపడ్డారా లేక ఇష్టపడలేదా?
- మీరు ఈ కథలోని విభిన్న వ్యక్తుల స్పందనలను గురించి మీరెలా ఆలోచిస్తున్నారు?
- ప్రజలు ఎటువంటి ఎంపికలను చేసుకొని యున్నారు? వారు ఇంకా దేనిని చేసియుండవచ్చు? వారు చేసిన ఎంపికలను బట్టి ఏమి జరిగింది?
- ఆ కథ చెప్పబడుచుండగా మీరేమి ఉహించి యున్నారు? మీరెలా భావించి యున్నారు?
- మనము ఏ విధంగా ఆదాము మరియు హవ్వల వలె ఉన్నాము?
- మీరు అవిధేయత చూపుతుండగా పట్టబడితే మీరెలా స్పందిస్తారు?
- దేవుడు ఈ కథను బైబిల్ ఎందుకు పెట్టాడని మీరు అనుకుంటున్నారు?

## ⑦వ్యక్తిగత స్పందన ప్రశ్నలు

- ఈరోజు కథ ద్వారా మీరు ఎంత విభిన్నముగా జీవించగలరు?
- మీరు ఏ విషయములోనైనా దేవునిని క్షమించమని అడగవలసి యున్నదా?
- ఈ వారము ఈ కథను ఎవరితో పంచుకుంటారు.

### బైబిల్ కథ (కొనసాగింపు)

తరువాత, వారి కళ్ళు తెరవబడ్డాయి. వారు దిగంబరులని గుర్తించారు, కాబట్టి వారిని కప్పుకొనుటకు అంజూరపు ఆకులను ఉపయోగించారు.

## ⑧ముగింపు ఆశీర్వాదము

దేవా, ప్రతి చిన్నబిడ్డ మీ యందు నమ్మిక యుంచి మీకు విధేయత చూపుటకు ప్రతి ఒక్కరినీ ఆశీర్వదించండి.

# నోవహు ఓడను నిర్మించుట (1)

## ఆదికాండము 6:17-22

### ①పునర్విమర్శ
- నేర్చుకొనిన కథలను ఏ చిన్నారులైనా చెప్తారేమో చూడండి.
- ఎవరైనా గత వారము నేర్చుకొనిన కథలను ఎవరితోనైనా పంచుకున్నారా? ఏమి జరిగిందో వారు పంచుకొనునట్లు చూడండి.
- గత వారపు పరిశుద్ధాత్మ నడిపింపుకు నీవెలా స్పందించావు?

### ②ప్రారంభించుట
మీరు నిర్మించిన వినోదమైన వస్తువు ఏమిటి?

### ③నేపథ్యం →

### ④బైబిల్ కథను చెప్పండి →

### ⑤మరలా చెప్పండి
**కథ పునర్విమర్శ:** ప్రశ్నలు, పూరించుట మరియు తప్పు ఒప్పుల ప్రకటనలను ఉపయోగించుట ద్వారా తిరిగి కథలోనికి వెళ్ళండి.

**క్రమపరచుట:** చిన్నారులను వారి ఎత్తు, వయస్సు లేక మొదటి లేక చివరి పేరుల అక్షరమాల క్రమములో నిలబెట్టండి. మొదటి వ్యక్తి కథలోని మొదటి సన్నివేశాన్ని పంచుకొనుటతో ప్రారంభిస్తాడు. రెండవ వ్యక్తి తరువాత విషయాన్ని చెప్తాడు మరియు అలా కొనసాగుతూ కథ చివరి వరకు చెప్పబడుతుంది.

### నేపథ్యం
దేవుడు సృష్టించిన ప్రజలు చెడు పనులు చేయుటను కొనసాగిస్తున్నారు. వారెంత క్రూరమైన వారనే విషయాన్ని చూచిన దేవుని హృదయమెంతో గాయపరచాబడి యున్నది. ఒక యదార్థ వంతుడైన వ్యక్తి మరియు దేవునిని అనుసరించే వ్యక్తి ఒకరు ఉన్నారు – అతని పేరు నోవహు.

దేవుడు నోవాహును మరియు అతని కుటుంబాన్ని దేవుడు పంపబోయే గొప్ప జల ప్రళయం నుండి రక్షించాలని నిర్ణయించు కున్నాడు. దేవుడు నోవహుతో అతనిని మరియు జంతువులను ఎలా రక్షించబోతున్నాడో నోవహుకు చెప్పి యున్నాడు.

### బైబిల్ కథ
ఆకాశము క్రింద జీవించే ప్రతి జీవిని మరియు ఉపిరి గలిగిన ప్రతి దానిని నాశనం చేయుటకు నేను భూమి మీదికి ఒక జల ప్రళయమును రప్పింప బోతున్నాను. భూమి మీద ఉన్న సమస్తమును మరణించును.

కానీ నేను నీతో ఒక నిబంధనను చేయుచున్నాను – నీవు, నీ కుమారులు, నీ భార్య, మరియు నీ కుమారుల భార్యలు ఓడ లోనికి వెళ్ళవలెను. మరియు మీరు జీవము గల ప్రతి దాని నుండి ఒక ఆడు దానిని మరియు ఒక మగ దానిని కూడా ఓడలోనికి తీసుకురావలెను.

వాటిని మీతోనే జీవించునట్లు చేయండి. ప్రతి పక్షి జంతువు మరియు నేలను ప్రాకు ప్రతి పురుగును రావలెను. మీకును మరియు ప్రతి జీవము కలిగిన వాటి యొక్క ఆహారమును కుడా మీతో తీసుకొని రావలెను. దేవుడు ఆజ్ఞాపించిన సమస్తమును నోవాహు చేసి యున్నాడు.

## ⑥అన్వేషణ ప్రశ్నలు

- ఈరోజు కథలో మీరేమి ఇష్టపడ్డారు?
- కథలోని విభిన్న వ్యక్తులు ఎవరు?
- నోవాహు ఎటువంటి ఎంపికలను చేసి యున్నాడు? ఏమి జరిగి యుండవలసియున్నది? నోవాహు తీసుకున్న నిర్ణయముల ద్వారా ఏమి జరిగింది?
- కథ చెప్పబడుతున్నప్పుడు మీరు దేనిని గురించి ఆశ్చర్య పడ్డారు?

## ⑦వ్యక్తిగత స్పందన ప్రశ్నలు

- ఈరోజు మీరు నేర్చుకున్న దాని నుండి దేవుడు మీతో ఏమి చెప్తున్నాడని మీరు భావిస్తున్నారు?
- దేవుడు తన కథలో దేవుడేలాంటి పాత్రను కలిగి యున్నాడని మీరెలా ఆలోచిస్తున్నారు?
  - a. నోవాహు దేవుని నుండి వినిన దానిని గురించి మీరేమి ఆలోచిస్తున్నారు?
  - b. మీరెప్పుడైనా దేవుని నుండి విన్నారా?
  - c. ఇప్పుడు దేవుడు మీతో ఏదైనా చెప్పాలని ఆశించినట్లైతే మీరేమి వినాలని ఆశిస్తున్నారు?
- మీరు ఈ వారము ఏ మార్గములలో విధేయతను కలిగి యున్నారు?
- దేవునితో మన సంబంధమును గురించి ఈ కథ మీకేమి చెప్తుంది?

## బైబిల్ కథ (కొనసాగింపు)

## ⑧ముగింపు ఆశీర్వాదము

దేవా, మేము లోక మార్గములను అనుసరించకుండా మీకు ఇష్టమైన మార్గములో జీవించునట్లు మా హృదయములతో మాట్లాడండి....

KIDStory

# నోవహు ఓడను నిర్మించుట (౨)

## ఆదికాండము 6:17-22

---

### ①పునర్విమర్శ

- గత వారములో చెప్పబడిన కథను చిన్నారులలో ఎవరైనా చెప్తారేమో చూడండి.
- ఎవరైనా గత వారపు కథను ఎవరితోనైనా పంచుకున్నారా? ఏమి జరిగిందో పంచుకోమని చెప్పండి.
- గత వారముల నుండి మీరు పరిశుద్ధాత్మ నడిపింపుకు ఎలా స్పందించారు?

### ②ప్రారంభించుట

ప్రతి ఒక్కరూ ఒకటి చెప్పాలని అనుకుంటే నీవు విభిన్నమైన దానిని చెప్పాలని అనుకున్న సందర్భమును మీకు గుర్తు ఉందా? అది మీకు ఎలాంటి అనుభూతిని ఇచ్చింది?

### ③నేపథ్యం ⟶

### ④బైబిల్ కథను చెప్పండి ⟶

### ⑤మరలా చెప్పండి

**కథ పునర్విమర్శ:** ప్రశ్నలు, పూరించుట మరియు తప్పు ఒప్పుల ప్రకటనలను ఉపయోగించుట ద్వారా తిరిగి కథలోనికి వెళ్ళండి.

**టింగో టింగో టాంగో:** చిన్నరులందరూ ఒక వృత్తాకారములో నిలబడునట్లు చూడండి. మీరు టింగో టింగో టాంగో అని పలుకు తుండగా మీ చుట్టూ ఒక వస్తువును ఒకరి తరువాత ఒకరికి ఇచ్చునట్లు చూడండి. మీరు టాంగో అని చెప్పినప్పుడు ఎవరి దగ్గర ఆ వస్తువు ఉంటుందో వారు కథలోని తరువాత భాగమును పంచుకోవాలి. ఈ మాటలు పలికేటప్పుడు సమయాన్ని మారుస్తూ ఉండండి తద్వారా చిన్నారులు తరువాత ఎవరు చెప్పాలో ఎవరికీ తెలియదు.

### నేపథ్యం

ప్రజలు ఒకరితో ఒకరు ఎలాంటి వైఖరిని కనపరుస్తున్నారని చూసినప్పుడు దేవుడు చాల బాధపడ్డాడు. ఆయన ఈ విధముగా చేయలేదు.

దేవుడు నోవాహు అను వ్యక్తి మరియు అతని కుటుంబముతో కలిసి సమస్తమును మరలా తిరిగి చేయాలని నిర్ణయించు కున్నాడు. నోవాహు మరియు జంతువులన్నిటిని రక్షించుటకు ఓడను ఎలా కట్టవలెనో నోవహుకు దేవుడు వివరించాడు.

### బైబిల్ కథ

ఆకాశము క్రింద జీవించే ప్రతి జీవిని మరియు ఉపిరి గలిగిన ప్రతి దానిని నాశనం చేయుటకు నేను భూమి మీదికి ఒక జల ప్రళయమును రప్పింప బోతున్నాను. భూమి మీద ఉన్న సమస్తమును మరణించును.

కానీ నేను నీతో ఒక నిబంధనను చేయుచున్నాను – నీవు, నీ కుమారులు, నీ భార్య, మరియు నీ కుమారుల భార్యలు ఓడ లోనికి వెళ్ళవలెను. మరియు మీరు జీవము గల ప్రతి దాని నుండి ఒక ఆడు దానిని మరియు ఒక మగ దానిని కుడా ఓడలోనికి తీసుకురావలెను.

వాటిని మీతోనే జీవించునట్లు చేయండి. ప్రతి పక్షి జంతువు మరియు నేలను ప్రాకు ప్రతి పురుగును రావలెను. మీకును మరియు ప్రతి జీవము కలిగిన వాటి యొక్క ఆహారమును కుడా మీతో తీసుకొని రావలెను. దేవుడు ఆజ్ఞాపించిన సమస్తమును నోవాహు చేసి యున్నాడు.

## ⑥ అన్వేషణ ప్రశ్నలు

- ఆ కథ చెప్పనడుచున్నప్పుడు మీరేమి ఉహించుకున్నారు?
- ఈ కథలో నోవాహు యొక్క హృదయములో మరియు మనస్సులో ఏమి జరుగుతుందని నీవు ఆలోచిస్తున్నారు? అతని కుటుంబ సభ్యుల సంగతి ఏమిటి?
- ఒకవేళ మీరు నోవాహు కుటుంబములోని వ్యక్తులైతే సమయమంతా ఓడలో గడపవలసి వచ్చినప్పుడు మీరెలా స్పందిస్తారు?
- దేవుడు అసాధ్యమైన దానిని చేయమని చెప్తున్నాడని నోవాహు ఆలోచిస్తూ ఉండవచ్చు. దాదాపు అసాధ్యమైన దానిని చేయమని దేవుడు మిమ్మును అడిగి యున్నదా? దేవుడు మీకు సహాయం చేస్తాడని మీరెలా ఆలోచిస్తారు?
- కథ నుండి దేవుడు ఇచ్చిన హెచ్చరిక ఏమిటి?

## ⑦ వ్యక్తిగత స్పందన ప్రశ్నలు

- ఈరోజు మీరు నేర్చుకొనిన దాని నుండి దేవుడు మీతో ఏమి చేపున్నాడని మీరు భావిస్తున్నారు?
- ఈ వారము మీరు ఈ కథను ఎవరితో పంచుకుంటారు?

## బైబిల్ కథ (కొనసాగింపు)

## ⑧ ముగింపు ఆశీర్వాదము

దేవా, ప్రతి బిడ్డ మీ ప్రణాళికలో ఒక భాగముగా ఉండునట్లు అంగీకార హృదయమును అనుగ్రహించుము.

KIDStory

# నోవహు: జంతువులు ఓడలోనికి ప్రవేశించుట (1)

## ఆదికాండము 7:5-10

### ①పునర్విమర్శ

- నేర్చుకొనిన కథలను ఏ చిన్నారులైనా చెప్తారేమో చూడండి.
- ఎవరైనా గత వారము నేర్చుకొనిన కథలను ఎవరితోనైనా పంచుకున్నారా? ఏమి జరిగిందో వారు పంచుకోనునట్లు చూడండి.
- గత వారపు పరిశుద్ధాత్మ నడిపింపుకు నీవెలా స్పందించావు?

### ②ప్రారంభించుట

మీ ఇష్టమైన జంతువు ఏది?

### ③నేపథ్యం ⟶

### ④బైబిల్ కథను చెప్పండి ⟶

### ⑤మరలా చెప్పండి

**కథ పునర్విమర్శ:** ప్రశ్నలను, తప్పు ప్రకటనలను సరిదిద్దుటను ఉపయోగించుట ద్వారా మరలా కథను పునర్విమర్శ చేయండి.

**యాభై వరకు లెక్కపెట్టండి:** నెమ్మదిగా యాభై వరకు లెక్కపెట్టండి మరియు మీరు 50 లెక్క పెట్టు పూర్తీ చేసే లోపు ఎవరైనా చిన్నారులు కథను తిరిగి చెప్తారేమో చూడండి (లేక కథకు సరిపడే ఏ సంఖ్యయైనా లెక్కించండి).

### నేపథ్యం

గత వారము ఒక పెద్ద ఓడను నిర్మించుటకు అవసరమైన సూచనలను దేవుడు నోవహుకు ఇచ్చి యున్నాడు.

ఇప్పుడు దేవుడు అతనితో ఓడలోనికి ఎన్ని జంతువులు తీసుకురావాలనే విషయాన్ని చెప్తాడు.

### బైబిల్ కథ

దేవుడు ఆజ్ఞాపించిన దంతయు నోవాహు చేసెను. జలప్రళయము వచ్చినప్పుడు నోవహు 600 ఏండ్ల వాడు.

అతడు అతని భార్య, అతని కుమారులు మరియు వారి భార్యలు జలప్రళయము నుండి తప్పించుకొనునట్లు ఓడలో చేరిరి. పవిత్రమైన మరియు అపవిత్రమైన జంతువు, పక్షులు, మరియు నేలను ప్రాకు ప్రతి పురుగు నోవాహు వద్దకు వచ్చెను.

అవి మగ మరియు ఆడ జాతలు జతలుగా దేవుడు నోవహుకు ఆజ్ఞాపించిన రీతిగా ఓడలోనికి ప్రవేశించెను. 7 రోజుల తరువాత జలప్రళయము ప్రారంభమాయెను.

## ⑥అన్వేషణ ప్రశ్నలు

- ఈ కథలో మీరు గుర్తించిన ఉత్తమ భాగము ఏది?
- ఈ కథ చెప్పబడుతుండగా మీరేమి ఉహించుకున్నారు? మీరెలా భావించారు?
- ఈ కథ నుండి దేవునితో నోవాహు కలిగియున్న సంబంధమును గురించి మీరేమి నేర్చుకున్నారు?
- దేవునికి మరియు నోవహుకు ఏమి ప్రముఖ్యమైనదని మీరు భావిస్తున్నారు?
- దేవునితో మీ సంబంధములో ఏది మీకు నిజముగా ప్రాముఖ్యముగా ఉన్నది?
- దేవుడు ఈ కథను బైబిల్‌లో ఎందుకు ఉంచాడని మీరను కుంటున్నారు?

## ⑦వ్యక్తిగత స్పందన ప్రశ్నలు

- ఈరోజు మీరు దేవునికి ఎలా స్పందిస్తున్నారు?
- ఈరోజు మీరు నేర్చుకొనిన దాని నుండి పరిశుద్ధాత్ముడు మీతో ఏమి చెప్పాడని మీరు భావిస్తున్నారు?
- ఈ వారము ఈ కథ మీరు ఎవరితో పంచుకుంటారు?

## బైబిల్ కథ (కొనసాగింపు)

## ⑧ముగింపు ఆశీర్వాదము

దేవా, మీరు వివరణల ప్రణాళికను కలిగి యున్నప్పుడు ఏ పని కూడా పెద్దది కాదని జ్ఞాపకముంచుకొనుటకు సహాయం చేయండి…

KIDStory

# నోవహు: జంతువులు ఓడలోనికి ప్రవేశించుట (2)

## ఆదికాండము 7:5-10

### ①పునర్విమర్శ

- గత వారములో చెప్పబడిన కథను చిన్నారులలో ఎవరైనా చెప్తారేమో చూడండి.
- ఎవరైనా గత వారపు కథను ఎవరితోనైనా పంచుకున్నారా? ఏమి జరిగిందో పంచుకోమని చెప్పండి.
- గత వారముల నుండి మీరు పరిశుద్ధాత్మ నడిపింపుకు ఎలా స్పందించారు?

### ②ప్రారంభించుట

మీ ఉత్తమ స్నేహితుడు ఎవరు?

### ③నేపథ్యం ⟶

### ④బైబిల్ కథను చెప్పండి ⟶

### ⑤మరలా చెప్పండి

**కథ పునర్విమర్శ:** ప్రశ్నలను, తప్పు ప్రకటనలను సరిదిద్దుటను ఉపయోగించుట ద్వారా మరలా కథను పునర్విమర్శ చేయండి.

**బృందపు పోస్టర్:** మీ వద్ద వస్తువులు ఉన్నట్లయితే, బైబిల్ కథను చెప్పగలిగే పోస్టర్‌ను తయారు చేయమని చిన్నారులకు పురమాయించండి. చిన్నారులు పోస్టర్ మీద గీసిన దానిని ఆధారముగా చేసుకొని తిరిగి మరల కథను చెప్పమని అనుమతించండి.

### నేపథ్యం

గత వారము ఒక పెద్ద ఓడను నిర్మించుటకు అవసరమైన సూచనలను దేవుడు నోవహుకు ఇచ్చి యున్నాడు.

ఇప్పుడు దేవుడు అతనితో ఓడలోనికి ఎన్ని జంతువులు తీసుకురావాలనే విషయాన్ని చెప్తాడు.

### బైబిల్ కథ

దేవుడు ఆజ్ఞాపించిన దంతయు నోవాహు చేసెను. జలప్రళయము వచ్చినప్పుడు నోవహు 600 ఏండ్ల వాడు.

అతడు అతని భార్య, అతని కుమారులు మరియు వారి భార్యలు జలప్రళయము నుండి తప్పించుకొనునట్లు ఓడలో చేరిరి. పవిత్రమైన మరియు అపవిత్రమైన జంతువు, పక్షులు, మరియు నేలను ప్రాకు ప్రతి పురుగు నోవాహు వద్దకు వచ్చెను.

అవి మగ మరియు ఆడ జతలు జతలుగా దేవుడు నోవహుకు ఆజ్ఞాపించిన రీతిగా ఓడలోనికి ప్రవేశించెను. 7 రోజుల తరువాత జలప్రళయము ప్రారంభమాయెను.

## ⑥ అన్వేషణ ప్రశ్నలు

- ఈరోజు కథలో మీకేమి నచ్చింది?
- మన కథలో ప్రజలు తీసుకున్న నిర్ణయాలేవి? వారు ఇంకా ఏమి చేయగలరు? వారు తీసుకున్న నిర్ణయాల ద్వారా ఏమి జరిగింది?
- మీరు అక్కడ ఉన్నట్లు ఉహించుకొనగలరా? కథ చెప్పబడు చుండగా మీరేమి విన్నారు / చూసారు / వాసన చూసారు?
- ఒకవేళ మీరు నోవాహు పిల్లలలో ఒకరైనట్లైతే జరిగిన దనంతటికీ మీరెలా స్పందిస్తారు?
- ఈరోజు నేను దేవుడు ____________________ అని నేర్చుకున్నాను
- నేను దేవునిని అనుసరించాలంటే నేను ______________ ____________________ చేయవలసి యున్నది

## ⑦ వ్యక్తిగత స్పందన ప్రశ్నలు

- ఈరోజు కథ ద్వారా మీరు దేవుని ఎలా ప్రేమించాలి మరియు సేవించాలని నేర్చుకున్నారు?
- దేవుడు తన కథలో మీరేటువంటి భాగమై యుండాలని దేవుడు ఆశిస్తున్నాడు?

## బైబిల్ కథ (కొనసాగింపు)

## ⑧ ముగింపు ఆశీర్వాదము

దేవా మీరు మా అందరిని గురించి శ్రద్ధకలిగి యున్నారు కనుక వందనములు! మీరెంత పెద్దవారో మరియు మీరు చేయలేనిది ఏదియు లేదని చూచునట్లు మరియు అర్ధం చేసుకొనునట్లు ప్రతి బిడ్డను ఆశీర్వదించండి!

KIDStory

# నోవహు: రంగులతో కూడిన ఒక వాగ్ధానము (1)

## ఆదికాండము 9:8-15

### ①పునర్విమర్శ

- నేర్చుకొనిన కథలను ఏ చిన్నారులైనా చెప్తారేమో చూడండి.
- ఎవరైనా గత వారము నేర్చుకొనిన కథలను ఎవరితోనైనా పంచుకున్నారా? ఏమి జరిగిందో
- గత వారపు పరిశుద్ధాత్మ నడిపింపుకు నీవెలా స్పందించావు?

### ②ప్రారంభించుట

మీకు ఇష్టమైన రంగు ఏది? ఎందుకు?

### ③నేపథ్యం ⟶

### ④బైబిల్ కథను చెప్పండి ⟶

### ⑤మరలా చెప్పండి

**కథ పునర్విమర్శ:** ప్రశ్నలను, తప్పు ప్రకటనలను సరిదిద్దుటను ఉపయోగించుట ద్వారా మరలా కథను పునర్విమర్శ చేయండి.

**త్రాడు ఆట:** 15 అడుగుల పొడవులో ఉన్న ఒక త్రాడును తీసుకొని దాని రెండు చివరలను ముడి వేయండి. చిన్నరులందరూ ఆ త్రాడును పట్టుకొని ఒక వృత్తముగా నిలబదవలెను. ఒక దిశలో ఆ త్రాడును పట్టుకొని కదులుతూ ఉండండి మీరు ఆపండి అని చెప్పినప్పుడు ఆ ముడికి దగ్గరలో ఉన్న వ్యక్తి కథలోని తరువాత భాగమును చెప్పాలి. కథ అంత చెప్పబడునంత వరకు దీనిని చేస్తూ ఉండండి.

### నేపథ్యం

ఒక సంవత్సర కాలము ఓడలో ఉన్న తరువాత, మరెన్నడూ భూమి మీద జలప్రలయము ఇక రాదని చెప్పి దేవుడు నోవహు, అతని కుటుంబము మరియు జంతువులు ఓడనుండి బయటికి రావచ్చని చెప్పి యున్నాడు.

ఇప్పుడు దేవుడు చేసిన వాగ్ధానమును వినండి.

### బైబిల్ కథ

మరియు దేవుడు నోవహు అతని కుమారులతో "ఇదిగో నేను మీతోను మీ తదనంతరము మీ సంతానముతోను మీతోకూడనున్న ప్రతి జీవితోను, పక్షులేమి పశువులేమి మీతో కూడ సమస్తమైన భూజంతువులేమి ఓడలోనుండి బయటికి వచ్చిన సమస్త భూజంతువులతోను నా నిబంధన స్థిరపరచుచున్నాను. నేను మీతో నా నిబంధన స్థిరపరచుదును; సమస్త శరీరులు ప్రవాహ జలముల వలన ఇకను లయపరచబడరు; భూమిని నాశనము చేయుటకు ఇకను జలప్రవాహము కలుగదని పలికెను."

మరియు దేవుడు నాకును మీకును మీతో కూడనున్న సమస్త జీవరాసులకును మధ్య నేను తరతరములకు ఏర్పరచుచున్న నిబంధనకు గురుతు ఇదే. మేఘములో నా ధనుస్సును ఉంచితిని; అది నాకును భూమికిని మధ్య నిబంధ నకు గురుతుగా నుండును.

భూమిపైకి నేను మేఘమును రప్పించునప్పుడు ఆ ధనుస్సు మేఘములో కనబడును. అప్పుడు నాకును మీకును సమస్త జీవరాసులకును మధ్యనున్న నా నిబంధనను జ్ఞాపకము చేసికొందును గనుక సమస్త శరీరులను నాశనము చేయుటకు ఆలాగు ప్రవాహముగా నీళ్లు రావు.

2016 Kids Around the World

## ⑥అన్వేషణ ప్రశ్నలు

- ఈ కథలో విభిన్న వ్యక్తులు ఎవరు?
- మీరు అక్కడ ఉన్నట్లు ఉహించుకుంటారా? ఆ కథ చెప్పు చుండగా మీరేమి చూసియున్నారు?
- మీరు ఈ కథలో ఏమి ఇష్టపడ్డారు?
- దేవుడు ఈ కథలో బైబిల్ ఎందుకు పెట్టి యున్నాడని మీరు ఉహిస్తున్నారు?
- మీరు ఆకాశములో ఇంద్రధనుస్సును చూసినప్పుడు అది ఎలా ఉందో వివరించండి.
- మీరు దేవుని నుండి ఏవైన వాగ్దానములను ఎరిగి యున్నారా? ఏది మీకు ప్రత్యేకముగా ప్రముఖ్యమైనదై యున్నది?
- మీరు దేవునిని గురించి ఆలోచిస్తున్నప్పుడు, మీకు ఎటువంటి ఆలోచనలు మరియు భావాలను కలుగుతున్నాయి?

## ⑦వ్యక్తిగత స్పందన ప్రశ్నలు

- ఈరోజు మీరు నేర్చుకున్నదాని నుండి దేవుడు మీకేమి చెప్తున్నాడని నీవు భావిస్తున్నావు?
- ఈరోజు కథ వలన, మీరు దేవుని ప్రేమించుటలో మరియు సేవించుటలో మీరెటువంటి తేడాను కలిగి యుంటారు?
- దేవా, నేను ఈ కథను వినిన తరువాత, నేను మీతో .......చెప్పాలని ఆశిస్తున్నాను.

## బైబిల్ కథ (కొనసాగింపు)

## ⑧ముగింపు ఆశీర్వాదము

దేవా, మీరు నా కొరకై దాచి యుండిన వాగ్దానములను నెరవేరుస్తారని నమ్ముతున్నాను! మీ వాగ్దానములతో నన్ను ఆశీర్వదించండి.

# నోవహు: రంగులతో కూడిన ఒక వాగ్దానము (౨)

## ఆదికాండము 9:8-15

### ①పునర్విమర్శ

- నేర్చుకొనిన కథలను ఏ చిన్నారులైనా చెప్తారేమో చూడండి.
- ఎవరైనా గత వారము నేర్చుకొనిన కథలను ఎవరితోనైనా పంచుకున్నారా? ఏమి జరిగిందో
- గత వారపు పరిశుద్ధాత్మ నడిపింపుకు నీవెలా స్పందించావు?

### ②ప్రారంభించుట

మీరు ఆకాశములో ఇంద్రధనస్సును చూస్తే ఏమి చేస్తారు?

### ③నేపథ్యం ⟶

### ④బైబిల్ కథను చెప్పండి ⟶

### ⑤మరలా చెప్పండి

**కథ పునర్విమర్శ:** ప్రశ్నలను, తప్పు ప్రకటనలను సరిదిద్దుటను ఉపయోగించుట ద్వారా మరలా కథను పునర్విమర్శ చేయండి.

**వరుసలో నిబబెట్టండి:** ఎత్తు, వయస్సు, పుట్టిన రోజు, లేక మొదటి లేక చివరి పేరులోని అక్షర క్రమంలో చిన్నారులను నిలబెట్టండి. మొదటి వ్యక్తి కథలోని మొదటి సంఘటనను పంచుకొనుటతో ప్రారంభించును. రెండవ వ్యక్తి కథలోని తరువాత అంశాన్ని పంచుకుంటారు,ఆ విధముగా కథ తిరిగి పూర్తిగా ముగింపు వరకుకొనసాగుతుంది.

### నేపథ్యం

నోవహు, అతని కుటుంబము మరియు జంతువులు ఓడలో ఒక సంవత్సరము ఉన్న తరువాత బయటికి వస్తారు. తరువాత ఏమి చేయాలని దేవుడు వారితో చెప్తాడో దానిని వినండి.

### బైబిల్ కథ

మరియు దేవుడు నోవహు అతని కుమారులతో "ఇదిగో నేను మీతోను మీ తదనంతరము మీ సంతానముతోను మీతో కూడనున్న ప్రతి జీవితోను, పక్షులేమి పశువులేమి మీతోకూడ సమస్తమైన భూజంతువులేమి ఓడలోనుండి బయటికి వచ్చిన సమస్త భూజంతువులతోను నా నిబంధన స్థిరపరచుచున్నాను. నేను మీతో నా నిబంధన స్థిరపరచుదును; సమస్త శరీరులు ప్రవాహ జలముల వలన ఇకను లయపరచబడరు; భూమిని నాశనము చేయుటకు ఇకను జలప్రవాహము కలుగదని పలికెను."

మరియు దేవుడునాకును మీకును మీతోకూడనున్న సమస్త జీవరాసులకును మధ్య నేను తరతరములకు ఏర్పరచుచున్న నిబంధనకు గురుతు ఇదే. మేఘములో నా ధనుస్సును ఉంచితిని; అది నాకును భూమికిని మధ్య నిబంధనకు గురుతుగా నుండును.

భూమిపైకి నేను మేఘమును రప్పించునప్పుడు ఆ ధనుస్సు మేఘములో కనబడును. అప్పుడు నాకును మీకును సమస్త జీవరాసులకును మధ్యనున్న నా నిబంధనను జ్ఞాపకము చేసికొందును గనుక సమస్త శరీరులను నాశనము చేయుటకు ఆలాగు ప్రవాహముగా నీళ్లు రావు.

## ⑥ అన్వేషణ ప్రశ్నలు

- ఈ కథలు మీరు గుర్తించిన ఉత్తమ భాగము ఏది?
- ఈ కథ చెప్పబడుతుండగా మీరేమి ఊహించుకున్నారు? మీరెలా భావించారు?
- ఈ కథ నుండి దేవుడెలాంటి వాడని మీరు తెలుసుకున్నారు?
- ఈ కథ ద్వారా నోవహు మనస్సు మరియు హృదయములో ఏమి ఉన్నది? నోవహు ఏమి ఆలోచిస్తున్నాడని మీరు ఊహిస్తున్నారు? అతడు ఎటువంటి భావనలు కలిగి యున్నాడు?
- దేవునికి నిజముగా ఏది ప్రాముఖ్యమైనదని మీరు ఊహిస్తున్నారు? నోవహుకు అతని కుటుంబమునకు ?
- దేవుడు ఆకాశములో ఇంద్ర ధనుస్సును ఎందుకు ఉంచియున్నాడు?
- దేవుడు ఎప్పుడూ తన వాగ్దానమును విడిచి పెట్టడు. అది మీకు ఎటువంటి భావనను కలిగిస్తుంది? ఏ వాగ్దాన విషయములో దేవుడు నెరవేర్చకమానడని మీరు ఆనందించే వాగ్దనమేది"

## ⑦ వ్యక్తిగత స్పందన ప్రశ్నలు

- ఈరోజు మీరు దేవునికి ఎలా స్పందిస్తున్నారు?
- ఈ వారము మీ ఈ కథను ఎవరితో పంచుకుంటున్నారు?

## బైబిల్ కథ (కొనసాగింపు)

## ⑧ ముగింపు ఆశీర్వాదము

మేము ఒక ఇంద్రధనుస్సును చూసినప్పుడు మీ గురించి, మరియు మీ వాగ్దానములను గురించి ఆలోచించుటకు మాకు సహాయం చేయండి.

# భాష తారుమారు, ప్రజలు చెదరగొట్టబడుట (1)

## ఆదికాండము 11:1-9

### ①పునర్విమర్శ

- నేర్చుకొనిన కథలను ఏ చిన్నారులైనా చెప్తారేమో చూడండి.
- ఎవరైనా గత వారము నేర్చుకొనిన కథలను ఎవరితోనైనా పంచుకున్నారా? ఏమి జరిగిందో వారు పంచుకొనునట్లు చూడండి.
- గత వారపు పరిశుద్ధాత్మ నడిపింపుకు నీవెలా స్పందించావు?

### ②ప్రారంభించుట

మీరు నిజముగా ఒక పెద్ద దానిని నిర్మించినప్పుడు  లేక మీరు మరేవరితోనైన దేనినైనా నిర్మించినప్పుడు ఆ అనుభవమును గురించి చెప్పండి.

### ③నేపథ్యం ➞

### ④బైబిల్ కథను చెప్పండి ➞

### ⑤మరలా చెప్పండి

**కథ పునర్విమర్శ:** ప్రశ్నలను, తప్పు ప్రకటనలను సరిదిద్దుటను ఉపయోగించుట ద్వారా మరలా కథను పునర్విమర్శ చేయండి.

**వస్తువులు:** ప్రతి గుంపుకు 3 విభిన్నమైన వస్తువులను ఇవ్వండి. కథను మరలా తిరిగి చెప్పుటకు బృందము  విభిన్న వస్తువులను వాడవలసి యున్నది. వారు ఇతర వస్తువులను వాడవచ్చు కానీ వారు కనీసం వారికివ్వబడిన మూడు వస్తువులను వాడవలసి యున్నది.

### నేపథ్యం

ఆదికాండము 9:1లో, నోవహు ఓడలో నుండి బయటికి వచ్చిన తరువాత దేవుడు అతనిని మరి కొంత మంది పిల్లల్ని కలిగి భూమిని నిండించమని చెప్పియున్నాడు, దాని అర్ధమేదనగా సర్వలోకమునకు వెళ్ళమని చెప్పుట.

వారు దీనికి విధేయత చూపక పోయినట్లయితే ఏమి జరుగుతుంది వినండి.

### బైబిల్ కథ

భూమియందంతటను ఒక్క భాషయు ఒక్క పలుకును ఉండెను. వారు తూర్పున ప్రయాణమై పోవుచుండగా షీనారు దేశమందొక మైదానము వారికి కనబడెను. అక్కడ వారు నివసించి మనము ఇటికలు చేసి బాగుగా కాల్చుదము రండని ఒకనితో ఒకడు మాటలాడుకొనిరి. రాళ్లకు ప్రతిగా ఇటికలను, అడుసునకు ప్రతిగా మట్టికీలును వారికుండెను.

మరియు వారు మనము భూమియందంతటను చెదిరిపోకుండ ఒక పట్టణమును ఆకాశమునంటు శిఖరము గల ఒక గోపురమును కట్టుకొని, పేరు సంపాదించుకొందము రండని మాటలాడుకొనగా యెహోవా నరుల కుమారులు కట్టిన పట్టణమును గోపురమును చూడ దిగివచ్చెను.

అప్పుడు యెహోవా ఇదిగో జనము ఒక్కటే; వారికందరికి భాష ఒక్కటే; వారు ఈ పని ఆరంభించి యున్నారు. ఇక మీదట వారు చేయదలచు ఏపనియైనను చేయకుండ వారికి ఆటంకమేమియు

(తరువాత పేజీలో కథ కొనసాగుతుంది)

## ⑥అన్వేషణ ప్రశ్నలు

- ఈరోజు కథలో  మీరు గుర్తించిన ఉత్తమ భాగము ఏది?
- ఈ కథ చెప్పబడుతుండగా మీరేమి ఉహించుకున్నారు? మీరెలా భావించారు?
- అది జరిగినప్పుడు మీరు అక్కడ ఉన్నట్లు ఉహించు కొనగాలరా? మీరెలా భావస్తున్నారు?
- దేవునికి ఏది ప్రాముఖ్యమైనదని మీరు భావిస్తున్నారు?
- దేవుడు మనకు సహాయం చేస్తాడని మీరెలా ఆలోచిస్తున్నారు?  ఈరోజు మీకు దేవుని సహాయం ఎక్కడ అవసరమై యున్నది?
- దేవునిని నిరుత్సాహ పరచే పనులను ప్రజలు చేయుచున్నారు. దేవునిని నిరుత్సాహపరచే కొన్ని విషయాలేవని మీరు భావిస్తున్నారు?
- ఈ కథలో దేవుని గురించి ఏమి చెప్పబడియున్నది?

## ⑦వ్యక్తిగత స్పందన ప్రశ్నలు

- ఈ రోజు మీరు నేర్చుకొనిన దానినుండి దేవుడు మిమ్మును ఏమి అడుగుతున్నాడని మీరు ఆలోచిస్తున్నారు?
- ఈ వారము మీరు దేవునికి ఎలా స్పందిస్తారు?

## బైబిల్ కథ (కొనసాగింపు)

నుండదు గనుక మనము దిగిపోయి వారిలో ఒకని మాట ఒకనికి అర్థము కాకుండా వారి భాషను తారుమారు చేయుదము రండని అనుకొనెను. ఆలాగు యెహోవా అక్కడ నుండి భూమియందంతట వారిని చెదరగొట్టెను గనుక వారు ఆ పట్టణమును కట్టుట మానిరి. దానికి బాబెలు అను పేరు పెట్టిరి; ఎందుకనగా అక్కడ యెహోవా భూజనులందరి భాషను తారుమారుచేసెను. అక్కడ నుండి యెహోవా భూమియందంతట వారిని చెదరగొట్టెను.

## ⑧ముగింపు ఆశీర్వాదము

దేవా, మేము సమస్తములో మిమ్మును మరియు మీ మార్గములను గౌరవించాలని ఆశిస్తున్నాము. మిమ్మును గౌరవించే హృదయమును మరియు కోరికను కలిగి యుండునట్లు ప్రతి బిడ్డను ఆశీర్వదించండి.

# భాష తారుమారు, ప్రజలు చెదరగొట్టబడుట (2)

## ఆదికాండము 11:1-9

### ①పునర్వ్యమర్శ

- నేర్చుకొనిన కథలను ఏ చిన్నారులైనా చెప్తారేమో చూడండి.
- ఎవరైనా గత వారము నేర్చుకొనిన కథలను ఎవరితోనైనా పంచుకున్నారా? ఏమి జరిగిందో వారు పంచుకొనునట్లు చూడండి.
- గత వారపు పరిశుద్ధాత్మ నడిపింపుకు నీవెలా స్పందించావు?

### ②ప్రారంభించుట

చిన్నారులను ఒక వరుసలో నిలబెట్టండి. వరుసలో ఉన్న మీదటి వ్యక్తి చెవిలో ఒక వాక్యము చెప్పండి. అప్పుడు వారు దానిని ప్రక్కన ఉనవారి చెవిలో చెప్పాలి మరియు ఆ విధముగా చేయుచుండగా చివరి వ్యక్తి చెవిలో చెప్పేంత వరకు కొనసాగించండి. ఆ వాక్యము మొదటి వ్యక్తి నుండి చివరి వ్యక్తికి చేరే వరకు ఎటువంటి తేడా వచ్చియున్నదో గమనించండి.

### ③నేపథ్యం ⟶

### ④బైబిల్ కథను చెప్పండి ⟶

### ⑤మరలా చెప్పండి

**కథ పునర్వ్యమర్శ:** ప్రశ్నలను, తప్పు ప్రకటనలను సరిదిద్దుటను ఉపయోగించుట ద్వారా మరలా కథను పునర్వ్యమర్శ చేయండి.

**చేతి కదలికలు:** బైబిల్ కథను మరల చదివి బృందపు సభ్యులు కథలోని ప్రతి భాగమును జ్ఞాపకముంచుకొనునట్లు విభిన్న చేతి కదలికను తెలియజేయవలెను. కథ యంతయు తిరిగి చెప్పబడేంత వరకు మరికొన్ని చేతి కదలికలను కలపండి.

### నేపథ్యం

మనకు ఉత్తమమైనది ఎదో దేవునికి తెలుసు. మనము ఆయనను ప్రేమించి ఆయనకు విధేయత చూపాలని ఆయన కోరుతున్నాడు మరియు మనము దానిని చేసినప్పుడు మనము నిజముగా సంతృప్తి చెందుతాము.

నోవహు తరువాత ప్రజలు దేవుడు ఏమి చేయమని కోరింది కాకుండా ఏమి చేయాలనుకుంటున్నారో వారు చేయాలని నిర్ణయించుకున్నప్పుడు  ఏమి జరుగుతుందో చూద్దాం.

### బైబిల్ కథ

భూమియందంతట ఒక్క భాషయు ఒక్క పలుకును ఉండెను. వారు తూర్పున ప్రయాణమై పోవుచుండగా షీనారు దేశమందొక మైదానము వారికి కనబడెను. అక్కడ వారు నివసించి మనము ఇటికలు చేసి బాగుగా కాల్చుదము రండని ఒకనితో ఒకడు మాటలాడుకొనిరి. రాళ్లకు ప్రతిగా ఇటికలును, అడుసునకు ప్రతిగా మట్టికీలును వారికుండెను.

మరియు వారుమనము భూమియందంతట చెదిరిపోకుండ ఒక పట్టణమును ఆకాశమునంటు శిఖరము గల ఒక గోపురమును కట్టుకొని, పేరు సంపాదించుకొందము రండని మాటలాడుకొనగా

యెహోవా నరుల కుమారులు కట్టిన పట్టణమును గోపురమును చూడ దిగివచ్చెను.

అప్పుడు యెహోవా ఇదిగో జనము ఒక్కటే; వారికందరికి భాష ఒక్కటే; వారు ఈ పని ఆరంభించి యున్నారు. ఇక మీదట వారు చేయదలచు ఏపనియైనను చేయకుండ వారికి ఆటంకమేమియు నుండదు గనుక మనము దిగిపోయి

(తరువాత పేజీలో కథ కొనసాగుతుంది)

## ⑥ అన్వేషణ ప్రశ్నలు

- మీరు ఈ కథలో దేనిని ఇష్టపడ్డారు?
- ప్రజలు ఎటువంటి ఎంపికలు చేసియున్నారు? వారు ఇంకా ఏమి చేసియున్నారు? వారు తీసుకున్న ఎంపికల ద్వారా ఏమి జరిగింది?
- మీగత కథలను జ్ఞాపకమునకు తెచ్చే దేనినైనా విన్నారా? కథ చెప్పబడుతుండగా మీరు దేనిని ఉహించుకుంటున్నారు? అది మిమ్మల్ని ఎలా భావించునట్లు చేసింది?
- కథ చెప్పబడుతుండగా మీకేమి గుర్తుకు వచ్చియున్నది?
- మీరు దేవునికి విధేయత చూపుట ద్వారా దేవుడు ఏ మార్గములో మిమ్మును ఆశీర్వదించి యున్నాడు?
- కథలో జరిగిన దాని నుండి మీరు మీ గురించి దేనిని నేర్చుకొని యున్నారు?

## ⑦ వ్యక్తిగత స్పందన ప్రశ్నలు

- నేను దేవునితో ఏదైనా చెప్పినప్పుడు, ఆయన ...... తెలుసు కోవాలని ఆశిస్తున్నాను.
- దేవునిని అనుసరించుట ద్వారా మీరేమి నేర్చుకున్నారు?
- మీరు ఈ కథను ఎవరితో పంచుకొనగలరు?

## బైబిల్ కథ (కొనసాగింపు)

వారిలో ఒకని మాట ఒకనికి అర్థం కాకుండ వారి భాషను తారుమారు చేయుదము రండని అనుకొనెను. ఆలాగు యెహోవా అక్కడ నుండి భూమియందంతట వారిని చెదరగొట్టెను గనుక వారు ఆ పట్టణమును కట్టుట మానిరి. దానికి బాబెలు అను పేరు పెట్టిరి; ఎందు కనగా అక్కడ యెహోవా భూజనులందరి భాషను తారుమారుచేసెను. అక్కడ నుండి యెహోవా భూమియందంతట వారిని చెదరగొట్టెను.

## ⑧ ముగింపు ఆశీర్వాదము

దేవా మిమ్మును మా జీవితములో మొదటి స్థానములో ఉంచునట్లు మాకు సహాయం చేయండి. మీ దయగల హృదయముతో మాలో ప్రతి ఒక్కరినీ ఆశీర్వదించండి.

# మోషే: బుట్టలో ఒక బాలుడు (1)

## నిర్గమకాండము 2:1–10

### ① పునర్వ్యమర్శ

- నేర్చుకొనిన కథలను ఏ చిన్నారులైనా చెప్తారేమో చూడండి.
- ఎవరైనా గత వారము నేర్చుకొనిన కథలను ఎవరితోనైనా పంచుకున్నారా? ఏమి జరిగిందో వారు పంచుకోనునట్లు చూడండి.
- గత వారపు పరిశుద్ధాత్మ నడిపింపుకు నీవెలా స్పందించావు?

### ② ప్రారంభించుట

మీకు నిజముగా ప్రాముఖ్యమైనది ఏదైనా ఉన్నదా?

### ③ నేపథ్యం ⟶

### ④ బైబిల్ కథను చెప్పండి ⟶

### ⑤ మరలా చెప్పండి

**కథ పునర్వ్యమర్శ:** ప్రశ్నలను, తప్పు ప్రకటనలను సరిదిద్దుటను ఉపయోగించుట ద్వారా మరలా కథను పునర్వ్యమర్శ చేయండి.

**కథల పుస్తకాలు:** కథల పుస్తకములోని చిత్రములు మరియు / లేక మాటల ద్వారా కథను మరలా తిరిగి చెప్పవచ్చును. అడిషనల్ అపెండిక్స్‌లో పిల్లలు ఎలా నూతన విధానములను సృష్టించగలరో చూడండి.

### నేపథ్యం

దేవుని ప్రజలు ఐగుప్తును చేరియున్నారు. వారిలో అనేక మందితో ఆ దేశము నింపబడి యున్నది. వారు ఆ దేశమును స్వాధీనము చేసుకుంటారేమోనని ఆ దేశపు రాజు భయపడ్డాడు. కాబట్టి మగ పిల్లలనందరిని చంపమని ఆజ్ఞాపించాడు.

కానీ ఈ ఆజ్ఞలను అందరూ పాటించలేదు. ఒక కుటుంబమునకు ఏమి జరిగిందో వినండి.

### బైబిల్ కథ

లేవి వంశస్థుడొకడు వెళ్లి లేవి కుమార్తెను వివాహము చేసికొనెను. ఆ స్త్రీ గర్భవతియై కుమారుని కని, వాడు సుందరుడై యుండుట చూచి మూడునెలలు వానిని దాచెను.

తరువాత ఆమె వాని దాచలేక వాని కొరకు ఒక జమ్ముపెట్టె తీసికొని, దానికి జిగటమన్నును కీలును పూసి, అందులో ఆ పిల్లవానిని పెట్టియేటి యొద్దున జమ్ములో దానిని ఉంచగా, వానికేమి సంభవించునో తెలిసికొనుటకు వాని అక్క దూరముగా నిలిచియుండెను.

ఫరో కుమార్తె స్నానము చేయుటకు ఏటికి వచ్చెను. ఆమె పనికత్తెలు ఏటియొద్దున నడుచుచుండగా ఆమె నాచులోని ఆ పెట్టెను చూచి, తన పనికత్తె నొకతెను పంపి దాని తెప్పించి తెరచి ఆ

(తరువాత పేజిలో కథ కొనసాగింపు)

## ⑥ అన్వేషణ ప్రశ్నలు

- ఈరోజు కథలో మీరు దేనిని ఇష్టపడ్డారు?
- ఈ కథలో విభిన్న వ్యక్తులు ఎవరు?
- దేవుడు ఈ కథలో బోధించే లేక చూపించే వ్యక్తులు ఎవరు?
- మీరు అక్కడ ఉన్నట్లు ఊహించుకుంటారా? ఆ కథ చెప్పబడుతుండగా మీరేమి విన్నారు మరియు చూసి యున్నారు?
- మీరు మోషే తల్లి అయినట్లయితే మీరెలా భావిస్తారు?
- ఈరోజు కథ మిమ్మల్ని ఎలా ఆశ్చర్యపరచి యున్నది?
- వ్యతిరేక పరిస్థితులను అనుకూల పరిస్థితులుగా మార్చుటకు దేవుడు ఒక మార్గమును కలిగి యున్నాడు. దేవుడు మీ జీవితములో ఒక అద్భుతము చేయవలసిన పరిస్థితి ఏదైనా ఉన్నదా?

## ⑦ వ్యక్తిగత స్పందన ప్రశ్నలు

- ఈరోజు కథను వినుట ద్వారా దేవుడు మీతో ఏదైనా ప్రత్యేకమైన దానిని చేయమని అడుగుతున్నాడా?
- దేవుని కథలో మీరు ఒక భాగముగా ఉండాలని మీరెలా ఆలోచిస్తున్నారు?

## బైబిల్ కథ (కొనసాగింపు)

పిల్లవాని చూచినప్పుడు ఆ పిల్లవాడు ఏడ్చుచుండగా చూచి వానియందు కనికరించి వీడు హెబ్రీయుల పిల్లలలో నొకడనెను. అప్పుడు వాని అక్క ఫరో కుమార్తెతో నీకొరకు ఈ పిల్లవాని పెంచుటకు నేను వెళ్లి హెబ్రీ స్త్రీలలో ఒక దాదిని పిలుచుకొని వత్తునా అనెను.

అందుకు ఫరో కుమార్తెవెళ్లుమని చెప్పగా ఆ చిన్నది వెళ్లి ఆ బిడ్డ తల్లిని పిలుచుకొని వచ్చెను. ఫరో కుమార్తె ఆమెతోఈ బిడ్డను తీసికొని పోయి నాకొరకు వానికి పాలిచ్చి పెంచుము, నేను నీకు జీతమిచ్చెదనని చెప్పగా, ఆ స్త్రీ ఆ బిడ్డను తీసికొని పోయి పాలిచ్చి పెంచెను.

ఆ బిడ్డ పెద్దవాడైన తరువాత ఆమె ఫరో కుమార్తె యొద్దకు అతని తీసికొని వచ్చెను, అతడు ఆమెకు కుమారుడాయెను. ఆమె నీటిలో నుండి ఇతని తీసితినని చెప్పి అతనికి మోషే అను పేరు పెట్టెను.

## ⑧ ముగింపు ఆశీర్వాదము

ప్రభువా, మా జీవితములలో మీరు కలిగియున్న ప్రణాళికల యందు నేను నమ్మిక యుంచుచున్నాను. మీ భద్రతతో నన్ను ఆశీర్వదించండి.

2016 Kids Around the World

KIDStory®

# మోషే: బుట్టలో ఒక బాలుడు (2)

## నిర్గమకాండము 2:1-10

### ①పునర్విమర్శ

- నేర్చుకొనిన కథలను ఏ చిన్నారులైనా చెప్తారేమో చూడండి.
- ఎవరైనా గత వారము నేర్చుకొనిన కథలను ఎవరితోనైనా పంచుకున్నారా? ఏమి జరిగిందో వారు పంచుకొనునట్లు చూడండి.
- గత వారపు పరిశుద్ధాత్మ నడిపింపుకు నీవెలా స్పందించావు?

### ②ప్రారంభించుట

ఒకరికి మీరు ఎలాంటి సహాయం చేయగలరు?

### ③నేపథ్యం ⟶

### ④బైబిల్ కథను చెప్పండి ⟶

### ⑤మరలా చెప్పండి

**కథ పునర్విమర్శ:** ప్రశ్నలను, తప్పు ప్రకటనలను సరిదిద్దుటను ఉపయోగించుట ద్వారా మరలా కథను పునర్విమర్శ చేయండి.

**దానిని నటించండి:** మీరు కొంత మంది చిన్నారులను పైకి రమ్మని చెప్పి మీరు కథ చెప్తుండగా దానిని నటించమని చెప్పండి. మీరు ఇద్దరు లేక ముగ్గురు చిన్నారులు కథ చెప్తుండగా ఇతరులు దానిని నటించునట్లు కూడా చూడవచ్చు.

### నేపథ్యం

యూదులు ఐగుప్తు దేశమును స్వాధీన పరచుకొంటారనే భయముతో మగ శిశువుల నందరిని చంపించవలెనని నిర్ణయించు కున్నాడు. కానీ కొంత మంది ప్రజలు రాజు కంటే దేవునికే ఎక్కువ భయపడుతున్నారు కాబట్టి వారు విధేయత చూపలేదు.
దేవుని గొప్ప ప్రణాళికలో భాగముగా ఒక బాలుడు రక్షించబడ్డాడు.

### బైబిల్ కథ

లేవి వంశస్థుడొకడు వెళ్లి లేవి కుమార్తెను వివాహము చేసికొనెను. ఆ స్త్రీ గర్భవతియై కుమారుని కని, వాడు సుందరుడై యుండుట చూచి మూడునెలలు వానిని దాచెను. తరువాత ఆమె వాని దాచలేక వాని కొరకు ఒక జమ్ముపెట్టె తీసికొని, దానికి జిగటమన్నును కీలును పూసి, అందులో ఆ పిల్లవానిని పెట్టి యేటియొద్దన జమ్ములో దానిని ఉంచగా, వానికేమి సంభవించునో తెలిసికొనుటకు వాని అక్క దూరముగా నిలిచియుండెను.

ఫరో కుమార్తె స్నానము చేయుటకు ఏటికి వచ్చెను. ఆమె పనికత్తెలు ఏటి యొద్దున నడుచుచుండగా ఆమె నాచులోని ఆ పెట్టెను చూచి, తన పనికత్తె నొకతెను పంపి దాని తెప్పించి తెరచి ఆ

(తరువాత పేజిలో కథ కొనసాగింపు)

## ⑥అన్వేషణ ప్రశ్నలు

- ఈ రోజు కథలో మీరు దేనిని ఇష్ట పడుతున్నారు?
- దేవునిని అనుసరించుటకు మోషే తల్లి ఎటువంటి సాహసం చేసింది?
- కథ చెప్పబడుతుండగా మీరేమి ఊహిస్తున్నారు? మీరెలా భావించునట్లు అది చేసింది?
- దేవుడు ఈ కథను ఎందుకు బైబిల్‌లో ఉంచాడని ఆశ్చర్య పడుతున్నాను?
- దేవుడు చెప్పిన దానిని మీరు చేయుటకు ధైర్యము అవసరమైన దేదైనా ఉన్నదా? దేవుడు మీకెలా సహాయపడును?
- దేవుడు ____________________ అని ఈ కథ తెలియజేస్తుంది.

## ⑦వ్యక్తిగత స్పందన ప్రశ్నలు

- ఈరోజు కథ ఆధారముగా మీరెంత విబిన్నముగా జీవించగలరు?
- ఈ వారము మీరు ఈ కథను ఎవరితో పంచుకుంటారు?

## బైబిల్ కథ (కొనసాగింపు)

పిల్లవాని చూచినప్పుడు ఆ పిల్లవాడు ఏడ్చుచుండగా చూచి వానియందు కనికరించి వీడు హెబ్రీయుల పిల్లలలో నొకడనెను. అప్పుడు వాని అక్క ఫరో కుమార్తెతో నీకొరకు ఈ పిల్లవాని పెంచుటకు నేను వెళ్లి హెబ్రీ స్త్రీలలో ఒక దాదిని పిలుచుకొని వత్తునా అనెను. అందుకు ఫరో కుమార్తెవెళ్లుమని చెప్పగా ఆ చిన్నది వెళ్లి ఆ బిడ్డ తల్లిని పిలుచుకొని వచ్చెను. ఫరో కుమార్తె ఆమెతోఈ బిడ్డను తీసికొని పోయి నాకొరకు వానికి పాలిచ్చి పెంచుము, నేను నీకు జీతమిచ్చెదనని చెప్పగా, ఆ స్త్రీ ఆ బిడ్డను తీసికొని పోయి పాలిచ్చి పెంచెను. ఆ బిడ్డ పెద్దవాడైన తరువాత ఆమె ఫరో కుమార్తె యొద్దకు అతని తీసికొని వచ్చెను, అతడు ఆమెకు కుమారుడాయెను. ఆమెనీటిలో నుండి ఇతని తీసితినని చెప్పి అతనికి మోషే అను పేరు పెట్టెను.

## ⑧ముగింపు ఆశీర్వాదము

దేవా, ఏదిఎమైనా మీకే విధేయత చూపుతాము!!

KIDStory

# మోషే మరియు మండుచున్న పొద (1)

## నిర్గమకాండము 3:1-12

---

### ①పునర్విమర్శ

- నేర్చుకొనిన కథలను ఏ చిన్నారులైనా చెప్తారేమో చూడండి.
- ఎవరైనా గత వారము నేర్చుకొనిన కథలను ఎవరితోనైనా పంచుకున్నారా? ఏమి జరిగిందో వారు పంచుకొనునట్లు చూడండి.
- గత వారపు పరిశుద్ధాత్మ నడిపింపుకు నీవెలా స్పందించావు?

### ②ప్రారంభించుట

మీరు ఇంతకు ముందు చుసిన అద్భుత విషయాలేవీ?

### ③నేపథ్యం ⟶

### ④బైబిల్ కథను చెప్పండి ⟶

### ⑤మరలా చెప్పండి

**కథ పునర్విమర్శ:** ప్రశ్నలను, తప్పు ప్రకటనలను సరిదిద్దుటను ఉపయోగించుట ద్వారా మరలా కథను పునర్విమర్శ చేయండి.

**ముకాభినయము:** బృందమును అనేక చిన్న గుంపులుగా విడగొట్టండి. మాటలను ఉపయోగించకుండా ఒక బృందము మొదట భాగమును నటించనివ్వండి. ఇతర బృందములు ఏమి జరుగుతుందో చెప్పవలెను. తరువాత బృందము కథలోని తరువాత భాగమును నటించగా మిగిలిన బృందములు ఏమి జరుగుతుందో చెప్పవలెను. కథ యంతయు చెప్పబడు వరకు దీనిని కొనసాగించండి.

### నేపథ్యం

చిన్నారి మోషే ఎదుగుతూ ఉండెను మరియు అతనికి ఇప్పుడు 80 సంవత్సరములు. అతడు ఇక ఐగుప్తులో ఉండక అతని కుటుంబమును మరియు అతని గొర్రెలను చూచుకొనుచుండెను.

తన కొరకు మోషే ఏమి చేయవలెనని దేవుడు ఆశిస్తున్నాడో విందాము.

### బైబిల్ కథ

మోషే మిద్యాను యాజకుడైన యిత్రో అను తన మామ మందను మేపుచు, ఆ మందను అరణ్యము అవతలకు తోలుకొని దేవుని పర్వతమైన హోరేబుకు వచ్చెను.

ఒక పొద నడిమిని అగ్నిజ్వాలలో యెహోవా దూత అతనికి ప్రత్యక్షమాయెను. అతడు చూచినప్పుడు అగ్ని వలన ఆ పొద మండుచుండెను. గాని పొద కాలిపోలేదు.

అప్పుడు మోషే ఆ పొద యేల కాలిపోలేదో నేను ఆ తట్టు వెళ్లి యీ గొప్పవింత చూచెదననుకొనెను. దానిని చూచుటకు అతడు ఆ తట్టు వచ్చుట యెహోవా చూచెను. దేవుడు ఆ పొద నడుమ నుండి మోషే, మోషే అని అతనిని పిలిచెను. అందుకతడు చిత్తము ప్రభువా అనెను. అందుకాయన దగ్గరకు రావద్దు, నీ పాదముల నుండి నీ చెప్పులు విడువుము, నీవు నిలిచియున్న స్థలము పరిశుద్ధ ప్రదేశము అనెను.

మరియు ఆయన నేను నీ తండ్రి దేవుడను, అబ్రాహాము దేవుడను ఇస్సాకు దేవుడను యాకోబు దేవుడను అని చెప్పగా మోషే తన ముఖమును కప్పుకొని దేవునివైపు చూడ వెరచెను.

(తరువాత పేజిలో కథ కొనసాగుతుంది)

## ⑥ అన్వేషణ ప్రశ్నలు

- కథ చెప్పబడుతుండగా మీరు ఏమి ఊహిస్తున్నారు? అది మిమ్మల్ని ఎలా భావించునట్లు చేసింది?
- ఈ కథను వినుట ద్వారా దేవునితో మోషే సంబంధమును గురించి మీరేమి నేర్చుకున్నారు?
- మోషే ఎటువంటి ఎంపికలు చేసియున్నాడు? అతడు ఇంకనూ ఏమి చేసియుండవచ్చును? అతడు చేసిన ఎంపికల ద్వారా ఏమి జరిగియున్నది?
- అది మోషేకు మంచిదని మీరెందుకు అనుకుంటున్నారు?
- దేవుడెప్పుడైనా మీతో మాట్లాడినట్లు మీరు భావించారా? ఆయన మీతో ఏమి చెప్పాడు?
- దేవుడు ప్రజల కష్టములను గురించి విన్నాడని ఈ కథలో చెప్పబడింది. దేవుడు వినాలని ఆశించేది, లేదా మీకు ఏది కష్టంగా ఉన్నది?
- ఈ కథ దేవునిని గురించి ఏమి చెప్తుంది?

## ⑦ వ్యక్తిగత స్పందన ప్రశ్నలు

- ఇప్పుడు దేవుడు మీతో ఏమి చెప్పాలని ఆశిస్తున్నాడు? దానికి మీ స్పందన ఏమిటి?
- మీరు ఈరోజు నేర్చుకొనిన దాని నుండి మీరేం చేయాలని దేవుడు ఆశిస్తున్నాడని మీరు భావిస్తున్నారు?

## బైబిల్ కథ (కొనసాగింపు)

మరియు యెహోవా యిట్లనెనునేను ఐగుప్తులోనున్న నా ప్రజల బాధను నిశ్చయముగా చూచితిని, పనులలో తమను కష్టపెట్టు వారినిబ ట్టి వారు పెట్టిన మొరను వింటిని, వారి దుఃఖములు నాకు తెలిసే యున్నవి.

కాబట్టి ఐగుప్తీయుల చేతిలోనుండి వారిని విడిపించుటకును, ఆ దేశములోనుండి విశాలమైన మంచి దేశమునకు, అనగా కనానీయులకు హిత్తీయులకు అమోరీయులకు పెరిజ్జీయులకు హివ్వీయులకు యెబూసీయులకు నివాసస్థానమై, పాలు తేనెలు ప్రవహించు దేశమునకు వారిని నడిపించుటకును దిగివచ్చి యున్నాను.

ఇశ్రాయేలీయుల మొర నిజముగా నాయొద్దకు చేరినది, ఐగుప్తీయులు వారిని పెట్టుచున్న హింస చూచితిని. కాగా రమ్ము, నిన్ను ఫరోయొద్దకు పంపెదను; ఇశ్రాయేలీయులైన నా ప్రజలను నీవు ఐగుప్తులో నుండి తోడుకొని పోవలెననెను.

అందుకు మోషేనేను ఫరో యొద్దకు వెళ్లుటకును, ఇశ్రాయేలీయులను ఐగుప్తులో నుండి తోడుకొని పోవుటకును ఎంతటివాడనని దేవునితో అనగా ఆయన నిశ్చయముగా నేను నీకు తోడై యుందును, నేను నిన్ను పంపితిననుటకు ఇది నీకు సూచన; నీవు ఆ ప్రజలను ఐగుప్తులోనుండి తోడుకొని వచ్చిన తరువాత మీరు ఈ పర్వతము మీద దేవుని సేవించెదరనెను.

## ⑧ ముగింపు ఆశీర్వాదము

ప్రభువా, నీవు నన్ను పిలిచినప్పుడు ఆలకించునట్లు నాకు సహాయం చేయుము. వినుటకు చెవులు చూచుటకు కన్నులను అనుగ్రహించి నన్ను ఆశీర్వదించండి.

KIDStory

# మోషే మరియు మండుచున్న పొద (౨)

## నిర్గమకాండము 3:1-12

① **పునర్వ్యిమర్శ**

- నేర్చుకొనిన కథలను ఏ చిన్నారులైనా చెప్తారేమో చూడండి.
- ఎవరైనా గత వారము నేర్చుకొనిన కథలను ఎవరితోనైనా పంచుకున్నారా? ఏమి జరిగిందో వారు పంచుకొనునట్లు చూడండి.
- గత వారపు పరిశుద్ధాత్మ నడిపింపుకు నీవెలా స్పందించావు?

② **ప్రారంభించుట**

అసాధ్యమైన దానిని చేయమని మీకు చెప్పబడిన సమయమును మీరు పంచుకోండి.

③ **నేపధ్యం ⟶**

④ **బైబిల్ కథను చెప్పండి ⟶**

⑤ **మరలా చెప్పండి**

**కథ పునర్వ్యిమర్శ:** ప్రశ్నలను, తప్పు ప్రకటనలను సరిదిద్దుటను ఉపయోగించుట ద్వారా మరలా కథను పునర్వ్యిమర్శ చేయండి.

**హాస్యపు పట్టీ:** ప్రతి చిన్నరికి ఒక పేపరు షీట్ ఇవ్వండి. వారు దానిని సగముగా మడత పెట్టనివ్వండి, తరువాత, దానిని మరలా సగానికి మడత పెట్టండి మరియు మూడవ సారి కూడా అలాగే చేయండి. మీరు పేపరును తెరచినపుడు ఆ కాగితములో 8 బాక్సులు ఉండవలెను. బైబిల్ కథలోని ప్రతి సన్నివేశము లేక క్రియను ప్రతి చిన్నారి ప్రతి బాక్సులో ఒక సాధారణ చిత్రము గీయాలి లేక ఒక వస్తువును ఉంచాలి. ఈ హాస్యపు పట్టీలను ఉపయోగించి చిన్నారులు కథను తిరిగి చెప్పునట్లు చూడండి.

**నేపధ్యం**

మోషే ఐగుప్తును విడిచి పెట్టినప్పటికీ, యూదులు ఇంకనూ అక్కడే ఉండగా ఫరో వారితో వేట్టిచాకిరి చేయిస్తున్నాడు.

**బైబిల్ కథ**

మోషే మిద్యాను యాజకుడైన యిత్రో అను తన మామ మందను మేపుచు, ఆ మందను అరణ్యము అవతలకు తోలుకొని దేవుని పర్వతమైన హోరేబుకు వచ్చెను.

ఒక పొద నడిమిని అగ్నిజ్వాలలో యెహోవా దూత అతనికి ప్రత్యక్షమాయెను. అతడు చూచినప్పుడు అగ్ని వలన ఆ పొద మండుచుండెను. గాని పొద కాలిపోలేదు.

అప్పుడు మోషే ఆ పొద యేల కాలిపోలేదో నేను ఆ తట్టు వెళ్లి యీ గొప్పవింత చూచెదననుకొనెను. దానిని చూచుటకు అతడు ఆ తట్టు వచ్చుట యెహోవా చూచెను. దేవుడు ఆ పొద నడుమ నుండి మోషే, మోషే అని అతనిని పిలిచెను. అందుకతడు చిత్తము ప్రభువా అనెను. అందుకాయన దగ్గరకు రావద్దు, నీ పాదముల నుండి నీ చెప్పులు విడువుము, నీవు నిలిచియున్న స్థలము పరిశుద్ధ ప్రదేశము అనెను.

మరియు ఆయన నేను నీ తండ్రి దేవుడను, అబ్రాహాము దేవుడను ఇస్సాకు దేవుడను యాకోబు దేవుడను అని చెప్పగా మోషే తన ముఖ మును కప్పుకొని దేవునివైపు చూడ వెరచెను.

(తరువాత పేజిలో కథ కొనసాగుతుంది)

## ⑥ అన్వేషణ ప్రశ్నలు

- ఈ రోజు కథలో మీరేమి నేర్చుకున్నారు?
- ఈ కథలో దేవుడు మోషేకు ఏమి బోధిస్తున్నాడు లేక చూపిస్తున్నాడు?
- అక్కడ ఉందునట్లు మీరు ఊహించుకొనగలరా? కథ చెప్పబడు చుండగా మీరేమి విన్నారు?
- మీరు మోషే అయినట్లయితే మీరెలా భావిస్తారు?
- దేవుడు మీతో ఉండాలని అవసరత కలిగి యుందునట్లు మీరిప్పుడు ఎటువంటి పరిస్థితిని ఎదుర్కొంటునారు? దేవుడు మీతో ఉన్నాడని భావించుటకు మీకేది సహాయపడియున్నది?
- దేవునికి మరియు మోషేకి నిజముగా ఏది ప్రముఖ్యమైనదని మీరు భావిస్తున్నారు?
- దేవుడు ______________________________ అని ఈ కథ నాకు చెప్తుంది.

## ⑦ వ్యక్తిగత స్పందన ప్రశ్నలు

- దేవుడు ఈరోజు మీతో మాట్లాడుతున్నడు – మోషేతో పొద దగ్గర ఉన్నప్పుడు దేవుడేమని అడుగుతున్నాడు?
- ఈ కథనుండి దేవుని అనుచరుడుగా ఉండుటలో మీరేమి నేర్చుకున్నారు? ఈ వారము మీరు ఇంటిలో ఏమి అభ్యాసం చేస్తున్నారు?
- ఈ వారము ఈ కథను మీరు ఎవరితో పంచుకుంటారు?

## బైబిల్ కథ (కొనసాగింపు)

మరియు యెహోవా యిట్లనెను నేను ఐగుప్తులోనున్న నా ప్రజల బాధను నిశ్చయముగా చూచితిని, పనులలో తమ్మును కష్టపెట్టు వారినిబట్టి వారు పెట్టిన మొరను వింటిని, వారి దుఃఖములు నాకు తెలిసే యున్నవి.

కాబట్టి ఐగుప్తీయుల చేతిలోనుండి వారిని విడిపించుటకును, ఆ దేశములోనుండి విశాలమైన మంచి దేశమునకు, అనగా కనానీయులకు హిత్తీయులకు అమోరీయులకు పెరిజ్జీయులకు హివ్వీయులకు యెబూసీయులకు నివాసస్థానమై, పాలు తేనెలు ప్రవహించు దేశమునకు వారిని నడిపించు టకును దిగివచ్చి యున్నాను.

ఇశ్రాయేలీయుల మొర నిజముగా నాయొద్దకు చేరినది, ఐగుప్తీయులు వారినిపెట్టు చున్న హింస చూచితిని. కాగా రమ్ము, నిన్ను ఫరోయొద్దకు పంపెదను; ఇశ్రాయేలీయులైన నా ప్రజలను నీవు ఐగుప్తులో నుండి తోడుకొని పోవలెననెను. అందుకు మోషే నేను ఫరో యొద్దకు వెళ్లుటకును, ఇశ్రాయేలీయులను ఐగుప్తులో నుండి తోడుకొని పోవుటకును ఎంతటివాడ నని దేవునితో అనగా ఆయననిశ్చయముగా నేను నీకు తోడై యుందును.

నేను నిన్ను పంపితిననుటకు ఇది నీకు సూచన; నీవు ఆ ప్రజలను ఐగుప్తులో నుండి తోడు కొని వచ్చిన తరువాత మీరు ఈ పర్వతము మీద దేవుని సేవించెదరనెను.

## ⑧ ముగింపు ఆశీర్వాదము

దేవా, మీరు నన్ను పిలిచినా పిలుపుకు తగినట్లు నన్ను తర్ఫీదు చేయగలవని నేను నీయందు నమ్మిక యుంచుచున్నాను.

KIDStory®

# మోషే ఆరిన నేలమీద ఎర్ర సముద్రమును దాటుట (1)

## నిర్గమకాండము 14:21-31

### ①పునర్విమర్శ

- నేర్చుకొనిన కథలను ఏ చిన్నారులైనా చెప్తారేమో చూడండి.
- ఎవరైనా గత వారము నేర్చుకొనిన కథలను ఎవరితోనైనా పంచుకున్నారా? ఏమి జరిగిందో వారు పంచుకొనునట్లు చూడండి.
- గత వారపు పరిశుద్ధాత్మ నడిపింపుకు నీవెలా స్పందించావు?

### ②ప్రారంభించుట

ఒక కార్యమును పూర్తి చేయుటకు ఎంతో శక్తి అవసరమైన సంఘటనను గురించి పంచుకోండి.

### ③నేపథ్యం ⟶

### ④బైబిల్ కథను చెప్పండి ⟶

### ⑤మరలా చెప్పండి

**కథ పునర్విమర్శ:** ప్రశ్నలను, తప్పు ప్రకటనలను సరిదిద్దుటను ఉపయోగించుట ద్వారా మరలా కథను పునర్విమర్శ చేయండి.

**బంతి ఆట:** "వెళ్ళు" అని మీతో చెప్పినప్పుడు, మీరు ఆపండి అని చెప్పేంత వరకు చిన్నరులు వృత్తములో బాల్‌ను ప్రక్క వారికి అందిస్తూ ఉండాలి. బంతిని పట్టుకున్న వ్యక్తి కథలో తరువాత భాగమును చెప్పాలి. మీరు వెళ్ళు అని చెప్పినప్పుడు, మీరు ఆపండి అని చెప్పేంత వరకు బంతి ప్రక్కవారి అందిస్తూ ఉండాలి. లేక చిన్నారులు వారికిష్టమైన వారికి బంతిని అందించవచ్చు లేక విసిరి వేయవచ్చు మరియు వారు కథలో తరువాత భాగమును చెప్పవలెను.

### నేపథ్యం

ఇశ్రాయేలీయులను ఐగుప్తు దాస్యము నుండి విడిపించుటకు దేవుడు మోషే ను అద్భుతముగా వాడుకున్నాడు. వారు వెళ్ళుటకు రాజు అనుమతించాడు. మోషే మరియు ప్రజలు వెళ్ళగా రాజు వారిని మరల పట్టుకొనవలేనని తిరిగి వారిని ఐగుప్తుకు తీసుకు రావాలని ఆశించాడు.

ఇశ్రాయేలీయులు దాదాపు ఎర్రసముద్రపు ఒడ్డుకు వచ్చిరి. ఇప్పుడు వారి ముందు ఎర్ర సముద్రము మరియు వెనుక ఫరో సైన్యము ఉండగా వారు ఆపదలో చిక్కుబడి యున్నారు. మోషే కర్రను ఉపయోగించి ఎర్ర సముద్రమును ఎలా దాటాలో దేవుడు మోషేకు చెప్పి యున్నాడు.

### బైబిల్ కథ

మోషే సముద్రము వైపు తన చెయ్యి చాపగా యెహోవా ఆ రాత్రి అంతయు బలమైన తూర్పుగాలిచేత సముద్రమును తొలగించి దానిని ఆరిన నేలగా చేసెను. నీళ్లు విభజింపబడగా ఇశ్రాయేలీయులు సముద్రము మధ్యను ఆరిన నేల మీద నడిచిపోయిరి. ఆ నీళ్లు వారి కుడి యెడమ ప్రక్కలను వారికి గోడవలె నుండెను. ఐగుప్తీయులును ఫరో గుఱ్ఱములును రథములును రౌతులును వారిని తరిమి సముద్ర మధ్యమున చేరిరి. అయితే వేకువ జామున యెహోవా ఆ అగ్ని మేఘమయమైన స్తంభము నుండి ఐగుప్తీయుల దండు వైపు చూచి ఐగుప్తీయుల దండును కలవరపరచివారి రథచక్రములు ఊడిపడునట్లు చేయగా వారు బహు కష్టపడి తోలుచుండిరి.

అప్పుడు ఐగుప్తీయులు ఇశ్రాయేలీయుల యెదుట నుండి పారిపోదము రండి; యెహోవా వారిపక్షమున మనతో యుద్ధము చేయుచున్నాడని చెప్పుకొనిరి.

(కథ తరువాత పేజిలో కొనసాగుతుంది)

2016 Kids Around the World

## ⑥అన్వేషణ ప్రశ్నలు

- కథలో విభిన్న వ్యక్తులు ఎవరు?
- ఈ కథలో దేవుడు ఏమి బోధిస్తున్నాడు లేక చూపిస్తున్నాడు?
- మీరు అక్కడ ఉన్నట్లు ఉహించుకొనగలరా? కథ చెప్తుండగా మీరేమి విన్నారు లేక చుసియున్నారు?
- దేవుని గురించి మీరు ఈరోజు ఏమి నేర్చుకున్నారు?
- ఈ కథ మిమ్మును ఎలా సవాలు చేసింది లేక ప్రోత్సహించింది?
- ఒకవేళ దేవుడే మీ నుండి ఏదైనా తుడిచి వేసినట్లయితే, అది ఏమి యుంటుంది?
- దేవుడు ఈ కథను బైబిల్లో ఎందుకు ఉంచి యుండవచ్చు?

## ⑦వ్యక్తిగత స్పందన ప్రశ్నలు

- ఈరోజు కథ ద్వారా మీరు దేనిని విభిన్నముగా చేయగలరు?
- ఈరోజు మీరు దేవునికి ఎలా స్పందిస్తారు?

## బైబిల్ కథ (కొనసాగింపు)

అంతలో యెహోవా మోషేతో ఐగుప్తీయుల మీదికిని వారి రథముల మీదికిని వారి రౌతుల మీదికిని నీళ్లు తిరిగి వచ్చునట్లు సముద్రము మీద నీ చెయ్యి చాపుమనెను. మోషే సముద్రము మీద తన చెయ్యి చాపగా ప్రొద్దు పొడిచినప్పుడు సముద్రము అధిక బలముతో తిరిగి పొర్లెను గనుక ఐగుప్తీయులు అది చూచి వెనుకకు పారిపోయిరి.

అప్పుడు యెహోవా సముద్రము మధ్యను ఐగుప్తీయులను నాశము చేసెను. నీళ్లు తిరిగి వచ్చి ఆ రథములను రౌతులను వారి వెనుక సముద్రములోనికి వచ్చిన ఫరోయొక్క సర్వసేనను కప్పివేసెను; వారిలో ఒక్కడైనను మిగిలి యుండలేదు. అయితే ఇశ్రాయేలీయులు ఆరిన నేలను సముద్రము మధ్యనున్నప్పుడు ఆ నీళ్లు వారి కుడి యెడమ ప్రక్కలను గోడవలె నుండెను.

ఆ దినమున యెహోవా ఐగుప్తీయుల చేతిలోనుండి ఇశ్రాయేలీయులను రక్షించెను. ఇశ్రాయేలీయులు చచ్చిన ఐగుప్తీయులను సముద్రతీరమున చూచిరి. యెహోవా ఐగుప్తీయులకు చేసిన గొప్ప కార్యమును ఇశ్రాయేలీయులు చూచిరి గనుక ఆ ప్రజలు యెహోవాకు భయపడి యెహోవా యందును ఆయన సేవకుడైన మోషేయందును నమ్మకముంచిరి.

## ⑧ముగింపు ఆశీర్వాదము

దేవా, మిమ్మును ప్రేమించే వారి కొరకు మీరు యుద్ధం చేయుదురు! మీ భద్రతతో మమ్మును ఆశీర్వదించండి.

# మోషే ఆరిన నేలమీద ఎర్ర సముద్రమును దాటుట (౨)

## నిర్గమకాండము 14:21-31

①**పునర్విమర్శ**

- నేర్చుకొనిన కథలను ఏ చిన్నారులైనా చెప్తారేమో చూడండి.
- ఎవరైనా గత వారము నేర్చుకొనిన కథలను ఎవరితోనైనా పంచుకున్నారా? ఏమి జరిగిందో వారు పంచుకొనునట్లు చూడండి.
- గత వారపు పరిశుద్ధాత్మ నడిపింపుకు నీవెలా స్పందించావు?

②**ప్రారంభించుట**

మీరు ఆపదలో చిక్కుకున్న సంఘటనను మీరు వివరించగలరా?

③**నేపథ్యం ⟶**

④**బైబిల్ కథను చెప్పండి ⟶**

⑤**మరలా చెప్పండి**

**కథ పునర్విమర్శ:** ప్రశ్నలను, తప్పు ప్రకటనలను సరిదిద్దుటను ఉపయోగించుట ద్వారా మరలా కథను పునర్విమర్శ చేయండి.

**మ్యూజికల్ చైర్స్:** ఒక్కరికి తప్ప బృందములో ఉన్నవారందరి కొరకు ఒక్కొక్క కుర్చీని ఒక వృత్తాకారములో పెట్టండి. మిగిలిన ఒక్క వ్యక్తి తప్ప బృందములో ఉన్న ప్రతి ఒక్కరూ కుర్చోనుటకు ఒక కుర్చీ ఉంటుంది. మ్యూజిక్ ప్రారంభించ బడినప్పుడు కుర్చీల చుట్టూ వృత్తాకారములో తిరగడం ప్రారంభించాలి. మీరు మ్యూజిక్‌ను స్టాప్ చేసినప్పుడు ప్రతి ఒక్కరు ఒక్కొక్క కుర్చీని పొందుకోవాలి. మిగిలిన వ్యక్తి కథలోని తరువాత భాగమును చెప్పాలి. కథ మరలా చెప్పబడేంత వరకు దీనిని కొనసాగించాలి.

**నేపథ్యం**

వారిని విడిపిస్తానని దేవుడు మోషే తో వాగ్దానం చేసాడు. దేవుడు మోషే కర్రను ఎర్ర సముద్రము వైపు చాపమని చెప్పాడు మరియు అప్పుడు ఆ కర్రను ఎర్ర సముద్రము వైపు చాపినప్పుడు అది పాయలవుతందని చెప్పాడు.

దేవుడు మోషేతో రాజు మరియు అతని సైన్యము ఎర్ర సముద్రములో నడచుటకు వారిని అనుసరిస్తారు కానీ విజయం మీది అని చెప్పాడు.

**బైబిల్ కథ**

మోషే సముద్రము వైపు తన చెయ్యి చాపగా యెహోవా ఆ రాత్రి అంతయు బలమైన తూర్పుగాలిచేత సముద్రమును తొలగించి దానిని ఆరిన నేలగా చేసెను. నీళ్లు విభజింపబడగా ఇశ్రాయేలీయులు సముద్రము మధ్యను ఆరిన నేల మీద నడిచిపోయిరి. ఆ నీళ్లు వారి కుడి యెడమ ప్రక్కలను వారికి గోడవలె నుండెను. ఐగుప్తీయులును ఫరో గుఱ్ఱములును రథములును రౌతులును వారిని తరిమి సముద్ర మధ్యమున చేరిరి. అయితే వేకువ జామున యెహోవా ఆ అగ్ని మేఘమయమైన స్తంభమునుండి ఐగుప్తీయుల దండు వైపు చూచి ఐగుప్తీయుల దండును కలవరపరచివారి రథచక్రములు ఊడిపడునట్లు చేయగా వారు బహు కష్టపడి తోలుచుండిరి.

అప్పుడు ఐగుప్తీయులు ఇశ్రాయేలీయుల యెదుట నుండి పారిపోదము రండి; యెహోవా వారిపక్షమున మనతో యుద్ధము చేయుచున్నాడని చెప్పుకొనిరి.

(కథ తరువాత పేజిలో కొనసాగుతుంది)

2016 Kids Around the World

## ⑥ అన్వేషణ ప్రశ్నలు

- గత వారము కంటే ఈ వారములోమీరు ఈ కథలో ఏదైనా తేడా గమనించి యున్నారా?
- మీరు కథలో దేనిని ఇష్ట పడుతున్నారు?
- ఈ కథలో దేవుడు ప్రజలకు ఎలా స్పందించాడు? ఇది మనకు దేనిని చూపిస్తుంది?
- ఈకథ చెప్పబడుతుండగా మీరు దేనిని గురించి ఆశ్చర్యపడ్డారు?
- మీ శత్రువు మీకు సమీపములో ఉన్నాడన్న పరిస్థితిని మీరు భావించారా? మీ శత్రువులు ఎవరు?
- దేవుడు మీ శత్రువులను ఎలా జయిస్తాడు?
- దేవుడు ఈ కథను బైబిల్‌లో ఎందుకు పెట్టాడని మీరు అనుకుంటున్నారు?
- ఈ కథ మిమ్మును ఎలా సవాలు చేస్తుంది లేక ప్రోత్సహిస్తుంది?

## ⑦ వ్యక్తిగత స్పందన ప్రశ్నలు

- మీరు ఈరోజు నేర్చుకొనిన దాని నుండి పరిశుద్ధాత్మ దేవుడు మిమ్మును ఏమి చేయమని చెప్పినట్లు భావించారు?
- ఈ కథను మీరు ఈ వారము ఎవరితో పంచుకుంటారు?

## బైబిల్ కథ (కొనసాగింపు)

అంతలో యెహోవా మోషేతో ఐగుప్తీయుల మీదికిని వారి రథముల మీదికిని వారి రౌతుల మీదికిని నీళ్లు తిరిగి వచ్చునట్లు సముద్రము మీద నీ చెయ్యి చాపుమనెను. మోషే సముద్రము మీద తన చెయ్యి చాపగా ప్రొద్దు పొడిచినప్పుడు సముద్రము అధిక బలముతో తిరిగి పొర్లెను గనుక ఐగుప్తీయులు అది చూచి వెనుకకు పారిపోయిరి.

అప్పుడు యెహోవా సముద్రము మధ్యను ఐగుప్తీయులను నాశము చేసెను. నీళ్లు తిరిగి వచ్చి ఆ రథములను రౌతులను వారి వెనుక సముద్రములోనికి వచ్చిన ఫరోయొక్క సర్వసేనను కప్పివేసెను; వారిలో ఒక్కడైనను మిగిలి యుండలేదు. అయితే ఇశ్రాయేలీయులు ఆరిన నేలను సముద్రము మధ్యనున్నప్పుడు ఆ నీళ్లు వారి కుడి యెడమ ప్రక్కలను గోడవలె నుండెను.

ఆ దినమున యెహోవా ఐగుప్తీయుల చేతిలో నుండి ఇశ్రాయేలీయులను రక్షించెను. ఇశ్రాయేలీయులు చచ్చిన ఐగుప్తీయులను సముద్రతీరమున చూచిరి. యెహోవా ఐగుప్తీయులకు చేసిన గొప్ప కార్యమును ఇశ్రాయేలీయులు చూచిరి గనుక ఆ ప్రజలు యెహోవాకు భయపడి యెహోవా యందును ఆయన సేవకుడైన మోషేయందును నమ్మకముంచిరి.

## ⑧ ముగింపు ఆశీర్వాదము

దేవా, మీరు కష్ట పరిస్థితులను ఎదుర్కొన్నప్పుడు, సహాయము చేయుటకై మా ఆక్రందనలను ఆలకింపుము!

# వాగ్ధాన దేశమునకు వేగుల వారిని పంపిన మోషే (1)

## సంఖ్యా కాండము 13:25-33

### ①పునర్విమర్శ

- నేర్చుకొనిన కథలను ఏ చిన్నారులైనా చెప్తారేమో చూడండి.
- ఎవరైనా గత వారము నేర్చుకొనిన కథలను ఎవరితోనైనా పంచుకున్నారా? ఏమి జరిగిందో వారు పంచుకోనునట్లు చూడండి.
- గత వారపు పరిశుద్ధాత్మ నడిపింపుకు నీవెలా స్పందించావు?

### ②ప్రారంభించుట

ఇతరులు ఏమి చేస్తున్నారని తెలుసుకొనవలేనని మీరు ఎవరినైనా పంపినట్లైతే వారెవరు?

### ③నేపథ్యం ⟶

### ④బైబిల్ కథను చెప్పండి ⟶

### ⑤మరలా చెప్పండి

**కథ పునర్విమర్శ:** ప్రశ్నలను, తప్పు ప్రకటనలను సరిదిద్దుట ను ఉపయోగించుట ద్వారా మరలా కథను పునర్విమర్శ చేయండి.

**త్రాడు ఆట:** 15 అడుగుల పొడవులో ఉన్న ఒక త్రాడును తీసుకొని దాని రెండు చివరలను ముడి వేయండి. చిన్నరులందరూ ఆ త్రాడును పట్టుకొని ఒక వృత్తముగా నిలబదవలెను. ఒక దిశలో ఆ త్రాడును పట్టుకొని కదులుతూ ఉండండి మీరు ఆపండి అని చెప్పినప్పుడు ఆ ముడికి దగ్గరలో ఉన్న వ్యక్తి కథలోని తరువాత భాగమును చెప్పాలి. కథ అంత చెప్పబడునంత వరకు దీనిని చేస్తూ ఉండండి.

### నేపథ్యం

దేవుడు వాగ్ధానము చేసిన దేశమును ఇస్తానని ఇశ్రాయేలీయులకు వాగ్దానం చేసాడు.

వారు సమీపమునకు వచ్చినప్పుడు అక్కడ నివసించుచున్న వారిని వేగు చూచుటకు వేగులవారిని పంపించమని దేవుడు మోషేకు ఆజ్ఞాపించాడు.

### బైబిల్ కథ

వారు నలుబది దినములు ఆ దేశమును సంచరించి చూచి తిరిగి వచ్చిరి. అట్లు వారు వెళ్లి పారాను అరణ్యమందలి కాదేషులో నున్న మోషే అహ రోనులయొద్దకును ఇశ్రాయేలీయుల సర్వసమాజము నొద్దకును వచ్చి, వారికిని ఆ సర్వసమాజమునకును సమాచారము తెలియచెప్పి ఆ దేశపు పండ్లను వారికి చూపించిరి.

వారు అతనికి తెలియపరచినదేమనగా నీవు మమ్మును పంపిన దేశమునకు వెళ్లితిమి; అది పాలు తేనెలు ప్రవ హించు దేశమే; దాని పండ్లు ఇవి. అయితే ఆ దేశ ములో నివసించు జనులు బలవంతులు; వారి పట్టణములు ప్రాకారముగలవి అవి మిక్కిలి గొప్పవి; మరియు అక్కడ అమాలేకీయులను చూచితిమి.

అమాలేకీయులు దక్షిణదేశ ములో నివసించుచున్నారు; హిత్తీయులు యెబూసీయులు అమోరీయులు కొండ దేశములో నివసించుచున్నారు; కనానీయులు సముద్రమునొద్దను యొర్దాను నదీ ప్రాంతములలోను నివసించుచున్నారని చెప్పిరి.

కాలేబు మోషే యెదుట జనులను నిమ్మళ పరచి మనము నిశ్చయముగా వెళ్లుదుము; దాని స్వాధీనపరచుకొందుము; దాని జయించుటకు మన శక్తి చాలుననెను. అయితే అతనితో కూడ పోయిన ఆ మనుష్యులుఆ జనులు మనకంటె బల వంతులు; మనము వారి మీదికి పోజాలమనిరి.

(తరువాత పేజిలో కథ కొనసాగుతుంది)

## ⑥అన్వేషణ ప్రశ్నలు

- కథలోని విభిన్న వ్యక్తులు ఎవరు?
- ఈ కథను గురించి నీవు ఏమి ఇష్ట పడ్డావు?
- ప్రజలు ఎటువంటి ఎంపికలు చేసి యున్నారు? వారు తీసుకున్న ఎంపికల వలన ఏమి జరిగింది?
- ఈరోజు కథలో ప్రాముఖ్యమైన భాగమేది?
- వేగుల వారితో ఏ విధంగా మీరు ఏకీభవిస్తారు? ఏ విధంగా విభేదిస్తారు?
- నీవు ఎదుర్కొనే అతి పెద్ద సమస్యలేవి?
- దేవుడు ఎటువంటి మార్గాల్లో సహాయం చేయగలడు?

## ⑦వ్యక్తిగత స్పందన ప్రశ్నలు

- ఈరోజు మీరు నేర్చుకున్న దాని నుండి పరిశుద్ధాత్ముడు మీతో ఏమి చెప్తున్నాడని భావిస్తున్నారు?
- ఈరోజు మీరు యేసుకు ఎలా స్పందిస్తారు?

## బైబిల్ కథ (కొనసాగింపు)

మరియు వారు తాము సంచరించి చూచిన దేశమునుగూర్చి ఇశ్రాయేలీయులతో చెడ్డ సమాచారము చెప్పిమేము సంచరించి చూచిన దేశము తన నివాసులను భక్షించు దేశము; దానిలో మాకు కనబడిన జనులందరు ఉన్నత దేహులు. అక్కడ నెఫీలీయుల సంబంధులైన అనాకు వంశపు నెఫీలీయులను చూచితిమి; మా దృష్టికి మేము మిడతలవలె ఉంటిమి, వారి దృష్టికిని అట్లే ఉంటిమనిరి.

## ⑧ముగింపు ఆశీర్వాదము

దేవా. మేము మా జీవితములో అతిపెద్ద సమస్యలను ఎదుర్కొన్నప్పుడు, మీరెన్నడూ మమ్మల్ని విడువనని చేసిన వాగ్ధానమును జ్ఞాపక ముంచుకొనుటకు మాకు సహాయం చేయండి.

# వాగ్దాన దేశమునకు
# వేగుల వారిని పంపిన మోషే (౨)

## సంఖ్యా కాండము 13:25-33

①**పునర్వ్యిమర్శ**

- నేర్చుకొనిన కథలను ఏ చిన్నారులైనా చెప్తారేమో చూడండి.
- ఎవరైనా గత వారము నేర్చుకొనిన కథలను ఎవరితోనైనా పంచుకున్నారా? ఏమి జరిగిందో వారు పంచుకొనునట్లు చూడండి.
- గత వారపు పరిశుద్ధాత్మ నడిపింపుకు నీవెలా స్పందించావు?

②**ప్రారంభించుట**

మీకు తెలిసిన ఒక బలమైన మరియు అతి పెద్ద వ్యక్తి ఎవరు?

③**నేపథ్యం ⟶**

④**బైబిల్ కథను చెప్పండి ⟶**

⑤**మరలా చెప్పండి**

**కథ పునర్విమర్శ:** ప్రశ్నలను, తప్పు ప్రకటనలను సరిదిద్దుటను ఉపయోగించుట ద్వారా మరలా కథను పునర్విమర్శ చేయండి.

**ఒక పాటను సృష్టించండి:** కథను పునరావృతం చేయునట్లు ఒక పాటను వ్రాయండి. చిన్నారులకు తెలిసిన పాటను ఎంచుకోండి మరియు బైబిల్ కథను తిరిగి చెపవినట్లుగా ఆ పాటలోని పదములను మార్చండి. వారు ఒక ఒరిజినల్ పాటను లేక ఒక రాప్ పాటను వ్రాయవచ్చు.

**నేపథ్యం**

మోషే పంపిన 12 మంది వేగులు వాగ్దాన దేశామంతయు తిరిగి 40 రోజుల తరువాత వారు నివేదికను అందించారు.

**బైబిల్ కథ**

వారు నలుబది దినములు ఆ దేశమును సంచరించి చూచి తిరిగి వచ్చిరి. అట్లు వారు వెళ్లి పారాను అరణ్యమందలి కాదేషులో నున్న మోషే అహ రోనులయొద్దకును ఇశ్రాయేలీయుల సర్వసమాజము నొద్దకును వచ్చి, వారికిని ఆ సర్వ సమాజమునకును సమాచారము తెలియచెప్పి ఆ దేశపు పండ్లను వారికి చూపించిరి.

వారు అతనికి తెలియపరచినదేమనగా నీవు మమ్మును పంపిన దేశమునకు వెళ్లితిమి; అది పాలు తేనెలు ప్రవహించు దేశమే; దాని పండ్లు ఇవి. అయితే ఆ దేశములో నివసించు జనులు బలవంతులు; వారి పట్టణములు ప్రాకారము గలవి అవి మిక్కిలి గొప్పవి; మరియు అక్కడ అమాలేకీయులను చూచితిమి.

అమాలేకీయులు దక్షిణదేశ ములో నివసించుచున్నారు; హిత్తీయులు యెబూసీయులు అమోరీయులు కొండ దేశములో నివసించుచున్నారు; కనానీయులు సముద్రము నొద్దను యొర్దాను నదీప్రాంతములలోను నివసించుచున్నారని చెప్పిరి.

కాలేబు మోషే యెదుట జనులను నిమ్మళపరచి మనము నిశ్చయముగా వెళ్లుదుము; దాని స్వాధీనపరచుకొందుము; దాని జయించుటకు మన శక్తి చాలుననెను. అయితే అతనితో కూడ పోయిన ఆ మనుష్యులు ఆ జనులు మనకంటె బలవంతులు; మనము వారి మీదికి పోజాలమనిరి.

(తరువాత పేజిలో కథ కొనసాగుతుంది)

## ⑥ అన్వేషణ ప్రశ్నలు

- కథను గురించి మీరేమి ఇష్టపడుతున్నారు?
- ఈ కథలో మీకు బాగా గుర్తున్న లేదా వింతైన విషయం ఏది?
- వేగుల వారి నివేదికకు ప్రజలు ఎలా స్పందించారు?
- దేవుని అనుసరించుటలో యెహోషువా మరియు కాలేబులు ఎటువంటి సాహసం చేసి యున్నారు?
- మీ వయస్సు లేక మీ ఆలోచనలతో మీరొక్కరే విభిన్నముగా ఉండే పరిస్థితిలో మీరెప్పుడైనా ఉన్నారా? అది ఎలా ఉంటుంది?
- ఈరోజు మీరు దేవుని గురించి ఏమి నేర్చుకున్నారు?
- ఈరోజు మీరు వినిన ఆశక్తికరమైన విషయమేది?

## ⑦ వ్యక్తిగత స్పందన ప్రశ్నలు

- ఈరోజు కథ కారణముగా మిమ్మల్ని విభిన్నముగా చూడాలని దేవుదెంతగా ఆశించి యున్నాడు?
- ఈ వారము మీరు ఈ కథను ఎవరితో పంచుకొనగలరు?

## బైబిల్ కథ (కొనసాగింపు)

మరియు వారు తాము సంచరించి చూచిన దేశమునుగూర్చి ఇశ్రాయేలీయులతో చెడ్డ సమాచారము చెప్పిమేము సంచరించి చూచిన దేశము తన నివాసులను భక్షించు దేశము; దానిలో మాకు కనబడిన జనులందరు ఉన్నత దేహులు. అక్కడ నెఫీలీయుల సంబంధులైన అనాకు వంశపు నెఫీలీయులను చూచితిమి; మా దృష్టికి మేము మిడతలవలె ఉంటిమి, వారి దృష్టికిని అట్లే ఉంటిమనిరి.

## ⑧ ముగింపు ఆశీర్వాదము

దేవా, "దేనినిగూర్చియు చింతపడకుడి గాని ప్రతి విషయములోను ప్రార్థన విజ్ఞాపనములచేత కృతజ్ఞతాపూర్వకముగా మీ విన్నపములు దేవునికి తెలియజేయుడి (ఫిలిప్పి 4:6)". అను వాక్యమును జ్ఞాపకము చేసుకొనుటకు సహాయం చేయండి.

# యెహొషువ: యెరికో గోడలు కూల్చబడుట (1)

## యెహొషువ 6:8-16, 20

### ① పునర్విమర్శ

- నేర్చుకొనిన కథలను ఏ చిన్నారులైనా చెప్తారేమో చూడండి.
- ఎవరైనా గత వారము నేర్చుకొనిన కథలను ఎవరితోనైనా పంచుకున్నారా? ఏమి జరిగిందో వారు పంచుకొనునట్లు చూడండి.
- గత వారపు పరిశుద్ధాత్మ నడిపింపుకు నీవెలా స్పందించావు?

### ② ప్రారంభించుట

మీకు తెలిసిన బలమైన మరియు అతి పెద్ద వ్యక్తి ఎవరు?

### ③ నేపధ్యం ⟶

### ④ బైబిల్ కథను చెప్పండి ⟶

### ⑤ మరలా చెప్పండి

**కథ పునర్విమర్శ:** ప్రశ్నలను, తప్పు ప్రకటనలను సరిదిద్దుటను ఉపయోగించుట ద్వారా మరలా కథను పునర్విమర్శ చేయండి.

**నటించండి:** చిన్నారులలో ప్రతి ఒక్కరికీ విభిన్న పాత్రలు పోషించే బాధ్యతను అప్పగించండి. వాస్తవానికి కథను నటించే ముందు వారు ప్రాక్టీస్ చేయనివ్వండి. కథ చెప్పే వ్యక్తి కావాలనుకునే ఒకటి లేదా ఇద్దరు పిల్లలు ఉన్నారా అని చూడండి, ఇతర పిల్లలు దీనిని ప్రదర్శిస్తారు.

### నేపధ్యం

ఇప్పుడు యెహొషువా ఇశ్రాయేలీయులను నడిపిస్తున్నాడు మరియు వారు వాగ్ధాన దేశమునకు చేరుదురని దేవుడు వాగ్దానం చేసి యున్నాడు.

ప్రజలు ఎర్ర సముద్రమును దాటుటకు ఆరిన నేలను నడచినట్లుగా యోర్దాను నదిని కూడా అద్భుతముగా దాటి యున్నారు.

మీరు నిబంధన మందసమును గురించి వినబోతున్నారు. ఇది నోవహు నిర్మించిన ఓడ లాంటిది. ఇది ప్రజలు అనుసరించుటకు గాను దేవుడు వ్రాసిన ప్రత్యేకమైన పలకయై యున్నది.

### బైబిల్ కథ

యెహొషువ ప్రజల కాజ్ఞాపించిన తరువాత ఏడుగురు యాజకులు పొట్టేలుకొమ్ము బూరలను ఏడు యెహోవా సన్నిధిని పట్టుకొని సాగుచు, ఆ బూరలను ఊదుచుండగా యెహోవా నిబంధన మందసమును వారివెంట నడిచెను.

యోధులు బూరల నూదుచున్న యాజకులకు ముందుగా నడిచిరి, దండు వెనుకటి భాగము మందసము వెంబడి వచ్చెను, యాజకులు వెళ్లుచు బూరలను ఊదుచుండిరి. మరియు యెహొషువ మీరు కేకలు వేయుడని నేను మీతో చెప్పు దినమువరకు మీరు కేకలువేయవద్దు.

మీ కంఠధ్వని వినబడనీయవద్దు, మీ నోటనుండి యే ధ్వనియు రావలదు, నేను చెప్పునప్పుడే మీరు కేకలు వేయవలెనని జనులకు ఆజ్ఞ ఇచ్చెను.

(తరువాత పేజిలో కథ కొనసాగుతుంది)

2016 Kids Around the World

## ⑥అన్వేషణ ప్రశ్నలు

- ఈ కథలో విభిన్న వ్యక్తులు మరియు సమూహములు ఎవరు?
- దేవుడు ఈ కథలో ఏ వ్యక్తులను గురించి బోధిస్తున్నాడు లేక చూపిస్తున్నాడు?
- ఈ కథ చెప్పబడుతుండగా మీరేమి ఉహించుకుంటున్నారు? అది మీకెలాంటి భావనను కలిగించింది?
- ఈరోజు కథలో మీ ఏది ఆశ్చర్యమును కలిగించి యున్నది?
- దేవుని దృష్టిలో నిజముగా మూర్ఖమైనది ఏది?
- ఈరోజు మీరు దేవుని గురించి ఏమి నేర్చుకున్నారు?

## ⑦వ్యక్తిగత స్పందన ప్రశ్నలు

- ఈరోజు కథ ద్వారా దేవుడు మిమ్మును ఎలా విభిన్నముగా జీవించాలని ఆశిస్తున్నాడు?
- ఈరోజు మీరు దేవునికి ఎలా స్పందిస్తున్నారు?

## బైబిల్ కథ (కొనసాగింపు)

అట్లు యెహోవా మందసము ఆ పట్టణమును చుట్టుకొని యొకమారు దానిచుట్టు తిరిగిన తరువాత వారు పాళెములో చొచ్చి రాత్రి పాళెములో గడిపిరి. ఉదయమున యెహోషువ లేవగా యాజకులు యెహోవా మందసమును ఎత్తికొని మోసిరి.

ఏడుగురు యాజకులు పొట్టేలుకొమ్ము బూరలను ఏడు పట్టుకొని, నిలువక యెహోవా మందసమునకు ముందుగా నడుచుచు బూరలు ఊదుచు వచ్చిరి, యోధులు వారికి ముందుగా నడిచిరి, దండు వెనుకటి భాగము యెహోవా మందసము వెంబడివచ్చెను, యాజకులు వెళ్లుచు బూరలు ఊదుచు వచ్చిరి.

అట్లు రెండవదినమున వారొకమారు పట్టణము చుట్టు తిరిగి పాళెమునకు మరల వచ్చిరి. ఆరుదినములు వారు ఆలాగు చేయుచువచ్చిరి. ఏడవ దినమున వారు ఉదయమున చీకటితోనే లేచి యేడుమారులు ఆ ప్రకారముగానే పట్టణ ముచుట్టు తిరిగిరి; ఆ దినమున మాత్రమే వారు ఏడు మారులు పట్టణముచుట్టు తిరిగిరి. ఏడవమారు యాజకులు బూరలు ఊదగా యెహోషువ జనులకు ఈలాగు ఆజ్ఞ ఇచ్చెనుకేకలువేయుడి, యెహోవా ఈ పట్టణమును మీకు అప్పగించుచున్నాడు.

యాజకులు బూరలు ఊదగా ప్రజలు కేకలు వేసిరి. ఆ బూరల ధ్వని వినినప్పుడు ప్రజలు ఆర్భాటముగా కేకలు వేయగా ప్రాకారము కూలెను; ప్రజలందరు తమ యెదుటికి చక్కగా పట్టణ ప్రాకారము ఎక్కి పట్టణమును పట్టుకొనిరి.

## ⑧ముగింపు ఆశీర్వాదము

దేవా, మీ యందు ఎల్లప్పుడూ నమ్మిక యుంచగలము మరియు మీ జవాబు కొరకు వేచియున్నాము. ప్రభువా, మేము మీ కొరకు కనిపెట్టుకొని యుండగా మాకు సహనమును అనుగ్రహించి ఆశీర్వదించండి.

# యెహోషువ: యెరికో గోడలు కూల్చబడుట (౨)

## యెహోషువ 6:8-16, 20

### ①పునర్విమర్శ

- నేర్చుకొనిన కథలను ఏ చిన్నారులైనా చెప్తారేమో చూడండి.
- ఎవరైనా గత వారము నేర్చుకొనిన కథలను ఎవరితోనైనా పంచుకున్నారా? ఏమి జరిగిందో వారు పంచుకొనునట్లు చూడండి.
- గత వారపు పరిశుద్ధాత్మ నడిపింపుకు నీవెలా స్పందించావు?

### ②ప్రారంభించుట

మీరు ఎంతో కష్టమైనా పని అనుకున్నప్పుడు దానిని చాల సులభముగా చేసిన సంఘటన ఏదైనా మీరు చెప్పగలరా?

### ③నేపథ్యం ⟶

### ④బైబిల్ కథను చెప్పండి ⟶

### ⑤మరలా చెప్పండి

**కథ పునర్విమర్శ:** ప్రశ్నలను, తప్పు ప్రకటనలను సరిదిద్దుటను ఉపయోగించుట ద్వారా మరలా కథను పునర్విమర్శ చేయండి.

**50 వరకు లెక్కించండి –** నెమ్మదిగా 50 వరకు లెక్కించండి మరియు మీరు 50 చేరక ముందు పిల్లలు కథను తిరిగి చెప్పునట్లు చూడండి.

### నేపథ్యం

యెహోషువా యెరికోను సమీపించుచుండగా, అతడు ప్రభువు యొక్క సైన్యాధిపతిని కలుసుకున్నాడు. ఆయనను ఆరాధించుటకు యెహోషువా సాగిలపడగా ఆ స్థలము పరిశుద్ధ ప్రదేశము కనుక చెప్పులు విడువమని ఆదేశించ బడ్డాడు.

అప్పుడు చుట్టూ గొప్ప ప్రహరీ గోడలున్నా ఆ గొప్ప పట్టణమును ఎలా జయించాలో తెలుసుకొనుటకు అతనికి సూచనలు ఇవ్వబడ్డాయి.

### బైబిల్ కథ

యెహోషువ ప్రజల కాజ్ఞాపించిన తరువాత ఏడుగురు యాజకులు పొట్టేలుకొమ్ము బూరలను ఏడు యెహోవా సన్నిధిని పట్టుకొని సాగుచు, ఆ బూరలను ఊదుచుండగా యెహోవా నిబంధన మందసమును వారివెంట నడిచెను.

యోధులు బూరల నూదుచున్న యాజకులకు ముందుగా నడిచిరి, దండు వెనుకటి భాగము మందసము వెంబడి వచ్చెను, యాజకులు వెళ్లుచు బూరలను ఊదుచుండిరి. మరియు యెహోషువ మీరు కేకలు వేయుడని నేను మీతో చెప్పు దినమువరకు మీరు కేకలువేయవద్దు.

మీ కంఠధ్వని వినబడనీయవద్దు, మీ నోటనుండి యే ధ్వనియు రావలదు, నేను చెప్పునప్పుడే మీరు కేకలు వేయవలెనని జనులకు ఆజ్ఞ ఇచ్చెను.

(తరువాత పేజిలో కథ కొనసాగుతుంది)

## ⑥అన్వేషణ ప్రశ్నలు

- ఈరోజు కథలో మీరేమి ఇష్టపడ్డారు?
- ఈ కథ నుండి దేవునితో యెహోషువా సంబంధమును గురించి ఏమి నేర్చుకున్నారు?
- ప్రజలు ఎటువంటి ఎంపికలు చేసియున్నారు? వారింకా ఏమి చేయగలరు? వారు తీసుకున్న నిర్ణయాల ద్వారా ఏమి జరిగింది?
- ఈ కథలో యెహోషువా హృదయములో మరియు మనస్సులో ఏమి జరుగుతుంది? ఇశ్రాయేలీయులా? యెరికో లో నివసించే ప్రజలా? ఆ రోజులలో మీరు ఆ గోడల చుట్టూ తిరుగుతున్నట్లైతే మీరెలా భావించేవారు?
- ఈ కథ మీకు ఎలాంటి సవాలు నిచ్చింది లేక ఎలా ప్రోత్సహించింది? చాల కష్టమైనా దానిని చేయమని దేవుడు చెప్తున్నాడని నీవనుకుంటున్నావా?
- కార్యములు జరిగించుటకు దేవుడు ఉపయోగించే మార్గములను గురించి ఈ కథ ఏమి చెప్తుంది?

## ⑦వ్యక్తిగత స్పందన ప్రశ్నలు

- ఈరోజు మీరు నేర్చుకొనిన దాని నుండి దేవుడు మిమ్మును ఏమి చేయమని చెప్తున్నాడని భావిస్తున్నారు?
- దేవుడు తన కథలో మీరెటువంటి పాత్ర పోషించాలని దేవుడు ఆశిస్తున్నాడు?

## బైబిల్ కథ (కొనసాగింపు)

అట్లు యెహోవా మందసము ఆ పట్టణమును చుట్టుకొని యొకమారు దానిచుట్టు తిరిగిన తరువాత వారు పాళెములో చొచ్చి రాత్రి పాళెములో గడిపిరి. ఉదయమున యెహోషువ లేవగా యాజకులు యెహోవా మందసమును ఎత్తికొని మోసిరి.

ఏడుగురు యాజకులు పొట్టేలు కొమ్ము బూరలను ఏడు పట్టుకొని, నిలువక యెహోవా మందసమునకు ముందుగా నడుచుచు బూరలు ఊదుచు వచ్చిరి, యోధులు వారికి ముందుగా నడిచిరి, దండు వెనుకటి భాగము యెహోవా మందసము వెంబడివచ్చెను, యాజకులు వెళ్లుచు బూరలు ఊదుచు వచ్చిరి.

అట్లు రెండవదినమున వారొకమారు పట్టణము చుట్టు తిరిగి పాళెమునకు మరల వచ్చిరి. ఆరుదినములు వారు ఆలాగు చేయుచువచ్చిరి. ఏడవ దినమున వారు ఉదయమున చీకటితోనే లేచి యేడుమారులు ఆ ప్రకారముగానే పట్టణ ముచుట్టు తిరిగిరి; ఆ దినమున మాత్రమే వారు ఏడు మారులు పట్టణముచుట్టు తిరిగిరి. ఏడవమారు యాజకులు బూరలు ఊదగా యెహోషువ జనులకు ఈలాగు ఆజ్ఞ ఇచ్చెనుకేకలువేయుడి, యెహోవా ఈ పట్టణమును మీకు అప్పగించుచున్నాడు.

యాజకులు బూరలు ఊదగా ప్రజలు కేకలు వేసిరి. ఆ బూరల ధ్వని వినినప్పుడు ప్రజలు ఆర్భాటముగా కేకలు వేయగా ప్రాకారము కూలెను; ప్రజలందరు తమ యెదుటికి చక్కగా పట్టణ ప్రాకారము ఎక్కి పట్టణమును పట్టుకొనిరి.

## ⑧ముగింపు ఆశీర్వాదము

మా దేవా, మీరు బలమైనవారు, మీ శక్తిని మీరు అనేక విధాలుగా బయలు పరచుచున్నారు! మీ పనిలో నిమగ్నమగునట్లు మీ బలముతో మమ్మల్ని నింపండి.

2016 Kids Around the World

# ఎలిషా : నయమాను స్వస్థపరచబడుట (1)

## 2 రాజులు 5:9–15

### ①పునర్విమర్శ

- నేర్చుకొనిన కథలను ఏ చిన్నారులైనా చెప్తారేమో చూడండి.
- ఎవరైనా గత వారము నేర్చుకొనిన కథలను ఎవరితోనైనా పంచుకున్నారా? ఏమి జరిగిందో వారు పంచుకొనునట్లు చూడండి.
- గత వారపు పరిశుద్ధాత్మ నడిపింపుకు నీవెలా స్పందించావు?

### ②ప్రారంభించుట

మీరు నిజముగా రోగిగా ఉన్న సందర్భమును వివరించండి.

### ③నేపథ్యం ⟶

### ④బైబిల్ కథను చెప్పండి ⟶

### ⑤మరలా చెప్పండి

**కథ పునర్విమర్శ:** ప్రశ్నలను, తప్పు ప్రకటనలను సరిదిద్దుటను ఉపయోగించుట ద్వారా మరలా కథను పునర్విమర్శ చేయండి.

**చేతి కదలికలు –** బైబిల్ కథను మరల చదివి బృందపు సభ్యులు కథలోని ప్రతి భాగమును జ్ఞాపక ముంచుకొనునట్లు విభిన్న చేతి కదలికను తెలియజేయవలెను. కథ యంతయు తిరిగి చెప్పా బడేంత వరకు మరి కొన్ని చేతి కదలికలను కలపండి.

### నేపథ్యం

నయమాను సైన్యాధిపతులలో ఒకరు. నయమాను ఒక కుష్టరోగి.

ఒక యూదా దేశపు చిన్నది అతని స్వస్థత కొరకు ఎలిషా వద్దకు వెళ్ళమని చెప్పి యున్నది.

### బైబిల్ కథ

నయమాను గుఱ్ఱములతోను, రథములతోను వచ్చి ఎలీషా యింటి ద్వారము ముందర నిలిచియుండగా ఎలీషా – నీవు యొర్దాను నదికి పోయి యేడు మారులు స్నానము చేయుము, నీ ఒళ్ళు మరల బాగై నీవు శుద్ధుడవగుదువని అతనికి చెప్పుటకు ఒక దూతను పంపెను (2 రాజులు 5:9–10)

అందుకు నయమాను కోపము తెచ్చుకొని తిరిగి పోయి యిట్లనెను అతడు నా యొద్దకు వచ్చి నిలిచి,తన దేవుడైన యెహోవా నామమును బట్టి తన చెయ్యి రోగముగా ఉన్న స్థలముమీద ఆడించి కుష్ఠరోగమును మాన్పునని నేననుకొంటిని.

దమస్కు నదులైన అబానాయును ఫర్పరును ఇశ్రాయేలు దేశములోని నదులన్నిటికంటె శ్రేష్ఠమైనవి కావా? వాటిలో స్నానముచేసి శుద్ధి నొందలేనా అని అనుకొని రౌద్రుడై తిరిగి వెళ్లిపోయెను.

(తరువాత పేజీలో కథ కొనసాగింపు)

## ⑥ అన్వేషణ ప్రశ్నలు

- మీరు ఈ కథలో ఏమి ఇష్టపడ్డారు?
- ఈ కథలో ఉన్న విభిన్న వ్యక్తులు ఎవరు?
- ఈ కథలో దేవుడెలా స్పందించాడు? ఇది మీకు ఏమి చూపిస్తుంది?
- నయమాను వలె మీరెలా ఆలోచిస్తారు? మీరు నయమాను అయితే, ఏమి చేస్తారు?
- నిజముగా రొగులైన వారిలో మీకు తెలిసిన వారెవరైనా ఉన్నారా? అది మీకెలాంటి భావనను కలిగిస్తుంది?
- దేవుడు వారికీ ఎలా సహాయం చేయగలడు? దేవుడు వారికి ఏమి చేయాలనుకుంటున్నాడు?
- దేవుడెలా పనిచేస్తున్నడనే విషయంలో ఈరోజు మీరేమి నేర్చుకున్నారు?

## ⑦ వ్యక్తిగత స్పందన ప్రశ్నలు

- ఈరోజు కథవలన మీరు ఆయనను ఎలా ప్రేమిస్తారు మరియు సేవిస్తారనే విషయములో ఎలాంటి తేడా మీరు చేయగలరు?
- ఆయన కథలో మీరు ఒక భాగమై యుండుటకు మీరెలా ఆలోచించగలరు?

## బైబిల్ కథ (కొనసాగింపు)

అయితే అతని దాసులలో ఒకడు వచ్చి నాయనా, ఆ ప్రవక్త యేదైన నొక గొప్ప కార్యము చేయుమని నియమించినయెడల నీవు చేయ కుందువా? అయితే స్నానముచేసి శుద్ధుడవు కమ్మను మాట దానికంటె మేలు కాదా అని చెప్పినప్పుడు అతడు పోయి దైవజనుడు చెప్పినట్లు యొర్దాను నదిలో ఏడు మారులు మునుగగా అతని దేహము పసిపిల్ల దేహమువలెనై అతడు శుద్ధుడాయెను.

అప్పుడతడు తన పరివారముతో కూడ దైవజనుని దగ్గరకు తిరిగి వచ్చి అతని ముందర నిలిచిచిత్త గించుము; ఇశ్రాయేలులో నున్న దేవుడు తప్ప లోక మంతటియందును మరియొక దేవుడు లేడని నేను ఎరుగుదును; ఇప్పుడు నీవు నీ దాసుడనైన నా యొద్ద బహుమానము తీసికొనవలసినదని అతనితో చెప్పెను.

## ⑧ ముగింపు ఆశీర్వాదము

దేవుని ఎదుట తగ్గించుకుంటే ఆయన మనలను హెచ్చిస్తాడని జ్ఞాపకముంచుకొనుటకు సహాయం చేయండి. ప్రభువా మీలో గొప్ప విశ్వాసమును కలిగి యుండుటకు మాలో ప్రతి ఒక్కరినీ ఆశీర్వదించండి.

# ఎలీషా : నయమాను స్వస్థపరచబడుట (౽)

## 2 రాజులు 5:9-15

### ①పునర్విమర్శ

- నేర్చుకొనిన కథలను ఏ చిన్నారులైనా చెప్తారేమో చూడండి.
- ఎవరైనా గత వారము నేర్చుకొనిన కథలను ఎవరితోనైనా పంచుకున్నారా? ఏమి జరిగిందో వారు పంచుకొనునట్లు చూడండి.
- గత వారపు పరిశుద్ధాత్మ నడిపింపుకు నీవెలా స్పందించావు?

### ②ప్రారంభించుట

ఎవరైనా మిమ్మల్ని ఏదైనా చేయమని అడిగిన ఒక వింతైన విషయం ఏమిటి?

### ③నేపథ్యం ⟶

### ④బైబిల్ కథను చెప్పండి ⟶

### ⑤మరలా చెప్పండి

**కథ పునర్విమర్శ:** ప్రశ్నలను, తప్పు ప్రకటనలను సరిదిద్దుటను ఉపయోగించుట ద్వారా మరలా కథను పునర్విమర్శ చేయండి.

**హాస్యపు పట్టీ –** ప్రతి చిన్నరికీ ఒక పేపరు షీట్ ఇవ్వండి. వారు దానిని సగముగా మడత పెట్టనివ్వండి, తరువాత, దానిని మరలా సగానికి మడత పెట్టండి మరియు మూడవ సారి కుడా అలాగే చేయండి. మీరు పేపరును తెరచినపుడు ఆ కాగితములో 8 బాక్సులు ఉండవలెను. బైబిల్ కథలోని ప్రతి సన్నివేశము లేక క్రియను ప్రతి చిన్నారి ప్రతి బాక్సులో ఒక సాధారణ చిత్రము గీయాలి లేక ఒక వస్తువును ఉంచాలి. ఈ హాస్యపు పట్టీలను ఉపయోగించి చిన్నారులు కథను తిరిగి చెప్పునట్లు చూడండి.

### నేపథ్యం

యూదులు తమది కాని దేశములో జీవిస్తున్నారు. వారు అర్మేయన్లకు సేవకులుగా మారి యున్నారు.

ఆ సైన్యధిపతిలో ఒకరు కుష్ఠరోగముతో బాధపడుతున్నాడు. ఒక సేవకురలైన చిన్నది అతనికి ప్రవక్తయైన ఎలిషా గురించి చెప్పియున్నది.

### బైబిల్ కథ

నయమాను గుఱ్ఱములతోను రథముతోను వచ్చి ఎలీషా యింటి ద్వారము ముందర నిలిచియుండగా ఎలీషానీవు యొర్దానునదికి పోయి యేడు మారులు స్నానము చేయుము, నీ ఒళ్లు మరల బాగై నీవు శుద్ధుడవగుదువని అతనితో చెప్పుటకు ఒక దూతను పంపెను.

అందుకు నయమాను కోపము తెచ్చుకొని తిరిగి పోయి యిట్లనెను అతడు నా యొద్దకు వచ్చి నిలిచి, తన దేవుడైన యెహోవా నామమును బట్టి తన చెయ్యి రోగముగా ఉన్న స్థలముమీద ఆడించి కుష్ఠరోగమును మాన్పునని నేననుకొంటిని.

దమస్కు నదులైన అబానాయును ఫర్పరును ఇశ్రాయేలు దేశములోని నదులన్నిటికంటె శ్రేష్ఠమైనవి కావా? వాటిలో స్నానముచేసి శుద్ధి నొందలేనా అని అనుకొని రౌద్రుడై తిరిగి వెళ్లిపోయెను.

(తరువాత పేజీలో కథ కొనసాగింపు)

## ⑥ అన్వేషణ ప్రశ్నలు

- మీరు ఈ కథలో ఏమి ఇష్టపడ్డారు?
- దేవుడు ఈ కథను బైబిల్‌లో ఎందుకు పెట్టాడని మీరు అనుకుంటున్నారు?
- ప్రజలు ఎటువంటి ఎంపికలు చేసియున్నారు? వారు ఇంకా ఏమి చేయగలరు? వారు తీసుకున్న నిర్ణయాల ద్వారా ఏమి జరిగింది?
- గత కథలు మీకు జ్ఞాపకం వచ్చునట్లు మీరేదైనా విన్నారా?
- ఈ కథలో నయమాను హృదయం మరియు మనస్సులో ఏమి ఏమి జరుగుతుంది?
- నయమాను వలె మీరు మీ జీవితములో ఎక్కడైనా దేవునికి విధేయత చూపించవలసిన పరిస్థితి వచ్చియున్నదా ?
- దేవుడు చేసిన గొప్ప కార్యములకు మీరెప్పుడైనా దేవునికి కృతజ్ఞతలు తెలిపారా?

## ⑦ వ్యక్తిగత స్పందన ప్రశ్నలు

- ఈ కథ ద్వారా దేవుని అనుసరించే వాడుగా మీరేమి నేర్చు కున్నారు? ఈ వారము మీరు విధేయత చూపవలసినదేదైనా ఉన్నదా?
- ఈ వారము మీరు ఈ కథను ఎవరితో పంచుకుంటారు?

## బైబిల్ కథ (కొనసాగింపు)

అయితే అతని దాసులలో ఒకడు వచ్చి నాయనా, ఆ ప్రవక్తయేదైన నొక గొప్ప కార్యము చేయుమని నియమించిన యెడల నీవు చేయ కుందువా? అయితే స్నానముచేసి శుద్ధుడవు కమ్మను మాట దానికంటె మేలుకాదా అని చెప్పినప్పుడు అతడు పోయి దైవజనుడు చెప్పినట్లు యొర్దాను నదిలో ఏడు మారులు మునుగగా అతని దేహము పసిపిల్ల దేహమువలెనై అతడు శుద్ధుడాయెను.

అప్పుడతడు తన పరివారముతో కూడ దైవజనునిదగ్గరకు తిరిగివచ్చి అతని ముందర నిలిచిచిత్త గించుము; ఇశ్రాయేలులో నున్న దేవుడు తప్ప లోకమంతటియందును మరియొక దేవుడు లేడని నేను ఎరుగుదును; ఇప్పుడు నీవు నీ దాసుడనైన నా యొద్ద బహు మానము తీసికొనవలసినదని అతనితో చెప్పెను.

## ⑧ ముగింపు ఆశీర్వాదము

దేవా, మీరు సమస్తమును చేయగల సమర్థులని మీకు విధేయత చూపుటకు నాకు సహాయం చేయండి!

2016 Kids Around the World

# యెషయాకు దేవుని దర్శనం (1)

## యెషయా 6:1-8

### ①పునర్వ్యిమర్శ

- నేర్చుకొనిన కథలను ఏ చిన్నారులైనా చెప్తారేమో చూడండి.
- ఎవరైనా గత వారము నేర్చుకొనిన కథలను ఎవరితోనైనా పంచుకున్నారా? ఏమి జరిగిందో వారు పంచుకొనునట్లు చూడండి.
- గత వారపు పరిశుద్ధాత్మ నడిపింపుకు నీవెలా స్పందించావు?

### ②ప్రారంభించుట

పరలోకము ఎలా ఉంటుందని మీరనుకుంటున్నారు? అది దేవుని సన్నిధిలో ఉన్నట్లు ఉంటుందని నీవనుకుంటున్నావా?

### ③నేపథ్యం ➞

### ④బైబిల్ కథను చెప్పండి ➞

### ⑤మరలా చెప్పండి

**కథ పునర్విమర్శ:** ప్రశ్నలను, తప్పు ప్రకటనలను సరిదిద్దుటను ఉపయోగించుట ద్వారా మరలా కథను పునర్విమర్శ చేయండి.

**త్రాడు ఆట:** 15 అడుగుల పొడవులో ఉన్న ఒక త్రాడును తీసుకొని దాని రెండు చివరలను ముడి వేయండి. చిన్నరులందరూ ఆ త్రాడును పట్టుకొని ఒక వృత్తముగా నిలబడవలెను. ఒక దిశలో ఆ త్రాడును పట్టుకొని కదులుతూ ఉండండి మీరు ఆపండి అని చెప్పినప్పుడు ఆ ముడికి దగ్గరలో ఉన్న వ్యక్తి కథలోని తరువాత భాగమును చెప్పాలి. కథ అంత చెప్పబడునంత వరకు దీనిని చేస్తూ ఉండండి.

### నేపథ్యం

ప్రవక్త అనువాడు దేవుడు అతని ద్వారా మాట్లాడునట్లు పిలువబడినవాడు, లేక ప్రత్యేకముగా ఎన్నుకొనబడినవాడు.

అనేకసార్లు వారు ప్రజలను సరిచేయుటకు మాట్లాతారు తద్వారా వారు దేవునికి సమీపముగా వస్తారు. ఆ ప్రవక్తలలో ఒకరు యెషయా.

### బైబిల్ కథ

రాజైన ఉజ్జియా మృతినొందిన సంవత్సరమున అత్యున్నతమైన సింహాసన మందు ప్రభువు ఆసీనుడైయుండగా నేను చూచితిని; ఆయన చొక్కాయి అంచులు దేవాలయమును నిండుకొనెను.

ఆయనకు పైగా సెరాపులు నిలిచియుండిరి; ఒక్కొక్కరికి ఆరేసి రెక్కలుండెను. ప్రతివాడు రెండు రెక్కలతో తన ముఖమును రెంటితో తన కాళ్లను కప్పుకొనుచు రెంటితో ఎగురు చుండెను.

వారు సైన్యముల కధిపతియగు యెహోవా, పరిశుద్ధుడు
పరిశుద్ధుడు పరిశుద్ధుడు; సర్వలోకము ఆయన మహిమతో
నిండియున్నది అని గొప్ప స్వరముతో గాన ప్రతిగానములు
చేయుచుండిరి.

వారి కంఠస్వరమువలన గడప కమ్ముల పునాదులు కదలుచు మందిరము ధూమము చేత నిండగా నేను అయ్యో, నేను అపవిత్రమైన పెదవులు గలవాడను; అపవిత్రమైన పెదవులుగల జనుల మధ్యను నివసించువాడను; నేను నశించితిని; రాజును సైన్యములకధిపతియునగు యెహోవాను నేను కన్నులార చూచితిననుకొంటిని.

అప్పుడు ఆ సెరాపులలో నొకడు తాను బలిపీఠముమీదనుండి కారుతో తీసిన నిప్పును చేత పట్టుకొని నాయొద్దకు ఎగిరి వచ్చి నా నోటికి దాని తగిలించి ఇది నీ పెదవులకు తగిలెను గనుక

(తరువాత పేజీలో ఈ కథ కొనసాగుతుంది)

## ⑥ అన్వేషణ ప్రశ్నలు

- ఈ కథ చెప్పబడినప్పుడు మీరేమి ఉహించుకున్నారు?
- ఈ కథ ద్వార దేవునితో యెషయా యొక్క సంబంధమును గురించి మీరేమి నేర్చుకున్నారు?
- ఈరోజు మీరు దేవునిని గురించి ఏమి తెలుసుకున్నారు?
- కథ వినిన తరువాత అది ఎలా మారింది మరియు నిన్ను నీవు ఏ దృష్టితో చుసియున్నావు?
- ఈ కథ ద్వారా దేవునిని అనుసరించుటను గూర్చి మీరేమి నేర్చుకున్నారు?
- ఈరోజు దేవుడు మీ వద్దకు వచ్చినట్లయితే, ఆయన మీకు ఏమి చెప్పి యున్నాడని మీరు అనుకుంటున్నారు? మీరెలా స్పందించియున్నారు?

## ⑦ వ్యక్తిగత స్పందన ప్రశ్నలు

- ఈరోజు మీరు నేర్చుకున్న దాని నుండి పరిశుద్ధాత్ముడు మీకేమి చెప్పియున్నాడని మీరనుకొనుచున్నారు?
- దేవుని కథలో మీ పాత్రను గురించి మీరేమి ఆలోచిస్తున్నారు?

## బైబిల్ కథ (కొనసాగింపు)

నీ పాపమునకు ప్రాయశ్చిత్తమాయెను, నీ దోషము తొలగి పోయెను అనెను.

అప్పుడు నేను ఎవని పంపెదను? మా నిమిత్తము ఎవడు పోవునని ప్రభువు సెలవియ్యగా వింటిని. అంతట నేను చిత్తగించుము నేనున్నాను నన్ను పంపు మనగా!"

## ⑧ ముగింపు ఆశీర్వాదము

ప్రభువు పరిశుద్ధుడు, పరిశుద్ధుడు, పరిశుద్ధుడు, సర్వ శక్తిమంతుడు. సమస్త భూమి ఆయన మహిమతో నిండి యున్నది! మిమ్మల్ని ఆరాధించే హృదయముతో మమ్మల్ని ఆశీర్వదించండి.

KIDStory

# యెషయాకు దేవుని దర్శనం (౨)

## యెషయా 6:1-8

### ①పునర్వ్యిమర్శ

- నేర్చుకొనిన కథలను ఏ చిన్నారులైనా చెప్తారేమో చూడండి.
- ఎవరైనా గత వారము నేర్చుకొనిన కథలను ఎవరితోనైనా పంచుకున్నారా? ఏమి జరిగిందో వారు పంచుకొనునట్లు చూడండి.
- గత వారపు పరిశుద్ధాత్మ నడిపింపుకు నీవెలా స్పందించావు?

### ②ప్రారంభించుట

మీరెప్పుడైనా ప్రత్యేకమైన పని చేయమని చెప్పబడి యున్నారా? అలా అయితే అది ఏమిటి? మీరెలా భావించారు?

### ③నేపథ్యం ⟶

### ④బైబిల్ కథను చెప్పండి ⟶

### ⑤మరలా చెప్పండి

**కథ పునర్వ్యిమర్శ:** ప్రశ్నలను, తప్పు ప్రకటనలను సరిదిద్దుటను ఉపయోగించుట ద్వారా మరలా కథను పునర్వ్యిమర్శ చేయండి.

**త్రాడు ఆట:** 15 అడుగుల పొడవులో ఉన్న ఒక త్రాడును తీసుకొని దాని రెండు చివరలను ముడి వేయండి. చిన్నరులందరూ ఆ త్రాడును పట్టుకొని ఒక వృత్తముగా నిలబడవలెను. ఒక దిశలో ఆ త్రాడును పట్టుకొని కదులుతూ ఉండండి మీరు ఆపండి అని చెప్పినప్పుడు ఆ ముడికి దగ్గరలో ఉన్న వ్యక్తి కథలోని తరువాత భాగమును చెప్పాలి. కథ అంత చెప్పబడునంత వరకు దీనిని చేస్తూ ఉండండి.

### నేపథ్యం

ప్రవక్తయైన యెషయా దేవుని ద్వారా ప్రత్యేకముగా ఎన్నుకొనబడిన వాడు మరియు పిలువబడినవాడు మరియు అతడు దేవుని మందిరమునకు తేబడిన వాడు.

పరలోక దూతలు దేవునిని ఆరాధించుచుండుట ఆయన చుసియున్నాడు మరియు ప్రభువు అతనితో మాట్లాడుతున్నాడు.

### బైబిల్ కథ

రాజైన ఉజ్జియా మృతినొందిన సంవత్సరమున అత్యున్నతమైన సింహాసనమందు ప్రభువు ఆసీనుడైయుండగా నేను చూచితిని; ఆయన చొక్కాయి అంచులు దేవాలయమును నిండుకొనెను.

ఆయనకు పైగా సెరాపులు నిలిచియుండిరి; ఒక్కొక్కరికి ఆరేసి రెక్క లుండెను. ప్రతివాడు రెండు రెక్కలతో తన ముఖ మును రెంటితో తన కాళ్లను కప్పుకొనుచు రెంటితో ఎగురు చుండెను.

వారు సైన్యముల కధిపతియగు యెహోవా, పరిశుద్ధుడు పరిశుద్ధుడు పరిశుద్ధుడు; సర్వలోకము ఆయన మహిమతో నిండియున్నది అని గొప్ప స్వరముతో గాన ప్రతిగానములు చేయుచుండిరి.

వారి కంఠస్వరమువలన గడప కమ్ముల పునాదులు కదలుచు మందిరము ధూమము చేత నిండగా నేను అయ్యో, నేను అపవిత్రమైన పెదవులు గలవాడను; అపవిత్రమైన పెదవులుగల జనుల మధ్యను నివసించువాడను; నేను నశించితిని; రాజును సైన్యములకధిపతియునగు యెహోవాను నేను కన్నులార చూచితిననుకొంటిని.

అప్పుడు ఆ సెరాపులలో నొకడు తాను బలిపీఠముమీదనుండి కారుతో తీసిన నిప్పును చేత పట్టుకొని నాయొద్దకు ఎగిరి వచ్చి నా నోటికి దాని తగిలించి ఇది నీ పెదవులకు తగిలెను గనుక

(తరువాత పేజీలో ఈ కథ కొనసాగుతుంది)

## ⑥ అన్వేషణ ప్రశ్నలు

- ఈరోజు బైబిల్ కథలో ఏమి ఇష్టపడ్డావు?
- యెషయ ఎటువంటి నిర్ణయములు తీసుకున్నాడు? అతడు ఇంకా ఏమి చేయగలడు? అతడు తీసుకున్న నిర్ణయాల ద్వారా ఏమి జరుగుతుంది?
- నీవు అక్కడ ఉండునట్లు ఊహించగలవా? కథ చెప్పబడు చుండగా మీరేమి విన్నారు / చూసారు / వాసన చుసియున్నారు?
- యెషయా హృదయము మరియు మనస్సులో ఏమి జరుగుతుంది?
- దేవుడు యెషయాకు చేసినట్లుగా దేవుడు మిమ్మును పిలచుటకు ఏదైనా మార్గము కలదా? దేవుడేమి అడుగు తున్నాడు?
- యేసుకు పూర్తిగా సమర్పించుకోనుటలో మరియు ఆయనను అనుసరించుటకు ఏది మిమ్మల్ని ఆపుతుంది?

## ⑦ వ్యక్తిగత స్పందన ప్రశ్నలు

- ఈరోజు నీవు దేవునికి ఎలా స్పందిస్తావు?
- ఈ వారము నీవు ఎవరితో ఈ కథను పంచుకుంటావు?

## బైబిల్ కథ (కొనసాగింపు)

నీ పాపమునకు ప్రాయశ్చిత్తమాయెను, నీ దోషము తొలగిపోయెను అనెను.

అప్పుడునేను ఎవని పంపెదను? మా నిమిత్తము ఎవడు పోవునని ప్రభువు సెలవియ్యగా వింటిని. అంతట నేను చిత్తగించుము నేనున్నాను నన్ను పంపు మనగా!"

## ⑧ ముగింపు ఆశీర్వాదము

యేసు, గొర్రెపిల్ల రక్తము ద్వారా మా పాపములన్ని పరిహరింపబడియున్నవి! మీ మరియు మీ రాజ్యపు దర్శనములు మరియు కలలతో పిల్లలను ఆశీర్వదించండి.

# యేసు జననం: మరియ వద్దకు ఒక దూత వచ్చుట (1)

## లూకా 1:26-38

### ①పునర్విమర్శ

- నేర్చుకొనిన కథలను ఏ చిన్నారులైనా చెప్తారేమో చూడండి.
- ఎవరైనా గత వారము నేర్చుకొనిన కథలను ఎవరితోనైనా పంచుకున్నారా? ఏమి జరిగిందో వారు పంచుకొనునట్లు చూడండి.
- గత వారపు పరిశుద్ధాత్మ నడిపింపుకు నీవెలా స్పందించావు?

### ②ప్రారంభించుట

మీరు ఇతరుల నుండి ఏదైనా ప్రత్యేకమైన దానిని పొందుకున్నారా?

### ③నేపథ్యం ⟶

### ④బైబిల్ కథను చెప్పండి ⟶

### ⑤మరలా చెప్పండి

**కథ పునర్విమర్శ:** ప్రశ్నలను, తప్పు ప్రకటనలను సరిదిద్దుటను ఉపయోగించుట ద్వారా మరలా కథను పునర్విమర్శ చేయండి.

**బెల్లూన్ లేక బంతిని టాస్ వేయుట:** పిల్లలు దాదాపు 8 మంది వృత్తములలో ఉండునట్లు చూడండి. మ్యూజిక్ ప్రారంభమైనప్పుడు మీరు "వెళ్ళండి" అని చెప్పినప్పుడు ఒకరి నుండి మరొకరు బంతిని లేక బెలూన్ను అందించాలి మరియు "ఆపండి" అని చెప్పినప్పుడు ఎవరి చేతిలోనైతే బంతి ఉంటుందో వారు కథలోని తరువాత కథను చెప్పాలి. మీరు ఆ బంతిని ఊదుటకు ముందు ఆనందము కొరకు అందులో చిన్న చిన్న మార్బుల్స్ ను వేయండి.

### నేపథ్యం

400 సంవత్సరముల వరకు ప్రజలు దేవుని వద్ద నుండి ఏమి వినలేదు. అది చాల దీర్ఘకాలము! గబ్రియేలు దూత జెకర్యా వద్దకు వచ్చి, అతని భార్య వృద్ధురాలైనప్పటికీ ఆమె గర్భము ధరించి ఒక కుమారుని కని అతనికి యోహాను అని పేరు పెట్టుదురని చెప్పి యున్నాడు.

కొంతకాలము తరువాత, గబ్రియేలు మరియొకరి వద్దకు వెళ్లి ఒక ప్రత్యేకమైన సందేశామిచ్చి యున్నాడు. యెషయా దేవుని కొరకు ఒక ప్రత్యేకమైన పనిని చేయుటకు పిలువబడినట్లుగా ఈ వ్యక్తి దేని కొరకు పంపబడి యున్నాడో చూద్దాము.

### బైబిల్ కథ

ఆరవ నెలలో గబ్రియేలను దేవదూత గలిలయలోని నజరేతను ఊరిలో దావీదు వంశస్థుడైన యోసేపు అను ఒక పురుషునికి ప్రధానము చేయబడిన కన్యకయొద్దకు దేవుని చేత పంపబడెను. ఆ కన్యక పేరు మరియ.

ఆ దూత లోపలికి వచ్చి ఆమెను చూచి దయాప్రాప్తురాలా నీకు శుభము; ప్రభువు నీకు తోడైయున్నాడని చెప్పెను. ఆమె ఆ మాటకు బహుగా తొందరపడి ఈ శుభవచన మేమిటో అని ఆలోచించుకొనుచుండగా దూత మరియా, భయపడకుము; దేవుని వలన నీవు కృపపొందితివి.

ఇదిగో నీవు గర్భము ధరించి కుమారుని కని ఆయనకు యేసు అను పేరు పెట్టుదువు; ఆయన గొప్పవాడై సర్వోన్నతుని కుమారుడనబడును; ప్రభువైన దేవుడు ఆయన తండ్రియైన దావీదు సింహాసనమును ఆయన కిచ్చును.

(తరువాత పేజీలో కథ కొనసాగుతుంది)

## ⑥ అన్వేషణ ప్రశ్నలు

- ఈరోజు కథలో మీరు దేనిని ఇష్ట పడ్డారు?
- ఈ కథలో విభిన్న వ్యక్తులు ఎవరు?
- మీరు అక్కడ ఉండునట్లు ఊహించుకుంటారా? కథ చెప్పబడునట్లుగా మీరేమి విన్నారు మరియు చూసారు?
- ఈ కథలో మరియ హృదయము మరియు మనస్సులో ఏమి జరుగుతుంది? మీరు మరియా అయినట్లయితే ఎలా స్పందిస్తారు? వారు ఎటువంటి ఉద్రేకములు కలిగి యుంటారని ఆలోచిస్తున్నావు?
- కథ వినిన తరువాత మిమ్మును మీరు ఎలా చూస్తారనే విషయంలో అది ఎలా మార్చగలదు?
- మీ జీవితములో ఏ పరిస్థితిలోనైనా దేవుడు: "భయపడవద్దు" అని పలకవలసి వుందా?

## ⑦ వ్యక్తిగత స్పందన ప్రశ్నలు

- ఈరోజు మీరు నేర్చుకున్న దాని నుండి పరిశుద్ధాత్మ దేవుడు మీతో ఏమి చేయమని చెప్పియున్నాడు?
- దేవుని కథలో మీరెటువంటి పాత్రను పోషించాలని ఆశిస్తున్నాడని మీరనుకుంటున్నారు?

## బైబిల్ కథ (కొనసాగింపు)

ఆయన యాకోబు వంశస్థులను యుగయుగములు ఏలును; ఆయన రాజ్యము అంతములేనిదై యుండునని ఆమెతో చెప్పెను.

అందుకు మరియనేను పురుషుని ఎరుగనిదాననే; యిదేలాగు జరుగునని దూతతో అనగా దూత పరిశుద్ధాత్మ నీమీదికి వచ్చును; సర్వోన్నతుని శక్తి నిన్ను కమ్ముకొనును గనుక పుట్టబోవు శిశువు పరిశుద్ధుడై దేవుని కుమారుడనబడును.

మరియు నీ బంధువురాలు ఎలీసబెతుకూడ తన వృద్ధాప్యమందు ఒక కుమారుని గర్భము ధరించి యున్నది; గొడ్రాలనబడిన ఆమెకు ఇది ఆరవమాసము; దేవుడు చెప్పిన యేమాటయైనను నిరర్థకము కానేరదని ఆమెతో చెప్పెను.

అందుకు మరియఇదిగో ప్రభువు దాసురాలను; నీ మాట చొప్పున నాకు జరుగును గాక అనెను. అంతట దూత ఆమెయొద్ద నుండి వెళ్లెను.

## ⑧ ముగింపు ఆశీర్వాదము

ఊహించని దాని కొరకు ఎదురుచూడండి – మనల్ని ఆశ్చర్యపరచుటకు దేవుడు మనల్ని ప్రేమిస్తున్నాడు! ఈ వారము ఎదురుచూడని అనేక విషయములతో ప్రభువు మిమ్మును ఆశీర్వదించును గాక!

# యేసు జననం: మరియ వద్దకు ఒక దూత వచ్చుట (౨)

## లూకా 1:26-38

### ①పునర్విమర్శ

- నేర్చుకొనిన కథలను ఏ చిన్నారులైనా చెప్తారేమో చూడండి.
- ఎవరైనా గత వారము నేర్చుకొనిన కథలను ఎవరితోనైనా పంచుకున్నారా? ఏమి జరిగిందో వారు పంచుకొనునట్లు చూడండి.
- గత వారపు పరిశుద్ధాత్మ నడిపింపుకు నీవెలా స్పందించావు?

### ②ప్రారంభించుట

మీరు ఇతరులకు ఇచ్చే ప్రత్యేకమైనది ఏదైనా ఉన్నదా?

### ③నేపథ్యం ⟶

### ④బైబిల్ కథను చెప్పండి ⟶

### ⑤మరలా చెప్పండి

**కథ పునర్విమర్శ:** ప్రశ్నలను, తప్పు ప్రకటనలను సరిదిద్దుటను ఉపయోగించుట ద్వారా మరలా కథను పునర్విమర్శ చేయండి.

**బృందపు పోస్టం –** మీ వద్ద వస్తువులున్నట్లైతే, చిన్నారులు కలిసి బైబిల్ కథను తెలిపే ఒక పోస్టరును తయారు చేయవలెను. చిన్నారులు పోస్టర్ మీద దేనిని గీస్తారో దానిని ఉపయోగించి కథను తిరిగి చెప్పునట్లు ప్రోత్సహించండి.

### నేపథ్యం

జెకర్య భార్యయైన ఎలిజబెత్ ఎంతో వృద్ధురాలైనప్పటికీ ఒక కుమారుడికి జన్మ నివ్వబోతుంది. అది నిజముగా ఒక అద్భుతము. అతడు ఒక ప్రత్యేకమైన వాడనీ మరియు ప్రభువు రాకకు మార్గము సరళము చేయును. మరియా కూడా ఒక కుమారునికి జన్మ నివ్వబోతుంది.

ఇది దేవుని అద్భుతము మరియు ఆమెకు వివాహము కాలేదు లేక ఆమె ఏ పురుషుని కూడలేదు. ఆ బిడ్డకు దేవుడె తండ్రియై యున్నాడు! దేవుడు మాత్రమె దీనిని చేయగలడు!

### బైబిల్ కథ

ఆరవ నెలలో గబ్రియేలను దేవదూత గలిలయలోని నజరేతను ఊరిలో దావీదు వంశస్థుడైన యోసేపను ఒక పురుషునికి ప్రధానము చేయబడిన కన్యక యొద్దకు దేవుని చేత పంపబడెను. ఆ కన్యక పేరు మరియ.

ఆ దూత లోపలికి వచ్చి ఆమెను చూచిదయాప్రాప్తురాలా నీకు శుభము; ప్రభువు నీకు తోడైయున్నాడని చెప్పెను. ఆమె ఆ మాటకు బహుగా తొందరపడిఈ శుభవచన మేమిటో అని ఆలోచించు కొనుచుండగా దూత మరియా, భయపడకుము; దేవునివలన నీవు కృపపొందితివి.

ఇదిగో నీవు గర్భము ధరించి కుమారుని కని ఆయనకు యేసు అను పేరు పెట్టుదువు; ఆయన గొప్పవాడై సర్వోన్నతుని కుమారుడనబడును; ప్రభువైన దేవుడు ఆయన తండ్రియైన దావీదు సింహాసనమును ఆయన కిచ్చును.

(తరువాత పేజీలో కథ కొనసాగుతుంది)

## ⑥ అన్వేషణ ప్రశ్నలు

- మీరు ఈ కథను ముందే విని ఉంటె, మీరు ఏదైనా క్రొత్త దానిని నేర్చుకున్నారా?
- మరియా ఎటువంటి నిర్ణయాలు తీసుకొనియున్నది? ఆమె ఇంకా ఏమేమి చేసి యుండవచ్చు? మరియా తీసుకున్న నిర్ణయాల వలన ఏమి జరిగింది?
- కథ చెప్పబడుతుండగా మీరేమి ఊహిస్తున్నారు? అది మీరు ఎలా భావించునట్లు చేసింది?
- మరియా కు ప్రత్యక్షమైనట్లు దేవుడు మీకు ప్రత్యక్షమైతే, మీరెలా స్పందిస్తారు?
- ఈరోజు కథలో ఏది అతి ప్రముఖ్యమైనదని మీరు అనుకుంటున్నారు?
- దేవుడు ఈ కథను బైబిల్‌లో ఎందుకు పెట్టాడని మీరను కుంటున్నారు?
- దేవుడు మీతో ఏ విధముగా సవాలు చేస్తున్నాడని ఇప్పుడు మీరనుకుంటున్నారు?
- దేవుని గురించి ఈ కథ ఏమి చెప్తుంది?

## ⑦ వ్యక్తిగత స్పందన ప్రశ్నలు

- యేసును ప్రేమించుట మరియు సేవించునట్లు ఈ కథ ఎలా మీకు సహాయపడింది?
- ఈ వారము మీరు ఈ కథను ఎవరితో పంచుకుంటారు?

## బైబిల్ కథ (కొనసాగింపు)

ఆయన యాకోబు వంశస్థులను యుగయుగములు ఏలును; ఆయన రాజ్యము అంతములేనిదై యుండునని ఆమెతో చెప్పెను.

అందుకు మరియనేను పురుషుని ఎరుగనిదాననే; యిదేలాగు జరుగునని దూతతో అనగా దూతపరిశుద్ధాత్మ నీమీదికి వచ్చును; సర్వోన్నతుని శక్తి నిన్ను కమ్ముకొనును గనుక పుట్టబోవు శిశువు పరిశుద్ధుడై దేవుని కుమారుడనబడును.

మరియు నీ బంధువురాలు ఎలీసబెతు కూడ తన వృద్ధాప్యమందు ఒక కుమారుని గర్భము ధరించియున్నది; గొడ్రాలనబడిన ఆమెకు ఇది ఆరవమాసము; దేవుడు చెప్పిన యేమాటయైనను నిరర్థకము కానేరదని ఆమెతో చెప్పెను.

అందుకు మరియ ఇదిగో ప్రభువు దాసురాలను; నీ మాట చొప్పున నాకు జరుగును గాక అనెను. అంతట దూత ఆమెయొద్ద నుండి వెళ్లెను.

## ⑧ ముగింపు ఆశీర్వాదము

ఎవరైతే తగ్గించుకొని దేవునిని ప్రేమిస్తారో వారిని దేవుడు వెదకుతున్నాడు. మమ్మల్ని మీ దయగల మరియు ప్రేమగల హృదయముతో ఆశీర్వదించండి.

# యేసు ఒక బాలుడుగా ఉండెను (1)

## లూకా 2:41-52

KIDStory

### ① పునర్విమర్శ

- నేర్చుకొనిన కథలను ఏ చిన్నారులైనా చెప్తారేమో చూడండి.
- ఎవరైనా గత వారము నేర్చుకొనిన కథలను ఎవరితోనైనా పంచుకున్నారా? ఏమి జరిగిందో వారు పంచుకొనునట్లు చూడండి.
- గత వారపు పరిశుద్ధాత్మ నడిపింపుకు నీవెలా స్పందించావు?

### ② ప్రారంభించుట

మీరెప్పుడైనా తప్పిపోయారా?అది ఎలా ఉంటుంది? మీరెలా భావిస్తున్నారు?

### ③ నేపథ్యం ⟶

### ④ బైబిల్ కథను చెప్పండి ⟶

### ⑤ మరలా చెప్పండి

**కథ పునర్విమర్శ:** ప్రశ్నలను, తప్పు ప్రకటనలను సరిదిద్దుటను ఉపయోగించుట ద్వారా మరలా కథను పునర్విమర్శ చేయండి.

**చిత్రముల గీయుట** – మీ వద్ద వస్తువులునట్లైతే పిల్లలు చూసిన దానిని లేక కథ చెప్పినప్పుడు వారు ఇష్టపడిన దానిని గీయమని చెప్పండి. బృందములో మిగిలిన వారితో వారి చిత్రములను పంచుకొనుమని ప్రతి చిన్నారితో చెప్పండి. ఒకవేళ కథకు విభిన్నముగా ఉన్నట్లయితే, పిలలు వాటిని క్రమములో పెట్టునట్లు చూడండి. లేక, వేర్వేరు వారికీ వేర్వేరు చిత్రములను అప్పగించండి. కథను తిరిగి చెప్పునట్లు చిత్రములను క్రమములో అమర్చునట్లు చూడండి.

### నేపథ్యం

యేసు దేవుని కుమారుడైనప్పటికీ, మీ అందరివలెనే ఆయన ఒక బాలుడుగా ఉండెను. మీరు ఎలా పనులు నేర్చుకుంటున్నారో అయన కూడా నేర్చుకొనవలసి యున్నది. మీరు ఇప్పుడే నేర్చుకునే కొన్ని విషయాలేవీ? అది యేసుకు మరియు ఆయన కుటుంబమునకు ఎలా ఉంటుందో తెలుసుకుందాము.

### బైబిల్ కథ

పస్కాపండుగప్పుడు ఆయన తలిదండ్రులు ఏటేట యెరూషలేమునకు వెళ్లుచుండువారు. ఆయన పండ్రెండేండ్లవాడై యున్నప్పుడు ఆ పండుగనాచరించుటకై వాడుక చొప్పున వారు యెరూషలేమునకు వెళ్లిరి. ఆ దినములు తీరిన తరువాత వారు తిరిగి వెళ్లుచుండగా బాలుడైన యేసు యెరూషలేములో నిలిచెను.

ఆయన తలిదండ్రులు ఆ సంగతి ఎరుగక ఆయన సమూహములో ఉన్నాడని తలంచి, యొక దినప్రయాణము సాగిపోయి, తమ బంధువులలోను నెళవైనవారిలోను ఆయనను వెదకుచుండిరి. ఆయన కనబడనందున ఆయనను వెదకుచు యెరూషలేమునకు తిరిగి వచ్చిరి.

మూడు దినములైన తరువాత ఆయన దేవాలయములో బోధకుల మధ్య కూర్చుండి, వారి మాటలను ఆలకించుచు వారిని ప్రశ్నలడుగుచు ఉండగా చూచిరి. ఆయన మాటలు వినిన వారందరు ఆయన ప్రజ్ఞకును ప్రత్యుత్తరములకును విస్మయ మొందిరి. ఆయన తలిదండ్రులు ఆయనను చూచి మిక్కిలి ఆశ్చర్యపడిరి. ఆయన తల్లి కుమారుడా, మమ్మును ఎందుకీలాగు చేసితివి? ఇదిగో నీ తండ్రియు నేనును దుఃఖపడుచు నిన్ను వెదకుచుంటిమని అయనతో చెప్పగా ఆయన మీరేల నన్ను వెదకు

(తరువాత పేజీలో కథ కొనసాగుతుంది)

## ⑥అన్వేషణ ప్రశ్నలు

- కథ చెప్పబడుతుండగా మీరెలాంటి చిత్రమును కలిగి యున్నారు? మీరేమి విన్నారు లేక చూసారు?
- ఈ కథలో యేసు ఎలా స్పందించియున్నాడు?
- యేసు ఎలా ఉన్నాడని మీరు నేర్చుకున్నారు?
- యేసు వలె మీరు ఎలా ఉంటారు? మీరెలా విభిన్నముగా ఉంటారు?
- ఈ కథలో యోసేపు మరియు మరియల హృదయము మరియు మనస్సులో ఏమి జరుగుతుంది? యేసును గురించి చెప్పండి.
- యేసు కేవలం 12 ఏండ్ల వయస్సులో ఉన్నప్పుడే అయన మతాధికారులతో మాట్లాడుటను గురించి నీవేమి ఆలోచిస్తున్నావు?
- ఇది మిమ్మల్ని ఎలా సవాలు చేస్తుంది లేక ప్రోత్సహిస్తుంది?
- మీరు ఏయే మార్గాల్లో యేసు వలె ఉండగలరు?

## ⑦వ్యక్తిగత స్పందన ప్రశ్నలు

- ఈరోజు మీరు నేర్చుకున్న దాని నుండి, యేసు మీకు చూపిన దాని నుండి మీరేమి చేయాలనీ ఆయన ఆశించుచున్నాడు?
- దేవుడు తన కథలో మీరు ఒక భాగముగా ఉండాలని మీరెలా ఆలోచిస్తున్నారు?

## బైబిల్ కథ (కొనసాగింపు)

చుంటిరి? నేను నా తండ్రి పనులమీద నుండవలెనని మీరెరుగరా అని వారితో చెప్పెను; అయితే ఆయన తమతో చెప్పిన మాట వారు గ్రహింపలేదు. అంతట ఆయన వారితో కూడ బయలుదేరి నజరేతునకు వచ్చి వారికి లోబడి యుండెను. ఆయన తల్లి ఈ సంగతులన్నిటిని తన హృదయములో భద్రము చేసికొనెను. యేసు జ్ఞానమందును, వయస్సునందును, దేవుని దయయందును, మనుష్యుల దయయందును వర్ధిల్లుచుండెను.

## ⑧ముగింపు ఆశీర్వాదము

యేసు మన వలె ఒక మానవుడు కాబట్టి మన అవసరతలను అర్థం చేసుకొనగలడు. ప్రభువా, మాకు అవసరమైన దానితో మీరు మాకు సహాయ పడతారని మేము నమ్ముతున్నాము.

# యేసు ఒక బాలుడుగా ఉండెను (౨)

## లూకా 2:41-52

### ①పునర్విమర్శ

- నేర్చుకొనిన కథలను ఏ చిన్నారులైనా చెప్తారేమో చూడండి.
- ఎవరైనా గత వారము నేర్చుకొనిన కథలను ఎవరితోనైనా పంచుకున్నారా? ఏమి జరిగిందో వారు పంచుకొనునట్లు చూడండి.
- గత వారపు పరిశుద్ధాత్మ నడిపింపుకు నీవెలా స్పందించావు?

### ②ప్రారంభించుట

మీకు ప్రత్యేకమైన దానిని మీరు పోగొట్టుకొనినట్లితే ఎలా ఉంటుంది?

### ③నేపథ్యం ⟶

### ④బైబిల్ కథను చెప్పండి ⟶

### ⑤మరలా చెప్పండి

**కథ పునర్విమర్శ:** ప్రశ్నలను, తప్పు ప్రకటనలను సరిదిద్దుటను ఉపయోగించుట ద్వారా మరలా కథను పునర్విమర్శ చేయండి.

**ముకాభినయము:** బృందమును అనేక చిన్న గుంపులుగా విడగొట్టండి. మాటలను ఉపయోగించకుండా ఒక బృందము మొదట భాగమునునటించనివ్వండి. ఇతర బృందములు ఏమి జరుగుతుందో చెప్పవలెను. తరువాత బృందము కథలోని తరువాత భాగమును నటించగా మిగిలిన బృందములు ఏమి జరుగుతుందో చెప్పవలెను. కథ యంతయు చెప్పబడు వరకు దీనిని కొనసాగించండి.

### నేపథ్యం

మనం యేసును గురించి వినే మరియు జ్ఞాపక ముంచుకునే అనేక కథలన్నియు ఆయన జన్మను గురించి, ఆయన చేసిన అద్భుతాలను గురించి మరియు ఎలా ప్రజలను ప్రేమించాడనే విషయాలను గురించి వింటాము.

కానీ ఆయన కేవలము మీ వలెనె ఒక బాలుడుగా ఉన్నాడు. ఆయన బాలుడుగా ఉన్నప్పుడు ఆయనను గురించి ఒక కథ చెప్పబడియున్నది.

### బైబిల్ కథ

పస్కా పండుగప్పుడు ఆయన తలిదండ్రులు ఏటేట యెరూషలేమునకు వెళ్లుచుండువారు. ఆయన పండ్రెండేండ్లవాడై యున్నప్పుడు ఆ పండుగ నాచరించుటకై వాడుక చొప్పున వారు యెరూషలేమునకు వెళ్లిరి. ఆ దినములు తీరిన తరువాత వారు తిరిగి వెళ్లుచుండగా బాలుడైన యేసు యెరూషలేములో నిలిచెను. ఆయన తలిదండ్రులు ఆ సంగతి ఎరుగక ఆయన సమూహములో ఉన్నాడని తలంచి, యొక దినప్రయాణము సాగిపోయి, తమ బంధువులలోను నెళవైనవారిలోను ఆయనను వెదకుచుండిరి.

ఆయన కనబడనందున ఆయనను వెదకుచు యెరూషలేమునకు తిరిగి వచ్చిరి. మూడు దినములైన తరువాత ఆయన దేవాలయములో బోధకుల మధ్య కూర్చుండి, వారి మాటలను ఆలకించుచు వారిని ప్రశ్నలడుగుచు ఉండగా చూచిరి. ఆయన మాటలు వినినవారందరు ఆయన ప్రజ్ఞకును ప్రత్యుత్తరములకును విస్మయ మొందిరి. ఆయన తలిదండ్రులు ఆయనను చూచి మిక్కిలి ఆశ్చర్యపడిరి. ఆయన తల్లికుమారుడా, మమ్మును ఎందుకీలాగు చేసితివి? ఇదిగో నీ తండ్రియు నేనును దుఃఖపడుచు నిన్ను వెదకుచుంటిమని ఆయనతో చెప్పగా ఆయన

(తరువాత పేజీలో కథ కొనసాగుతుంది)

## ⑥ అన్వేషణ ప్రశ్నలు

- ఈరోజు కథలో మీరు దేనిని ఇష్టపడ్డారు?
- ఈ కథ యేసుతో ఇతరులు ఎలాంటి సంబంధమును కలిగి యున్నారని మీరు చెప్పగలరు?
- ప్రజలు ఎటువంటి ఎంపికలు చేసుకొని యున్నారు? వారింకా ఏమేమి చేయగలరు? వారు తీసుకున్న ఎంపికల వలన ఏమి జరిగింది?
- యేసును గురించి మీరే ఈరోజు ఏమి నేర్చుకున్నారు?
- యేసు మీ వయస్సులో ఉన్నప్పుడు దేవుడు మిమ్మును ఏయే విధాలలో యేసువలె ఉండాలని ఆశిస్తునారు? మీరు దేవునితో మీ సంబంధములో ఆయనతో మరియు ఇతరులతో ఎలా ఎదగాలని చెప్పాడు?
- దేవుడు ఈ కథను బైబిల్‌లో ఎందుకు ఉంచాడని మీరు అనుకుంటున్నారు?

## ⑦ వ్యక్తిగత స్పందన ప్రశ్నలు

- ఈరోజు కథ ద్వారా మీరు విభిన్నముగా దేనిని చేయగలరు?
- ఈరోజు మీరు యేసుకు ఎలా స్పందిస్తారు?

## బైబిల్ కథ (కొనసాగింపు)

మీరేల నన్ను వెదకు చుంటిరి? నేను నా తండ్రి పనులమీద నుండవలెనని మీరెరుగరా అని వారితో చెప్పెను; అయితే ఆయన తమతో చెప్పిన మాట వారు గ్రహింపలేదు. అంతట ఆయన వారితో కూడ బయలుదేరి నజరేతునకు వచ్చి వారికి లోబడి యుండెను. ఆయన తల్లి ఈ సంగతులన్నిటిని తన హృదయములో భద్రము చేసికొనెను. యేసు జ్ఞానమందును, వయస్సునందును, దేవుని దయయందును, మనుష్యుల దయయందును వర్ధిల్లుచుండెను.

## ⑧ ముగింపు ఆశీర్వాదము

ప్రభువా, ప్రతి చిన్న బిడ్డను యేసు వారి వయస్సులో ఉన్నప్పుడు ఎలా ఉన్నాడో అలా ఉండునట్లు ప్రతి బిడ్డను ఆశీర్వదించండి. ఆయన మీతో ఉండాలని ఆశించాడు. మీతో ఉండాలనే ఆశను మాలో కూడా కలిగించండి.

2016 Kids Around the World

KIDStory

# నికోదేము

# యేసును దర్శించుట (1)

## యోహాను 3:1-8, 16-17

### ①పునర్వ్యిమర్శ

- నేర్చుకొనిన కథలను ఏ చిన్నారులైనా చెప్తారేమో చూడండి.
- ఎవరైనా గత వారము నేర్చుకొనిన కథలను ఎవరితోనైనా పంచుకున్నారా? ఏమి జరిగిందో వారు పంచుకొనునట్లు చూడండి.
- గత వారపు పరిశుద్ధాత్మ నడిపింపుకు నీవెలా స్పందించావు?

### ②ప్రారంభించుట

మీరెప్పుడైనా అప్పుడే పుట్టిన బాలుని చూసారా? మీరేమను కుంటున్నారు?

### ③నేపథ్యం ⟶

### ④బైబిల్ కథను చెప్పండి ⟶

### ⑤మరలా చెప్పండి

**కథ పునర్వ్యిమర్శ:** ప్రశ్నలను, తప్పు ప్రకటనలను సరిదిద్దుటను ఉపయోగించుట ద్వారా మరలా కథను పునర్వ్యిమర్శ చేయండి.

**బంతి ఆట –** మీరు "వెళ్ళు" అని చెప్పినప్పుడు పిల్లలు వృత్తము చుట్టూ బంతిని త్రిప్పుతూ ఆగుము అని చెప్పినప్పుడు ఆపాలి. అప్పుడు బంతి ఎవరి దగ్గర ఉన్నదో కథలోని తరువాత భాగమును పంచుకోవాలి. మీరు "వెళ్ళు" అని చెప్పినప్పుడు, పిల్లలు "ఆగుము" అని చెప్పేంత వరకు ఆ బంతిని ప్రక్కవారికి అందిస్తూ ఉండాలి. లేక పిల్లలు కథలోని తరువాత భాగమును పంచుకొనుటకు ఎవరైనా సిద్ధంగా ఉంటే ఆ బంతిని అందించవచ్చు లేక వారికి విసిరి వేయవచ్చు.

### నేపథ్యం

యేసు కొన్ని అద్భుతాలను చేస్తున్నాడు: రోగులను స్వస్థపరచుట, ప్రజల నుండి దయ్యములను వెళ్ళగొట్టుట, దేవుని గురించి గొప్ప విషయాలను బోధిస్తూ అయన కొరకు ఎలా జీవించాలో నేర్పిస్తున్నాడు.

కానీ అనేక మంది ప్రజలు మతాధికారులు ప్రజలు తమను కాక యేసును వెంబడిస్తున్నారని వారు చాల అసహనముగా ఉన్నారు. వారిలో ఒకరు యేసుతో మాట్లాడుట వారికి నచ్చలేదు.

### బైబిల్ కథ

యూదుల అధికారియైన నీకొదేమను పరిసయ్యు డొకడుండెను. అతడు రాత్రియందు ఆయన యొద్దకు వచ్చిబోధకుడా, నీవు దేవునియొద్ద నుండి వచ్చిన బోధకుడవని మేమెరుగుదుము; దేవుడతనికి తోడైయుంటేనే గాని నీవు చేయుచున్న సూచకక్రియలు చేయలేడు. అందుకు యేసు అతనితోఒకడు క్రొత్తగా జన్మించితేనే కాని అతడు దేవుని రాజ్యమును చూడలేడని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాననెను.

అందుకు నీకొదేముముసలివాడైన మనుష్యుడేలాగు జన్మింపగలడు? రెండవమారు తల్లి గర్భమందు ప్రవేశించి జన్మింపగలడా అని ఆయనను అడుగగా యేసు ఇట్లనెనుఒకడు నీటిమూలముగాను ఆత్మమూలము గాను జన్మించితేనేగాని దేవుని రాజ్యములో ప్రవేశింప లేడని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. శరీర మూలముగా జన్మించినది శరీరమును ఆత్మమూలముగా జన్మించినది ఆత్మయునై యున్నది.

(తరువాత పేజీలో కథ కొనసాగుతుంది)

## ⑥ అన్వేషణ ప్రశ్నలు

- ఈరోజు కథలో మీరు దేనిని ఇష్టపడ్డారు? మీకేది క్రొత్తగా ఉంది?
- నికోదేము యేసును చూచుటకు వెళ్ళినప్పుడు మతాధికారులు అతనిని చూసిఉంటే ఏమి జరిగి ఉండవచ్చు?
- మీరు మా క్లబ్ కు వచ్చినప్పుడు ప్రజలు ఏమి ఆలోచిస్తారు?
- ఈ కథలో నికోదేము హృదయములో మరియు మనస్సులో ఏమి జరుగుతుందని నీవు ఆలోచిస్తున్నావు?
- యేసును చూచుటకు నికోదేము వచ్చినప్పుడు ఆయన ఎలా స్పందించారు?
- దేవుడు ఈ కథను బైబిల్‌లో ఎందుకు ఉంచాడని మీరను కుంటున్నారు?
- మీ స్వంత మాటలలో తిరిగి జన్మించుట యొక్క అర్థమేమిటో చెప్పగలరా? మీరు యేసు యొక్క అనుచరుడుగా మీరు ఆ నిర్ణయమును తీసుకున్నారా?
- యేసు శిష్యుడుగా ఎప్పుడైనా మీకు కష్టముగా అనిపించిందా?

## ⑦ వ్యక్తిగత స్పందన ప్రశ్నలు

- ఈ వారము మీరు ఏ విషయంలో నైనా విధేయత చూపాల్సి వచ్చిందా?
- దేవుడు తన కథలో మీరు ఒక భాగమై యుండాలని మీరెలా ఆలోచించారు?

## బైబిల్ కథ (కొనసాగింపు)

మీరు క్రొత్తగా జన్మింపవలెనని నేను నీతో చెప్పినందుకు ఆశ్చర్యపడవద్దు. గాలి తన కిష్టమైన చోటను విసరును; నీవు దాని శబ్దము విందువేగాని అది యెక్కడనుండి వచ్చునో యెక్కడికి పోవునో నీకు తెలియదు. ఆత్మ మూలముగా జన్మించిన ప్రతివాడును ఆలాగే యున్నాడనెను.

దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయకుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను. లోకము తన కుమారుని ద్వారా రక్షణ పొందుటకేగాని లోకమునకు తీర్పు తీర్చుటకు దేవుడాయనను లోకములోనికి పంపలేదు.

## ⑧ ముగింపు ఆశీర్వాదము

దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయకుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను. ప్రభువా ఈ ప్రేమతో నన్ను ఆశీర్వదించండి.

KIDStory

# నికోదేము
# యేసును దర్శించుట (౨)
## యోహాను 3:1-8, 16-17

### ①పునర్విమర్శ
- నేర్చుకొనిన కథలను ఏ చిన్నారులైనా చెప్తారేమో చూడండి.
- ఎవరైనా గత వారము నేర్చుకొనిన కథలను ఎవరితోనైనా పంచుకున్నారా? ఏమి జరిగిందో వారు పంచుకొనునట్లు చూడండి.
- గత వారపు పరిశుద్ధాత్మ నడిపింపుకు నీవెలా స్పందించావు?

### ②ప్రారంభించుట
మిమ్మల్ని ఎక్కువగా ప్రేమించే వారెవరు? వారు నిన్ను ప్రేమిస్తున్నారని నీకెలా తెలుసు?

### ③నేపథ్యం ⟶

### ④బైబిల్ కథను చెప్పండి ⟶

### ⑤మరలా చెప్పండి
**కథ పునర్విమర్శ:** ప్రశ్నలను, తప్పు ప్రకటనలను సరిదిద్దుటను ఉపయోగించుట ద్వారా మరలా కథను పునర్విమర్శ చేయండి.

**వరుసలో నిలబెట్టండి –** ఎత్తు, వయస్సు, పుట్టిన రోజు, లేక మొదటి లేక చివరి పేరులోని అక్షర క్రమంలో చిన్నారులను నిలబెట్టండి. మొదటి వ్యక్తి కథలోని మొదటి సంఘటనను పంచుకొనుటతో ప్రారంభించును. రెండవ వ్యక్తి కథలోని తరువాత అంశాన్ని పంచుకుంటారు, ఆ విధముగా కథ తిరిగి పూర్తిగా ముగింపు వరకు కొనసాగుతుంది.

### నేపథ్యం
దేవాలయములో అనేక మంది ప్రజలు వ్యాపారము చేస్తూ ధనము కొరకు ప్రజలను మోసగిస్తున్నారు. కానీ దేవునిని ఆరాధించవలసిన స్థలములో ఇది జరుగుట దేవుడు ఇష్టపడలేదు.

తండ్రికి కోపం తెప్పించే ఈ కార్యములను యేసు జరుగకుండా ఆపివేసి దేవాలయమును శుభ్రపరచియున్నాడు.

### బైబిల్ కథ
యూదుల అధికారియైన నీకొదేమను పరిసయ్యుడొకడుండెను. అతడు రాత్రియందు ఆయనయొద్దకు వచ్చిబోధకుడా, నీవు దేవుని యొద్దనుండి వచ్చిన బోధకుడవని మే మెరుగుదుము; దేవుడతనికి తోడైయుంటేనే గాని నీవు చేయుచున్న సూచకక్రియలు చేయలేదు. అందుకు యేసు అతనితో ఒకడు క్రొత్తగా జన్మించితేనే కాని అతడు దేవుని రాజ్యమును చూడలేడని నీతో నిశ్చయముగా చెప్పు చున్నాననెను.

అందుకు నీకొదేముముసలివాడైన మనుష్యుడేలాగు జన్మింపగలడు? రెండవమారు తల్లి గర్భమందు ప్రవేశించి జన్మింపగలడా అని ఆయనను అడుగగా యేసు ఇట్లనెను ఒకడు నీటిమూలముగాను ఆత్మమూలము గాను జన్మించితేనేగాని దేవుని రాజ్యములో ప్రవేశింప లేడని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. శరీర మూలముగా జన్మించినది శరీరమును ఆత్మమూలముగా జన్మించినది ఆత్మయునై యున్నది.

(తరువాత పేజీలో కథ కొనసాగుతుంది)

## ⑥అన్వేషణ ప్రశ్నలు

- ఈరోజు కథలో మీరు దేనిని ఇష్టపడ్డారు?
- ఈ కథలోని వ్యక్తులు ఎవరు?
- యేసు నికోదేముకు ఎలా స్పందించాడు?
- యేసు ______________________________ అని ఇది నాకు తెలియజేస్తుంది.
- ఈ కథ చెప్పబడుతుండగా మీరెలాంటి అనుభూతిని పొందారు?
- దేవునికి నిజముగా ఏమి ప్రాముఖ్యమైనదని మీరు భావిస్తున్నారు?
- మిమ్మల్ని కలవరపరచే విషయాలేవైనా ఉన్నాయా? దేవుడు మీకు జవాబివ్వాలనే ప్రశ్న ఏదైనా మీకు ఉందా?
- నికోదేమువలె మీరు దేవుని తెలుసుకోవాలను కుంటున్నారా?
- యేసు మీకు సహాయపడవలసిన అవసరత ఇప్పుడు ఏదైనా ఉన్నదా?
- ఈరోజు మీరు నేర్చుకున్న దాని ద్వార మీరు క్రీస్తును మీ స్వంత రక్షకుడుగా అంగీకరించి మీ జీవితకలమంతాయు ఆయనను వెంబడిస్తావా?

## ⑦వ్యక్తిగత స్పందన ప్రశ్నలు

- యేసును గురించిన శుభవార్తను మరియు మీ నుండి దీనిని వింటే వారికి సహాయపడుతుందానే విషయాన్ని తెలుసు కోవాల్సిన అవసరత కలిగిన వారెవరైనా ఉన్నారా?

## బైబిల్ కథ (కొనసాగింపు)

మీరు క్రొత్తగా జన్మింపవలెనని నేను నీతో చెప్పినందుకు ఆశ్చర్యపడవద్దు. గాలి తన కిష్టమైన చోటను విసరును; నీవు దాని శబ్దము విందువేగాని అది యెక్కడనుండి వచ్చునో యెక్కడికి పోవునో నీకు తెలియదు. ఆత్మమూలముగా జన్మించిన ప్రతివాడును ఆలాగే యున్నాడనెను.

దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయకుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను. లోకము తన కుమారుని ద్వారా రక్షణ పొందుటకేగాని లోకమునకు తీర్పు తీర్చుటకు దేవుడాయనను లోకములోనికి పంప లేదు.

## ⑧ముగింపు ఆశీర్వాదము

ప్రపంచాన్ని దోషిగా నిర్ధారించడానికి దేవుడు తన కుమారుడిని ప్రపంచంలోకి పంపలేదు, కానీ తన ద్వారా ప్రపంచాన్ని రక్షించడానికి పంపి యున్నాడు. ప్రభువా, నీ కుమారుడైన యేసు ద్వారా మమ్మల్ని రక్షించినందుకు ధన్యవాదాలు.

# యేసు: తప్పిపోయిన గొర్రె కథ (1)

## లూకా 15:1-7

### ①పునర్విమర్శ

- నేర్చుకొనిన కథలను ఏ చిన్నారులైనా చెప్తారేమో చూడండి.
- ఎవరైనా గత వారము నేర్చుకొనిన కథలను ఎవరితోనైనా పంచుకున్నారా? ఏమి జరిగిందో వారు పంచుకొనునట్లు చూడండి.
- గత వారపు పరిశుద్ధాత్మ నడిపింపుకు నీవెలా స్పందించావు?

### ②ప్రారంభించుట

పిల్లలు రాక ముందు ఏదైనా దాచి పెట్టండి. మీరు పాఠము ప్రారంభించినప్పుడు మీరు పోగొట్టుకొనిన దానిని గురించి చుట్టూ వెదకండి. దానిని పొందుకొనుటకు పిల్లల సహాయం అడగండి. అది దొరికిన తరువాత పిల్లలు పోగొట్టుకొనిన దానిని పొందుకొనినప్పుడు కలిగిన అనుభవాన్ని పంచుకోమని చెప్పండి.

### ③నేపథ్యం ⟶

### ④బైబిల్ కథను చెప్పండి ⟶

### ⑤మరలా చెప్పండి

**కథ పునర్విమర్శ:** ప్రశ్నలు, పూరించుట మరియు తప్పు ప్రకటనలను ఉపయోగించుట ద్వారా తిరిగి కథలోనికి వెళ్ళండి.

**హాస్యపు పట్టీ –** ప్రతి చిన్నారికీ ఒక పేపరు షీట్ ఇవ్వండి. వారు దానిని సగముగా మడత పెట్టనివ్వండి, తరువాత, దానిని మరలా సగానికి మడత పెట్టండి మరియు మూడవ సారి కూడా అలాగే చేయండి. మీరు పేపరును తెరచినపుడు ఆ కాగితములో 8 బాక్సులు ఉండవలెను. బైబిల్ కథలోని ప్రతి సన్నివేశము లేక క్రియను ప్రతి చిన్నారి ప్రతి బాక్సులో ఒక సాధారణ చిత్రము గీయాలి లేక ఒక వస్తువును ఉంచాలి. ఈ హాస్యపు పట్టీలను ఉపయోగించి చిన్నారులు కథను తిరిగి చెప్పునట్లు చూడండి.

### నేపథ్యం

యేసు ప్రజలకు బోధించేటప్పుడు దేవునికి ఏదైతే ప్రాముఖ్యమై యుంటుందో దానిని ఉపమానముల రూపంలో చెప్పేవాడు. దేవుడు తన ప్రజలను ఎంతో ప్రేమించేవాడు ఆయన ప్రతి ఒక్కరినీ ఎంతగా ప్రేమిస్తున్నాడనే విషయాన్ని తెలియజేయుటకు యేసు అనేక కథలను చెప్పాడు.

యేసు జీవించిన కాలములో పరిసయ్యుడు ఒక ప్రధాన మతాధికారి.

### బైబిల్ కథ

ఒకప్పుడు సమస్తమైన సుంకరులును పాపులును ఆయన బోధ వినుటకు ఆయన దగ్గరకు వచ్చుచుండగా పరిసయ్యులును శాస్త్రులును అది చూచి ఇతడు పాపులను చేర్చుకొని వారితో కూడ భోజనము చేయుచున్నాడని చాల సణుగుకొనిరి.

అందుకాయన వారితో ఈ ఉపమానము చెప్పెను. మీలో ఏ మనుష్యునికైనను నూరు గొఱ్ఱలు కలిగి యుండగా వాటిలో ఒకటి తప్పిపోయిన యెడల అతడు తొంబది తొమ్మిదింటిని అడవిలో విడిచిపెట్టి, తప్పిపోయినది దొరకు వరకు దానిని వెదక వెళ్లడా? అది దొరకినప్పుడు సంతోషముతో దానిని తన భుజముల మీద వేసి కొని యింటికి వచ్చి తన స్నేహితులను పొరుగువారిని పిలిచి మీరు నాతో కూడ సంతోషించుడి; తప్పిపోయిన నా గొఱ్ఱ దొరకినదని వారితో చెప్పును గదా.

అటువలె మారుమనస్సు అక్కరలేని తొంబది తొమ్మిది మంది నీతిమంతుల విషయమై కలుగు సంతోషముకంటె మారుమనస్సు పొందు ఒక్క పాపి విషయమై పరలోక మందు ఎక్కువ సంతోషము కలుగును.

## ⑥ అన్వేషణ ప్రశ్నలు

- ఈరోజు కథలో మీరేమి ఇష్టపడ్డారు?
- యేసు ఈ కథ ద్వారా ఏమి బోధిస్తున్నాడని మీరనుకుంటున్నారు?
- మీరు ఒక తప్పి పోయిన లేక దొరికిన గొర్రె వలె భావిస్తున్నారా?
- ఈరోజు నేను యేసును గురించి ________________ తెలుసుకున్నాను. ఈరోజు కథలో అత్యంత ప్రాముఖ్యమైన భాగామేదని మీరు అనుకుంటున్నారు?
- దేవునికి ఏది నిజముగా ప్రాముఖ్యమైనదని మీరు భావిస్తున్నారు?
- ఈరోజు మీరు నేర్చుకున్న దాని నుండి యేసు మీతో ఏమి చెప్తున్నాడని మీరు భావించారు?
- ఈ కథ మీకు ఒక శుభవార్తను ఎలా చెప్తుంది? దేవుడెలా ఉంటాడో తెలుసుకోవాలనుకుంటున్నావా? యేసు మీకు సహాయపవలసిన సందర్భమేదైనా ఇప్పుడు మీ జీవితములో ఉన్నదా?

## ⑦ వ్యక్తిగత స్పందన ప్రశ్నలు

- ఈరోజు మీరు నేర్చుకున్న దాని నుండి మీరు మీ రక్షకుడు మంచి కాపరియైన యేసుయందు నమ్మిక ఉంచాలను కుంటున్నారా?
- మీకు తెలిసిన వారిలో ఎవరికైనా సువార్తను చెప్పాల్సిన అవసరత ఉంటే మీరు ఈ కథను వారితో పంచుకుంటారా?

## బైబిల్ కథ (కొనసాగింపు)

## ⑧ ముగింపు ఆశీర్వాదము

మనము మన స్వంత రక్షకుడుగా యేసువైపు తిరిగినప్పుడు పరలోకములో సంతోషము కలుగును. ప్రభువా, మమ్మల్ని ఆనందముతో నింపండి.

# యేసు: తప్పిపోయిన గొర్రె కథ (౨)

## లూకా 15:1-7

---

### ①పునర్విమర్శ

- నేర్చుకొనిన కథలను ఏ చిన్నారులైనా చెప్తారేమో చూడండి.
- ఎవరైనా గత వారము నేర్చుకొనిన కథలను ఎవరితోనైనా పంచుకున్నారా? ఏమి జరిగిందో వారు పంచుకొనునట్లు చూడండి.
- గత వారపు పరిశుద్ధాత్మ నడిపింపుకు నీవెలా స్పందించావు?

### ②ప్రారంభించుట

ఒకవేళ మీకు పెద్ద పార్టీ కావాలంటే మీరెటు వంటి వేడుక జరుపుకుంటారు? మీరెవరిని ఆహ్వానిస్తావు?

### ③నేపథ్యం ⟶

### ④బైబిల్ కథను చెప్పండి ⟶

### ⑤మరలా చెప్పండి

**కథ పునర్విమర్శ:** ప్రశ్నలు, పూరించుట మరియు తప్పు ప్రకటనలను ఉపయోగించుట ద్వారా తిరిగి కథలోనికి వెళ్ళండి.

**పాచికలు:** ప్రతి చిన్న గుంపుకు ఒక పాచిక ఇవ్వబడుతుంది. మొదటి వ్యక్తి పాచికను వేస్తారు. ఒకవేళ వారు 1 లేక 2 సంఖ్యను పొందుకున్నట్లైతే వారు దానిని తరువాత వ్యక్తికి ఇచ్చి కథలో ఏ భాగమును పంచుకోనవసరం లేదు. తరువాత వ్యక్తి పాచికను వేసినప్పుడు 3 లేక 4 సంఖ్యా వచ్చినట్లయితే వారు కథలోని తరువాత భాగమును చెప్పవలెను. ఒకవేళ వారు పాచికను వేసినప్పుడు 5 లేక 6 సంఖ్య వచ్చినట్లయితే ఆ పాచిన మరలా ఆ వ్యక్తికే వస్తుంది మరియు వారు కథలోని తరువాత భాగమును చెప్పవలెను.

### నేపథ్యం

బైబిలంతటిలో దేవుడు మరియు యేసు గొప్ప కాపరిగా ప్రసిద్ధి చెందారు. మనము ఆయన గొర్రెలము మరియు అయన మన గురించి శ్రద్ధ కలిగియున్నాడు మరియు ఎంతగానో ప్రేమిస్తున్నాడు.

### బైబిల్ కథ

ఒకప్పుడు సమస్తమైన సుంకరులును పాపులును ఆయన బోధ వినుటకు ఆయన దగ్గరకు వచ్చుచుండగా పరిసయ్యులును శాస్త్రులును అది చూచి ఇతడు పాపులను చేర్చుకొని వారితో కూడ భోజనము చేయుచున్నాడని చాల సణుగుకొనిరి.

అందుకాయన వారితో ఈ ఉపమానము చెప్పెను. మీలో ఏ మనుష్యునికైనను నూరు గొర్రెలు కలిగి యుండగా వాటిలో ఒకటి తప్పిపోయిన యెడల అతడు తొంబది తొమ్మిదింటిని అడవిలో విడిచిపెట్టి, తప్పిపోయి నది దొరకువరకు దానిని వెదక వెళ్లడా? అది దొరకినప్పుడు సంతోషముతో దానిని తన భుజముల మీద వేసికొని యింటికి వచ్చి తన స్నేహితులను పొరుగువారిని పిలిచి మీరు నాతోకూడ సంతోషించుడి; తప్పిపోయిన నా గొర్రె దొరకినదని వారితో చెప్పును గదా.

అటువలె మారుమనస్సు అక్కరలేని తొంబది తొమ్మిది మంది నీతిమంతుల విషయమై కలుగు సంతోషముకంటె మారుమనస్సు పొందు ఒక్క పాపి విషయమై పరలోక మందు ఎక్కువ సంతోషము కలుగును.

## ⑥అన్వేషణ ప్రశ్నలు

- ఈరోజు కథలో మీరు దేనిని ఇష్టపడ్డారు?
- కథ చెప్పబడుచుండగా మీరేమి ఊహించుకున్నారు?
- మనము ఏయే విధాలుగా గొర్రెల వలె ఉంటాము? మనము ఏయే మార్గాల్లో విభిన్నముగా ఉంటాము?
- మీరు దేవుని నుండి తప్పి పోయారని మీరెప్పుడైనా భావించారా?
- మనము దేవుని నుండి దూరముగా వెళ్ళినప్పుడు దేవుడెలా భావిస్తాడని నీవనుకుంటున్నావు?
- మనము ఏయే మార్గాల్లో మనము తిరిగి దేవుని వద్దకు వస్తాము?
- ఈ కథ మిమ్మల్ని ఎలా సవాలు చేసింది మరియు ప్రోత్సహించింది?
- ఈరోజు కథ వలన మీరెలా విభిన్నముగా జీవిస్తారు?
- ఈ కథ నాకు దేవుని గురించి ఇలా చెప్తుంది ___________

## ⑦వ్యక్తిగత స్పందన ప్రశ్నలు

- ఈరోజు మీరు నేర్చుకున్న దానిని బట్టి, మీరు క్రీస్తును మీ స్వంత రక్షకుడుగా అంగీకరిస్తున్నారా?
- ఈరోజు మీరు నేర్చుకున్న దాని ద్వారా పరిశుద్ధాత్ముడు మిమ్మును ఏమి చేయమని చెప్తున్నాడని మీరు భావిస్తున్నారు?
- మీరు ఈ కథను ఎవరితో పంచుకోవాలని ఆశిస్తున్నారు?

## బైబిల్ కథ (కొనసాగింపు)

## ⑧ముగింపు ఆశీర్వాదము

ప్రభువా, దేశాదిమ్మరిలా కాకుండా మీకు సన్నిహితంగా ఉండునట్లు మమ్మల్ని ఆశీర్వదించండి.

2016 Kids Around the World

KIDStory

# పుట్టు గ్రుడ్డి వానిని స్వస్థ పరచుట (1)

## యోహాను 9:1-11

### ① పునర్విమర్శ

- నేర్చుకొనిన కథలను ఏ చిన్నారులైనా చెప్తారేమో చూడండి.
- ఎవరైనా గత వారము నేర్చుకొనిన కథలను ఎవరితోనైనా పంచుకున్నారా? ఏమి జరిగిందో వారు పంచుకొనునట్లు చూడండి.
- గత వారపు పరిశుద్ధాత్మ నడిపింపుకు నీవెలా స్పందించావు?

### ② ప్రారంభించుట

మీరు చేసిన చిలిపి పని ఏదైనా ఉన్నదా?

### ③ నేపథ్యం ⟶

### ④ బైబిల్ కథను చెప్పండి ⟶

### ⑤ మరలా చెప్పండి

**కథ పునర్విమర్శ:** ప్రశ్నలు, పూరించుట మరియు తప్పు ప్రకటనలను ఉపయోగించుట ద్వారా తిరిగి కథలోనికి వెళ్ళండి.

**వస్తువు(లు) (అనగా: స్కార్ఫ్, త్రాడు),** వారు కథను చెప్పుటకు ఎన్నిసార్లు వస్తువులను వాడుతున్నారో చూడండి. మరొక మార్గమేదనగా ప్రతి బృందమునకు 3 విభిన్న వస్తువులను ఇవ్వాలి మరియు కథను మరల తిరిగి చెప్పుటకు వారు వాటిని వాడవలెను.

### నేపథ్యం

ప్రజలు ఎందుకు రోగులుగా ఉంటున్నారనే విషయమును గురించి విభిన్న రీతులుగా నమ్ముతారు. కొంతమంది వారి తల్లిదండ్రులు చేసిన పాపముల వలన అని కొందరు నమ్ముతారు.

కొంతమంది మన స్వంత పాపముల వలన అని నమ్ముతారు. ఈ ప్రశ్నకు యేసు ఎలాంటి జవాబులిస్తారో చూద్దాము.

### బైబిల్ కథ

ఆయన మార్గమున పోవుచుండగా పుట్టు గ్రుడ్డియైన యొక మనుష్యుడు కనబడెను. ఆయన శిష్యులు బోధకుడా, వీడు గ్రుడ్డివాడై పుట్టుటకు ఎవడు పాపము చేసెను? వీడా, వీని కన్నవారా?

అని ఆయనను అడుగగాయేసు వీడైనను వీని కన్నవారైనను పాపము చేయలేదు గాని, దేవుని క్రియలు వీనియందు ప్రత్యక్షపరచబడుటకే వీడు గ్రుడ్డివాడుగా పుట్టెను.

పగలున్నంతవరకు నన్ను పంపినవాని క్రియలు మనము చేయుచుండవలెను; రాత్రి వచ్చుచున్నది, అప్పుడెవడును పనిచేయలేడు.

నేను ఈ లోకములో ఉన్నప్పుడు లోకమునకు వెలుగునని చెప్పెను. ఆయన ఇట్లు చెప్పి నేలమీద ఉమ్మివేసి, ఉమ్మితో బురదచేసి, వాని కన్నులమీద ఆ బురద పూసి నీవు సిలోయము కోనేటికి వెళ్లి అందులో కడుగు కొనుమని చెప్పెను. సిలోయమను మాటకు పంపబడిన వాడని అర్థము. వాడు వెళ్లి కడుగుకొని చూపు గలవాడై వచ్చెను.

(తరువాత పేజీలో కథ కొనసాగుతుంది)

## ⑥అన్వేషణ ప్రశ్నలు

- ఈరోజు కథలో మీరేమి ఇష్టపడ్డారు?
- ఈ కథలోని విభిన్న వ్యక్తులు ఎవరు?
- యేసు ఈ కథలో విభిన్న ప్రజలకు ఎలా స్పందించాడు? ఇది యేసును గురించి ఏమి చెప్తుంది?
- ఈరోజు కథలో అతి ప్రాముఖ్యమైన భాగమేది?
- యేసు గ్రుడ్డి వానితో ఏమి చేయమని చెప్పాడు?
- మీ కంటి మీద ఇతరులు మట్టిని పూసి వెళ్లి కోనేటిలో కడుక్కోమని చెప్తే మీరెలా భావిస్తారు? మీరెలా స్పందిస్తారు?
- దేవునికి నిజముగా ఏది ప్రాముఖ్యమైనదని మీరు భావిస్తున్నారు?
- ఈ కథ ద్వారా మీరు యేసు అనుచరుడుగా ఉండుటను గురించి ఏమి నేర్చుకున్నారు?

## ⑦వ్యక్తిగత స్పందన ప్రశ్నలు

- దేవుడు మీకు ఏదైనా చేయమని చెప్పినప్పుడు అది మీకు విభిన్నముగా అనిపించి ప్రజలు మిమ్మును చూసి నవ్వుతారని ఆలోచించారా?
- యేసు గ్రుడ్డి వానిని ఒకటి చేయమని చెప్పినట్లుగా అయన మిమ్మును కూడా ఏదైనా చేయమని అడుగుతున్నాడా?
- ఈరోజు మీరు యేసుకు ఏ విధముగా స్పందిస్తారు?

## బైబిల్ కథ (కొనసాగింపు)

కాబట్టి పొరుగువారును, వాడు భిక్షకుడని అంతకుముందు చూచినవారునువీడు కూర్చుండి భిక్ష మెత్తుకొనువాడు కాడా అనిరి.
వీడే అని కొందరును, వీడుకాడు, వీని పోలియున్న యొకడని మరికొందరును అనిరి; వాడైతేనేనే యనెను. వారు నీ కన్నులేలాగు తెరవబడెనని వాని నడుగగావాడుయేసు అను నొక మనుష్యుడు బురద చేసి నా కన్నులమీద పూసి నీవు సిలోయమను కోనేటికి వెళ్లి కడుగుకొనుమని నాతో చెప్పెను; నేను వెళ్లి కడుగుకొని చూపు పొందితిననెను.

## ⑧ముగింపు ఆశీర్వాదము

యేసు మన గురించి మరియు మన అవసరతలను గురించి శ్రద్ధ తీసుకుంటాడు. యేసు, మీరు మా గురించి శ్రద్ధ తీసుకోనుచుండగా ప్రతి చిన్న బిడ్డను స్పష్టపరచి ఆశీర్వదించండి.

# పుట్టు గ్రుడ్డి వానిని స్వస్థ పరచుట (౨)

## యోహాను 9:1-11

### ①పునర్విమర్శ

- నేర్చుకొనిన కథలను ఏ చిన్నారులైనా చెప్తారేమో చూడండి.
- ఎవరైనా గత వారము నేర్చుకొనిన కథలను ఎవరితోనైనా పంచుకున్నారా? ఏమి జరిగిందో వారు పంచుకొనునట్లు చూడండి.
- గత వారపు పరిశుద్ధాత్మ నడిపింపుకు నీవెలా స్పందించావు?

### ②ప్రారంభించుట

మీరు కృతజ్ఞత కలిగియుండునట్లు దేనితో జన్మించిన్నారు? ఎందుకు?

### ③నేపథ్యం ⟶

### ④బైబిల్ కథను చెప్పండి ⟶

### ⑤మరలా చెప్పండి

**కథ పునర్విమర్శ:** ప్రశ్నలు, పూరించుట మరియు తప్పు ప్రకటనలను ఉపయోగించుట ద్వారా తిరిగి కథలోనికి వెళ్ళండి.

**కథల పుస్తకాలు:** కథల పుస్తకములోని చిత్రములు మరియు / లేక మాటల ద్వారా కథను మరలా తిరిగి చెప్పవచ్చును. అడిషనల్ అపెండిక్స్ లో పిల్లలు ఎలా నూతన విధానములను సృష్టించగలరో చూడండి.

### నేపథ్యం

గత వారము మేము చెప్పిన కథను ఎవరు గుర్తుంచుకున్నారు? కథ చెప్పబడుతుండగా యేసు చేసిన దానికి మరియు ఆయనను అడిగిన దానికి ఆ మనుష్యుడు ఎలా స్పందించాడో వినండి. మీకు దేశ పటములను గురించి తెలిసినట్లయితే మీ తరగతి పిల్లలకు సిలోయము ఎక్కడుందో చెప్పండి.

### బైబిల్ కథ

ఆయన మార్గమున పోవుచుండగా పుట్టు గ్రుడ్డియైన యొక మనుష్యుడు కనబడెను. ఆయన శిష్యులు బోధకుడా, వీడు గ్రుడ్డివాడై పుట్టుటకు ఎవడు పాపము చేసెను? వీడా, వీని కన్నవారా?

అని ఆయనను అడుగగా యేసు వీడైనను వీని కన్నవారైనను పాపము చేయలేదు గాని, దేవుని క్రియలు వీనియందు ప్రత్యక్షపరచబడుటకే వీడు గ్రుడ్డివాడుగా పుట్టెను.

పగలున్నంతవరకు నన్ను పంపినవాని క్రియలు మనము చేయుచుండవలెను; రాత్రి వచ్చుచున్నది, అప్పుడెవడును పనిచేయలేడు.

నేను ఈ లోకములో ఉన్నప్పుడు లోకమునకు వెలుగునని చెప్పెను. ఆయన ఇట్లు చెప్పి నేలమీద ఉమ్మివేసి, ఉమ్మితో బురదచేసి, వాని కన్నులమీద ఆ బురద పూసి నీవు సిలోయము కోనేటికి వెళ్లి అందులో కడుగు కొనుమని చెప్పెను. సిలోయమను మాటకు పంపబడిన వాడని అర్థము. వాడు వెళ్లి కడుగుకొని చూపు గలవాడై వచ్చెను.

(తరువాత పేజీలో కథ కొనసాగుతుంది)

## ⑥అన్వేషణ ప్రశ్నలు

- ఈ కథలో మీరు దేనిని ఇష్టపడ్డారు?
- ఈ కథలో గ్రుడ్డివాడు ఎటువంటి మార్పులను అనుభవించాడు? అతడు దేనిని నమ్మాడు?
- మీరు యేసును గురించి ఏదైనా నూతన విషయాన్ని నేర్చుకున్నారా?
- కథ చెప్పబడుతుండగా మీరేమి ఉహించుకున్నారు? దానిని బట్టి మీరెలా భావించారు?
- ఈ కథలో మీరు గ్రుడ్డివాని హృదయం మరియు మనస్సులో ఏమి జరుగుతుందని మీరాలోచిస్తున్నారు? ఇది మీకు జరిగితే మీరెలా భావిస్తారు?
- దేవుడు మీలో మరియు మీ కుటుంబ సభ్యుల జీవితములో దేవేదేద్ఐనా ప్రత్యేకమైనదానిని చేసినట్లైతే మీరెలా స్పందిస్తారు?
- దేవుడు ఈ కథను బైబిల్‌లో ఎందుకు ఉంచాడని మీరనుకుంటున్నారు?
- ఈ కథ నుండి యేసు యొక్క అనుచరుడుగా ఉండుటను గురించి మీరేమీ నేర్చుకున్నారు?

## ⑦వ్యక్తిగత స్పందన ప్రశ్నలు

- దేవుడు మిమ్మల్ని ఏదైనా ఒక దానిని విభిన్నముగా చేయమని చెప్తే దానిని చేయుటకు మీరు సిద్ధమేనా?
- మీరు ఈ కథలో మీరేదై తే నేర్చుకున్నారో దానిని చేయమని పరిశుద్ధాత్ముడు చెప్పినట్లయితే మీరెలా భావిస్తారు?
- దేవుడు తన కథలో మిమ్మును ఒక భాగముగా ఉండమని చెప్తే మీరెలా స్పందిస్తారు?

## బైబిల్ కథ (కొనసాగింపు)

కాబట్టి పొరుగువారును, వాడు భిక్షకుడని అంతకుముందు చూచినవారునువీడు కూర్చుండి భిక్ష మెత్తుకొనువాడు కాడా అనిరి. వీడే అని కొందరును, వీడుకాడు, వీని పోలియున్న యొకడని మరికొందరును అనిరి; వాడైతేనేనేయనెను. వారు నీ కన్నులేలాగు తెరవబడెనని వాని నడుగగావాడుయేసు అను నొక మనుష్యుడు బురద చేసి నా కన్నులమీద పూసి నీవు సిలోయమను కోనేటికి వెళ్లి కడుగుకొనుమని నాతో చెప్పెను; నేను వెళ్లి కడుగుకొని చూపు పొందితిననెను

## ⑧ముగింపు ఆశీర్వాదము

దేవా నిన్ను చూసే కన్నులతో నన్ను ఆశీర్వదించండి. మీరెలా మా గురించి శ్రద్ధ కలిగి యుంటారో మరియు ఎలా మమ్మల్ని ప్రేమిస్తారనే విషయములో మేము గ్రుడ్డిగా ఉండము.

2016 Kids Around the World

# యేసు యాయీరు కుమార్తెను స్వస్థ పరచుట (1)

## లూకా 8:49-56

### ①పునర్విమర్శ

- నేర్చుకొనిన కథలను ఏ చిన్నారులైనా చెప్తారేమో చూడండి.
- ఎవరైనా గత వారము నేర్చుకొనిన కథలను ఎవరితోనైనా పంచుకున్నారా? ఏమి జరిగిందో వారు పంచుకొనునట్లు చూడండి.
- గత వారపు పరిశుద్ధాత్మ నడిపింపుకు నీవెలా స్పందించావు?

### ②ప్రారంభించుట

మీరు నిజముగా ఎప్పుడు గట్టిగా నవ్వారు?

### ③నేపథ్యం ⟶

### ④బైబిల్ కథను చెప్పండి ⟶

### ⑤మరలా చెప్పండి

**కథ పునర్విమర్శ:** ప్రశ్నలు, పూరించుట మరియు తప్పు ప్రకటనలను ఉపయోగించుట ద్వారా తిరిగి కథలోనికి వెళ్ళండి.

**త్రాడు ఆట –** 15 అడుగుల పొడవులో ఉన్న ఒక త్రాడును తీసుకొని దాని రెండు చివరలను ముడి వేయండి. చిన్నరులందరూ ఆ త్రాడును పట్టుకొని ఒక వృత్తముగా నిలబదవలెను. ఒక దిశలో ఆ త్రాడును పట్టుకొని కదులుతూ ఉండండి మీరు ఆపండి అని చెప్పినప్పుడు ఆ ముడికి దగ్గరలో ఉన్న వ్యక్తి కథలోని తరువాత భాగమును చెప్పాలి. కథ అంత చెప్పబడునంత వరకు దీనిని చేస్తూ ఉండండి.

### నేపథ్యం

యాయీరు అని పేరుగల యూదుల నాయకుడు ఉండేవాడు మరియు అతడు చనిపోతున్న అతని కుమార్తెను బ్రతికించుటకు తన ఇంటికి రమ్మని యేసును వేడుకున్నాడు. యేసు ఎక్కడికి వెళ్ళిన ప్రతి చోటా అనేకమంది జనసముహము ఆయనను అనుసరిస్తున్నారు.

అయన వారికీ దేవునిని గురించి అనేక విషయాలను బోధించుచు, అనేక అద్భుతములను, సూచక క్రియలను చేయుచు దయ్యములను వెళ్ళ గొట్టు చుండెను.

### బైబిల్ కథ

యేసు ఆ మాటవినిభయపడవద్దు, నమ్మికమాత్రముంచుము, ఆమె స్వస్థపరచబడునని అతనితో చెప్పియింటికి వచ్చినప్పుడు పేతురు యోహాను యాకోబు అను వారిని ఆ చిన్నదాని తలిదండ్రులను తప్ప మరెవరిని ఆయన లోపలికి రానియ్యలేదు. అందరును ఆమె నిమిత్తమై యేడ్చుచు రొమ్ము కొట్టుకొనుచుండగా, ఆయన వారితో ఏడ్వవద్దు, ఆమె నిద్రించుచున్నదే గాని చనిపోలేదని చప్పెను.

ఆమె చనిపోయెనని వారెరిగి ఆయనను అపహసించిరి. అయితే ఆయన ఆమె చెయ్యిపట్టుకొని చిన్నదానా, లెమ్మని చెప్పగా ఆమె ప్రాణము తిరిగి వచ్చెను గనుక వెంటనే ఆమె లేచెను.

(తరువాత పేజీలో కథ కొనసాగుతుంది)

## ⑥ అన్వేషణ ప్రశ్నలు

- కథలోని మీకు నచ్చిన ఉత్తమ భాగమేది?
- ప్రజలు తీసుకునే ఎంపికలు ఏవి? వారింకా ఏమి చేయగలరు? వారు తీసుకున్న నిర్ణయాలను బట్టి ఏమి జరుగుతుంది?
- అక్కడ ఉండునట్లు మీరు ఉహించాగాలరా? కథ చెప్పబడు తుండగా మీరేమి విన్నారు మరియు చుసియున్నారు?
- యాయీరు కళ్ళతో మరియు స్పందనల ద్వారా మీరు కథలోని వివిధ భాగములను గూర్చి ఆలోచించండి. ప్రతి భాగములో అతని భావనలేలా ఉన్నాయి? యాయీరు యొక్క మనస్సు మరియు హృదయములో ఏమి జరుగుతుంది?
- ఈ కథలోని కుమార్తెగా ఉహించుకున్నట్లితే – ఆమెకు ఈ అనుభవము ఎలా ఉంటుందని మీరనుకుంటున్నారు?
- మీ జీవితములో యేసు చేయాలనీ ఆశించిన అద్భుతము ఏది?
- నాకు యేసు అనగా ______________________

## ⑦ వ్యక్తిగత స్పందన ప్రశ్నలు

- మీరు ఎటువంటి పరిస్థితిలో యేసు సన్నిధి మీతో ఉన్నదని మీరు గ్రహించవలసి వచ్చింది?
- దేవుని కథలో మీరు ఎలా ఒక భాగమై యుండాలని దేవుడు ఆలోచించుచున్నాడు?
- ఇప్పుడు దేవుని ఆత్మ మీతో ఏమి చెప్తున్నాడు? ఈరోజు మీరు నేర్చుకున్న దాని నుండి మీరేమి చేయాలని ఆయన ఆశిస్తున్నాడు?

## బైబిల్ కథ (కొనసాగింపు)

అప్పుడాయన ఆమెకు భోజనము పెట్టుడని ఆజ్ఞాపించెను. ఆమె తలిదండ్రులు విస్మయము నొందిరి. అంతట ఆయను జరిగినది ఎవనితోను చెప్పవద్దని వారికాజ్ఞాపించెను.

## ⑧ ముగింపు ఆశీర్వాదము

యేసు సమస్తము మీద శక్తిని మరియు నియంత్రణను కలిగియున్నాడు. యేసు మీరిచ్చె ఆరోగ్యము మరియు జీవముతో నన్ను ఆశీర్వదించండి.

# యేసు యాయీరు కుమార్తెను స్వస్థ పరచుట (౨)

## లూకా 8:49-56

### ① పునర్విమర్శ

- నేర్చుకొనిన కథలను ఏ చిన్నారులైనా చెప్తారేమో చూడండి.
- ఎవరైనా గత వారము నేర్చుకొనిన కథలను ఎవరితోనైనా పంచుకున్నారా? ఏమి జరిగిందో వారు పంచుకొనునట్లు చూడండి.
- గత వారపు పరిశుద్ధాత్మ నడిపింపుకు నీవెలా స్పందించావు?

### ② ప్రారంభించుట

మీరు పొందిన సమాచారము నిజముగా మంచిదైన యెడల మీరెంతకాలము దానిని రహస్యముగా ఉంచగలరు?

### ③ నేపధ్యం ⟶

### ④ బైబిల్ కథను చెప్పండి ⟶

### ⑤ మరలా చెప్పండి

**కథ పునర్విమర్శ:** ప్రశ్నలు, పూరించుట మరియు తప్పు ప్రకటనలను ఉపయోగించుట ద్వారా తిరిగి కథలోనికి వెళ్ళండి.

**చేతి కదలికలు –** బైబిల్ కథను మరల చదివి బృందపు సభ్యులు కథలోని ప్రతి భాగమును జ్ఞాపక ముంచుకొనునట్లు విభిన్న చేతి కదలికను తెలియజేయవలెను. కథ యంతయు తిరిగి చెప్పా బడేంత వరకు మరికొన్ని చేతి కదలికలను కలపండి.

### నేపధ్యం

సమస్తమును నియంత్రించే శక్తిని యేసు కలిగి యున్నాడు. ఆయన అనేక మందిని విభిన్న రోగముల నుండి స్వస్థపరచియున్నాడు.

కానీ మతాధికారులు యేసును ఇష్టపడలేదు. కానీ ఒకరోజు ఒక మతాధికారి సహాయం కొరకు యేసు వద్దకు వచ్చియున్నాడు.

### బైబిల్ కథ

యేసు ఆ మాటవినిభయపడవద్దు, నమ్మికమాత్రముంచుము, ఆమె స్వస్థపరచబడునని అతనితో చెప్పియింటికి వచ్చినప్పుడు పేతురు యోహాను యాకోబు అను వారిని ఆ చిన్నదాని తలిదండ్రులను తప్ప మరెవరిని ఆయన లోపలికి రానియ్యలేదు. అందరును ఆమె నిమిత్తమై యేడ్చుచు రొమ్ము కొట్టుకొనుచుండగా, ఆయన వారితో ఏడ్వవద్దు, ఆమె నిద్రించుచున్నదే గాని చనిపోలేదని చప్పెను.

ఆమె చనిపోయెనని వారెరిగి ఆయనను అపహసించిరి. అయితే ఆయన ఆమె చెయ్యిపట్టుకొని చిన్నదానా, లెమ్మని చెప్పగా ఆమె ప్రాణము తిరిగి వచ్చెను గనుక వెంటనే ఆమె లేచెను.

(తరువాత పేజీలో కథ కొనసాగుతుంది)

## ⑥ అన్వేషణ ప్రశ్నలు

- ఈరోజు కథలో మీరేమి ఇష్టపడ్డారు?
- యేసు ఈ కథలోని వ్యక్తులతో ఎలా స్పందించాడు? ఇది యేసును గురించి ఏమి చెప్తుంది?
- ఈ కథ చెప్పబడుతుండగా మీరేమి ఉహించుకున్నారు?
- ఎవరైతే క్రీస్తును అనుసరిస్తారో వారు అయన కంటే గొప్ప కార్యములు చేస్తారని బైబిల్ చెప్తుంది. అది సాధ్యమని మీరనుకుంటున్నారా? మీరు చేయాలనీ దేవుడు ఆశించే ఆ గొప్ప పని ఏది?
- ఈరోజు మీరు యేసు వలె ఎంత ఎక్కువగా ఉండగలరు?
- మీరు యేసు వద్దకు వెళ్లి ఆయన సహాయం కొరకు అడగవలసిన అవసరత కలిగిన పరిస్థితి ఏది?

## ⑦ వ్యక్తిగత స్పందన ప్రశ్నలు

- ఈరోజు మీరు నేర్చుకున్న దాని నుండి పరిశుధత్మ దేవుడు మీతో ఏమి చెప్తున్నాడని మీరు భావిస్తున్నారు?
- ఈ వారము ఈ కథను మీరు ఎవరితో పంచు కుంటారు?

## బైబిల్ కథ (కొనసాగింపు)

అప్పుడాయన ఆమెకు భోజనము పెట్టుడని ఆజ్ఞాపించెను. ఆమె తలిదండ్రులు విస్మయము నొందిరి. అంతట ఆయను జరిగినది ఎవనితోను చెప్పవద్దని వారికాజ్ఞాపించెను.

## ⑧ ముగింపు ఆశీర్వాదము

ధనికుల నుండి బీదవారి వరకు యేసు అందరి యెడల శ్రద్ధ కల్గి యున్నాడు. యేసూ, మాకు సమస్యను కలిగించే దేని గురించైనా మీ వద్దకు వచ్చుటకు మాకు ఆశను కలిగించి మమ్ములను ఆశీర్వదించండి.

KIDStory

# జక్కయ్య యేసును చూచుటకు వచ్చెను (1)

## లూకా 19:1-10

### ①పునర్విమర్శ

- నేర్చుకొనిన కథలను ఏ చిన్నారులైనా చెప్తారేమో చూడండి.
- ఎవరైనా గత వారము నేర్చుకొనిన కథలను ఎవరితోనైనా పంచుకున్నారా? ఏమి జరిగిందో వారు పంచుకొనునట్లు చూడండి.
- గత వారపు పరిశుద్ధాత్మ నడిపింపుకు నీవెలా స్పందించావు?

### ②ప్రారంభించుట

మీరు ఒక దానిని చూడాలని ఆశించిన సమయంలో మీ ఎదుట ఒక ఎత్తైన వ్యక్తి ఉన్నందువలన మీరు చూడలేకపోయిన సంఘటన ఏదైనా ఉన్నదా? అది మీరు ఎలా భావించునట్లు చేసింది?

### ③నేపథ్యం ➞

### ④బైబిల్ కథను చెప్పండి ➞

### ⑤మరలా చెప్పండి

**కథ పునర్విమర్శ:** ప్రశ్నలను, తప్పు ప్రకటనలను సరిదిద్దుటను ఉపయోగించుట ద్వారా మరలా కథను పునర్విమర్శ చేయండి.

**బంతి ఆట –** "వెళ్ళు" అని మీతో చెప్పినప్పుడు, మీరు ఆపండి అని చెప్పేంత వరకు చిన్నరులు వృత్తములో బంతిని ప్రక్క వారికి అందిస్తూ ఉండాలి. బంతిని పట్టుకున్న వ్యక్తి కథలో తరువాత భాగమును చెప్పాలి. మీరు వెళ్ళు అని చెప్పినప్పుడు, మీరు ఆపండి అని చెప్పేంత వరకు బంతి ప్రక్కవారి అందిస్తూ ఉండాలి. లేక చిన్నారులు వారికిష్టమైన వారికి బంతిని అందించవచ్చు లేక విసిరి వేయవచ్చు మరియు వారు కథలో తరువాత భాగమును చెప్పవలెను.

### నేపథ్యం

యేసు ఈ లోకములో జీవించిన సమయములో సుంకపు గుత్తదారులు వారి ధనముతో ప్రజలను చాల మోసం చేసేవారు.

వారు కట్ట వలసినంత కంటే ఎక్కువ ధనమును వారి నుండి కట్టించుకొని ఆ ధనమును వారి కోసం దాచుకునే వారు. వారు ఈ విధముగా చేయుట ద్వారా ధనికులవ్వడం ద్వారా ప్రజలు వారిని ద్వేషించడం మొదలు పెట్టారు.

### బైబిల్ కథ

ఆయన సంచరించుచు యెరికో పట్టణములో ప్రవేశించి దానిగుండా పోవుచుండెను. ఇదిగో సుంకపు గుత్తదారుడును ధనవంతుడునైన జక్కయ్య అను పేరుగల ఒకడుయేసు ఎవరోయని చూడగోరెను గాని, పొట్టి వాడైనందున జనులు గుంపుకూడి యుండుట వలన చూడ లేకపోయెను. అప్పుడు యేసు ఆ త్రోవను రానై యుండెను గనుక అతడు ముందుగా పరుగెత్తి, ఆయనను చూచుటకు ఒక మేడి చెట్టెక్కెను. యేసు ఆ చోటికి వచ్చినప్పుడు, కన్నులెత్తి చూచిజక్కయ్యా త్వరగా దిగుము, నేడు నేను నీ యింట నుండవలసియున్నదని అతనితో చెప్పగా అతడు త్వరగా దిగి సంతోషముతో ఆయనను చేర్చుకొనెను. అందరు అది చూచి ఈయన పాపియైన మనుష్యునియొద్ద బసచేయ వెళ్లెనని చాల సణుగుకొనిరి. జక్కయ్య నిలువబడి ఇదిగో ప్రభువా, నా ఆస్తిలో సగము బీదలకిచ్చు చున్నాను; నేనెవనియొద్ద నైనను అన్యాయముగా దేనినైనను తీసికొనినయెడల అతనికి నాలుగంతలు మరల

(తరువాత పేజీలో కథ కొనసాగుతుంది)

## ⑥ అన్వేషణ ప్రశ్నలు

- మీరు ఈ కథలో ఏమి ఇష్టపడ్డారు?
- ఈ కథలో విభిన్న వ్యక్తులు ఎవరు?
- యేసు జక్కయ్యలో గుర్తించిన విభిన్న ఉద్రేకములేవి?
- కథ చెప్పబడుతుండగా మీరేమి ఊహించుకున్నారు? అది మీరు ఎలా భావించునట్లు చేసింది?
- యేసు మీ ఇంటికి రావాలని ఆశిస్తే మీరేమి చేస్తారు ఎలా భావిస్తారు?
- అయన వచ్చినట్లయితే యేసుకు ఏది ప్రముఖయమైనది?
- ఈ కథనుండి యేసు అనుచరుడుగా ఉండుటకు మీరేమి నేర్చుకున్నారు? మీరు ఈ వారము ఆయనకు విధేయత చూపుటకు మీరేదైనా ప్రత్యేకమైనది ఏదైనా ఉన్నదా?
- జక్కయ్య యేసును వ్యక్తిగతముగా చూడాలంటే అతడు ఏమి చేసియున్నాడు? మీరు యేసుతో వ్యక్తిగత సంబంధమును కలిగి యున్నారా? ఉన్నట్లయితే దానిని గురించి చెప్పండి. లేని ఎడలా మీరు ఎక్కువగా తెలుసుకోవాలనుకుంటున్నారా?
- యేసుకు సన్నిహితముగా ఉండాలంటే మీరేమి చేస్తారు?

## ⑦ వ్యక్తిగత స్పందన ప్రశ్నలు

- ఈ కథ దేవుని గురించి ఏమి చెప్తుంది?
- మీరు ఈరోజు నేర్చుకున్న దాని నుండి పరిశుద్ధాత్మ దేవుడు మీతో ఏమి చెప్తున్నాడని మీరు భావిస్తున్నారు?

## బైబిల్ కథ (కొనసాగింపు)

చెల్లింతునని ప్రభువుతో చెప్పెను. అందుకు యేసుఇతడును అబ్రాహాము కుమారుడే; ఎందుకనగా నేడు ఈ యింటికి రక్షణ వచ్చియున్నది. నశించిన దానిని వెదకి రక్షించుటకు మనుష్య కుమారుడు వచ్చెనని అతనితో చెప్పెను.

## ⑧ ముగింపు ఆశీర్వాదము

యేసూ, మాలో ప్రతి ఒక్కరినీ జక్కయ్య మిమ్మల్ని చూసినట్లు మేము కూడా ఎటువంటి పరిస్థితిలోనైనా మిమ్మును చూసే హృదయమును కలిగి యుండునట్లు ఆశీర్వదించండి.

# జక్కయ్య యేసును చూచుటకు వచ్చెను (౨)

## లూకా 19:1-10

### ① పునర్విమర్శ

- నేర్చుకొనిన కథలను ఏ చిన్నారులైనా చెప్తారేమో చూడండి.
- ఎవరైనా గత వారము నేర్చుకొనిన కథలను ఎవరితోనైనా పంచుకున్నారా? ఏమి జరిగిందో వారు పంచుకొనునట్లు చూడండి.
- గత వారపు పరిశుద్ధాత్మ నడిపింపుకు నీవెలా స్పందించావు?

### ② ప్రారంభించుట

మీరు వెళ్ళిన ఎత్తైన స్థలము ఏదైనా ఉన్నదా? ఎత్తైన స్థలము నుండి చుస్తే ఎలా ఉంటుంది?

### ③ నేపథ్యం ⟶

### ④ బైబిల్ కథను చెప్పండి ⟶

### ⑤ మరలా చెప్పండి

**కథ పునర్విమర్శ:** ప్రశ్నలను, తప్పు ప్రకటనలను సరిదిద్దుటను ఉపయోగించుట ద్వారా మరలా కథను పునర్విమర్శ చేయండి.

**దానిని నటించండి –** మీరు కొంత మంది చిన్నారులను పైకి రమ్మని చెప్పి మీరు కథ చెప్తుండగా దానిని నటించమని చెప్పండి. మీరు ఇద్దరు లేక ముగ్గురు చిన్నారులు కథ చెప్తుండగా ఇతరులు దానిని నటించునట్లు కూడా చూడవచ్చు.

### నేపథ్యం

ఇది యేసు జీవితములో దాదాపు చివరి వారము. అయన యెరూషలేమునకు వెళ్ళే దారిలో ఉన్నాడు కానీ అయన యెరికో అను పట్టణములో ఆగి యున్నాడు.

యేసు వెళ్ళే దారిలో మీరు జనసముహములో ఉన్నట్లు ఉహించుకోండి. మీరేమి చూస్తున్నారు, మీరేం వింటున్నారు?

### బైబిల్ కథ

ఆయన సంచరించుచు యెరికో పట్టణములో ప్రవేశించి దానిగుండా పోవుచుండెను. ఇదిగో సుంకపు గుత్తదారుడును ధనవంతుడునైన జక్కయ్య అను పేరుగల ఒకడుయేసు ఎవరోయని చూడగోరెనుగాని, పొట్టి వాడైనందున జనులు గుంపుకూడి యుండుట వలన చూడలేకపోయెను. అప్పుడు యేసు ఆ త్రోవను రానై యుండెను గనుక అతడు ముందుగా పరుగెత్తి, ఆయనను చూచుటకు ఒక మేడి చెట్టెక్కెను. యేసు ఆ చోటికి వచ్చినప్పుడు, కన్నులెత్తి చూచిజక్కయ్యా త్వరగా దిగుము, నేడు నేను నీ యింట నుండవలసియున్నదని అతనితో చెప్పగా అతడు త్వరగా దిగి సంతోషముతో ఆయనను చేర్చుకొనెను. అందరు అది చూచి ఈయన పాపియైన మనుష్యుని యొద్ద బసచేయవెళ్లెనని చాలా సణుగుకొనిరి. జక్కయ్య నిలువబడి ఇదిగో ప్రభువా, నా ఆస్తిలో సగము బీదలకిచ్చు చున్నాను; నేనెవనియొద్దనైనను అన్యాయముగా దేనినైనను తీసికొనినయెడల అతనికి నాలుగంతలు మరల

(తరువాత పేజీలో కథ కొనసాగుతుంది)

## ⑥ అన్వేషణ ప్రశ్నలు

- ఈ కథను గురించి మీరేమి ఇష్టపడ్డారు?
- జక్కయ్య ఎటువంటి ఎంపికలను చేసియున్నాడు? ఇంకా అతడు ఏమి చేయగలడు? అతడు తీసుకున్న నిర్ణయాల ద్వారా ఏమి జరిగింది?
- ఈ కథలో యేసును గురించి నీవేమి గుర్తించావు?
- నీవు అక్కడ ఉండునట్లు ఊహించాగాలవా? ఈ కథ చెప్పబడుతుండగా నీవేమి విన్నావు మరియు చూసియున్నావు?
- జక్కయ్య చెట్టు ఎక్కుట మీరు చూసి ఉంటె ఎలా స్పందించే వారు?
- మీరు జక్కయ్య వలె ఏయే మార్గాల్లో ఉన్నారు?
- నేను ఈ కథను వినిన తరువాత నేను ______________ చూసియున్నాను.
- జక్కయ్య యేసును వ్యక్తిగతముగా తెలుసుకోవాలని ఆశించియున్నాడు మరియు కేవలం ఆయనను చూచుటకు ఏమి చేయగలదో అంతయు చేసియున్నాడు. నీవు యేసుతో వ్యక్తిగత సంబంధమును కలిగి యున్నవా? అలా ఉన్నట్లయితే, దానిని గురించి చెప్పండి. లేని యెడల, మీరు ఇంకనూ తెలుసుకోవాలని ఆశిస్తున్నారా?
- ఈ కథ దేవుని గురించి ఏమి చెప్తుంది?

## ⑦ వ్యక్తిగత స్పందన ప్రశ్నలు

- ఈరోజు కథ ద్వారా, మీరు యేసును ఎలా ప్రేమించాలి మరియు ఎలా సేవించాలనే విషయములో మీలో ఎటువంటి మార్పును కలుగుజేసి యున్నది?
- ఈ వారము మీరు ఎవరితో ఈ కథను పంచుకుంటారు?

## బైబిల్ కథ (కొనసాగింపు)

చెల్లింతునని ప్రభువుతో చెప్పెను. అందుకు యేసు ఇతడును అబ్రాహాము కుమారుడే; ఎందుకనగా నేడు ఈ యింటికి రక్షణ వచ్చియున్నది. నశించినదానిని వెదకి రక్షించుటకు మనుష్య కుమారుడు వచ్చెనని అతనితో చెప్పెను.

## ⑧ ముగింపు ఆశీర్వాదము

యేసూ మిమ్మును మా జీవితములో ఎక్కువగా కోరుకొనే హృదయమును మాలో ప్రతి ఒక్కరికి ఇచ్చుట ద్వారా మమ్మును ఆశీర్వదించండి.

# యేసు విజయోత్సవముతో యెరూషలేములో ప్రవేశించుట (1)

## లూకా 19:29-41

### ①పునర్విమర్శ

- నేర్చుకొనిన కథలను ఏ చిన్నారులైనా చెప్తారేమో చూడండి.
- ఎవరైనా గత వారము నేర్చుకొనిన కథలను ఎవరితోనైనా పంచుకున్నారా? ఏమి జరిగిందో వారు పంచుకొనునట్లు చూడండి.
- గత వారపు పరిశుద్ధాత్మ నడిపింపుకు నీవెలా స్పందించావు?

### ②ప్రారంభించుట

మీరెప్పుడైనా ఒక జనసముహములో ఉన్నారా లేక చూసారా? అది ఎలా ఉంటుందో వివరించండి.

### ③నేపథ్యం ➞

### ④బైబిల్ కథను చెప్పండి ➞

### ⑤మరలా చెప్పండి

**కథ పునర్విమర్శ:** ప్రశ్నలను, తప్పు ప్రకటనలను సరిదిద్దుటను ఉపయోగించుట ద్వారా మరలా కథను పునర్విమర్శ చేయండి.

**త్రాడు ఆట –** 15 అడుగుల పొడవులో ఉన్న ఒక త్రాడును తీసుకొని దాని రెండు చివరలను ముడి వేయండి. చిన్నరులందరూ ఆ త్రాడును పట్టుకొని ఒక వృత్తముగా నిలబదవలెను. ఒక దిశలో ఆ త్రాడును పట్టుకొని కదులుతూ ఉండండి మీరు ఆపండి అని చెప్పినప్పుడు ఆ ముడికి దగ్గరలో ఉన్న వ్యక్తి కథలోని తరువాత భాగమును చెప్పాలి. కథ అంత చెప్పబడునంత వరకు దీనిని చేస్తూ ఉండండి.

### నేపథ్యం

యేసు ప్రజల కొరకు గొప్ప కార్యములను చేసి యున్నాడు. ఆయన చివరిసారిగా యెరూషలేమునకు వచ్చుచున్నాడు.

యేసు క్రీస్తు కాలములో, తమ రాజు వచ్చుచున్నాడు గనుక ప్రజలు అంజూరపు మట్టలు తీసుకొని దారిపొడుగునా తమ బట్టలు పరచియున్నారు.

### బైబిల్ కథ

తన శిష్యుల నిద్దరిని పిలిచి మీరు ఎదుటనున్న గ్రామమునకు వెళ్లుడి; అందులో మీరు ప్రవేశింపగానే కట్టబడియున్న ఒక గాడిద పిల్ల మీకు కనబడును; దానిమీద ఏ మనుష్యుడును ఎన్నడు కూర్చుండలేదు.

ఎవరైననుమీరెందుకు దీని విప్పు చున్నారని మిమ్ము నడిగినయెడల ఇది ప్రభువునకు కావలసియున్నదని అతనితో చెప్పుడని చెప్పి వారిని పంపెను. పంపబడిన వారు వెళ్లి, ఆయన తమతో చెప్పినట్టే కనుగొని ఆ గాడిదపిల్లను విప్పుచుండగా దాని యజమానులుమీరు, గాడిద పిల్లను ఎందుకు విప్పుచున్నారని వారి నడిగిరి.

అందుకు వారు ఇది ప్రభువునకు కావలసియున్నదనిరి. తరువాత వారు యేసునొద్దకు దానిని తోలుకొని వచ్చి, ఆ గాడిదపిల్ల మీద తమ బట్టలువేసి, యేసును దానిమీద ఎక్కించి, ఆయన వెళ్లుచుండగా తమ బట్టలు దారిపొడుగున పరచిరి.

ఒలీవలకొండ నుండి దిగుచోటికి ఆయన సమీపించు చున్నప్పుడు శిష్యుల సమూహమంతయు సంతోషించుచు ప్రభువు పేరట

(తరువాత పేజీలో కథ కొనసాగుతుంది)

## ⑥ అన్వేషణ ప్రశ్నలు

- ఈ కథలో విభిన్న ప్రజలు ఎవరు?
- మీరు కథలో దేనిని ఇష్టపడుతున్నారు?
- మీరు అక్కడ ఉన్నట్లు ఊహించాగాలరా? కథ చెప్పబడుతుండగా మీరేమి విన్నారు మరియు చుసియున్నారు?
- యేసు వేడుక జరుపుటకు మీరేమి చేయగలరు? మీరు యేసు కొరకు వేడుక జరుపుకొనునట్లు మీరు మరియు మీ కుటుంబమునకు ఏవైనా మర్గాలున్నాయా?
- యేసుకు వేడుక జరుపుటకు ఈరోజు మీనుండి యేసు ఏమి కోరుతున్నాడు?
- మీరు యేసును స్తుతించుటకు కొన్ని విషయాలు ఏవి?
- యేసును అనుసరించుటను గురించి ఈరోజు మీరేమి నేర్చుకున్నారు?

## ⑦ వ్యక్తిగత స్పందన ప్రశ్నలు

- ఈరోజు మీరు నేర్చుకున్న దాని నుండి, యేసు మీతో ఏమి చెప్తున్నాడని మీరు భావిస్తున్నారు?
- యేసు యొక్క అనుచరుడుగా ఉండుటకు మరియు ఆయన యందు నమ్మిక యుంచుట గురించి ఎవరైనా చెప్పగలరా? ఈరోజు మీరు నేర్చుకున్న దానినిబట్టి మీరు యేసును నమ్ముటకు ఇష్టపడుతున్నారా?
- మీకు తెలిసిన వారిలో ఎవరైనా ఈ కథను వినవలసిన అవసరత ఉన్నదా మరియు యేసు అనుచరుడు అనగా అర్థమేమి?

## బైబిల్ కథ (కొనసాగింపు)

వచ్చు రాజు స్తుతింపబడునుగాక పరలోకమందు సమాధానమును సర్వోన్నతమైన స్థలములలో మహిమయు ఉండునుగాక అని తాము చూచిన అద్భుతములన్నిటినిగూర్చి మహా శబ్దములో దేవుని స్తోత్రము చేయసాగిరి ఆ సమూహములో ఉన్న కొందరు పరిసయ్యులు బోధకుడా, నీ శిష్యులను గద్దింపుమని ఆయనతో చెప్పగాఆయన వారిని చూచి వీరు ఊరకుండిన యెడల ఈ రాళ్లు కేకలు వేయునని మీతో చెప్పుచున్నాననెను.

## ⑧ ముగింపు ఆశీర్వాదము

ఈ కథలోని ప్రజలు యేసును చూడాలని ఆశించినట్లుగా మీరు కూడా యేసును చూడవలేననే ఆశ కలిగిన హృదయాలను దేవుడు మీకు ఇచ్చునట్లు ఆయన మిమ్మును ఆశీర్వదించును గాక!

2016 Kids Around the World

# యేసు విజయోత్సవముతో యెరూషలేములో ప్రవేశించుట (౨)

## లూకా 19:29-41

### ①పునర్విమర్శ

- నేర్చుకొనిన కథలను ఏ చిన్నారులైనా చెప్తారేమో చూడండి.
- ఎవరైనా గత వారము నేర్చుకొనిన కథలను ఎవరితోనైనా పంచుకున్నారా? ఏమి జరిగిందో వారు పంచుకొనునట్లు చూడండి.
- గత వారపు పరిశుద్ధాత్మ నడిపింపుకు నీవెలా స్పందించావు?

### ②ప్రారంభించుట

ఎవరైనా ఎప్పుడైనా మీకొరకు ప్రత్యేకమైనది ఏదైనా చేసి యున్నారా? అది ఎలా ఉంటుందో వివరించంచి మరియు అది మిమ్మలని ఎలా భావించునట్లు చేసియున్నది?

### ③నేపథ్యం ⟶

### ④బైబిల్ కథను చెప్పండి ⟶

### ⑤మరలా చెప్పండి

**కథ పునర్విమర్శ:** ప్రశ్నలను, తప్పు ప్రకటనలను సరిదిద్దుటను ఉపయోగించుట ద్వారా మరలా కథను పునర్విమర్శ చేయండి.

**చిత్రలేఖనం –** మీ వద్ద వస్తువులునట్లైతే పిల్లలు చుసిన దానిని లేక కథ చెప్పినప్పుడు వారు ఇష్టపడిన దానిని గీయమని చెప్పండి. బృందములో మిగిలిన వారితో వారి చిత్రములను పంచుకొనుమని ప్రతి చిన్నారితో చెప్పండి. ఒకవేళ కథకు విభిన్నముగా ఉన్నట్లయితే, పిలలు వాటిని క్రమములు పెట్టునట్లు చూడండి. లేక, వేర్వేరు వారికీ వేర్వేరు చిత్రములను అప్పగించండి. కథను తిరిగి చెప్పునట్లు చిత్రములను క్రమములో అమర్చునట్లు చూడండి.

### నేపథ్యం

యేసు తన జీవితములోని చివరి వారమునకు వచ్చియున్నాడు. ఆయన యెరూషలేమునకు వచ్చుచుండగా ప్రజలు ఆయనను చూచుటకు ఎంతో ఉత్సాహముగా ఉన్నారు. ఏమి జరుగుతుందో చూద్దాము.

### బైబిల్ కథ

తన శిష్యుల నిద్దరిని పిలిచి మీరు ఎదుటనున్న గ్రామమునకు వెళ్లుడి; అందులో మీరు ప్రవేశింపగానే కట్టబడియున్న ఒక గాడిద పిల్ల మీకు కనబడును; దానిమీద ఏ మనుష్యుడును ఎన్నడు కూర్చుండలేదు.

ఎవరైననుమీరెందుకు దీని విప్పు చున్నారని మిమ్ము నడిగినయెడల ఇది ప్రభువునకు కావలసియున్నదని అతనితో చెప్పుడని చెప్పి వారిని పంపెను. పంపబడిన వారు వెళ్లి, ఆయన తమతో చెప్పినట్టే కనుగొని ఆ గాడిదపిల్లను విప్పుచుండగా దాని యజమానులుమీరు, గాడిద పిల్లను ఎందుకు విప్పుచున్నారని వారి నడిగిరి.

అందుకు వారు ఇది ప్రభువునకు కావలసియున్నదనిరి.తరువాత వారు యేసునొద్దకు దానిని తోలుకొని వచ్చి, ఆ గాడిదపిల్ల మీద తమ బట్టలువేసి, యేసును దానిమీద ఎక్కించి,ఆయన వెళ్లుచుండగా తమ బట్టలు దారిపొడుగున పరచిరి.

ఒలీవలకొండ నుండి దిగుచోటికి ఆయన సమీపించుచున్నప్పుడు శిష్యుల సమూహమంతయు సంతోషించుచు ప్రభువు పేరట

(తరువాత పేజీలో కథ కొనసాగుతుంది)

## ⑥అన్వేషణ ప్రశ్నలు

- ఈ కథను గురించి మీరేమి ఇష్టపడుతున్నారు
- ఈ కథలోని వ్యక్తులు ఏయే మార్గములలో ఒకేలాగా లేక విభిన్నముగా ఉంటారు?
- ఈ కథ చెప్పబడుతుండగా మీరేమి ఊహించుకుంటున్నారు? అది మిమ్మల్ని ఎలా భావించునట్లు చేస్తుంది?
- ఈ కథలో శిష్యుల హృదయములు మరియు మనస్సులలో ఏమి జరుగుతుందని మీరు ఆలోచిస్తున్నారు? చిన్నారుల వలె మీరు అక్కడ ఉన్నట్లయితే మీరెలా ఊహించు కుంటున్నారు?
- మీరు అక్కడ ఉన్నట్లయితే మీరేమి చేసి యుండేవారు?
- మీరు యేసుతో ఏమి చెప్పాలనుకుంటున్నారు? మీరు ఆయనకు సమస్త మహిమను ఎలా అందించాలను కుంటున్నారు?
- యేసు యేరూషలేమును చూసి ఎందుకు ఏడ్చాడు? యేసును ఏ విషయం చింతించునట్లు చేసింది?

## ⑦వ్యక్తిగత స్పందన ప్రశ్నలు

- ఈరోజు కథ ద్వారా మీరు యేసును ఎలా ప్రేమిస్తారు మరియు ఎలా సేవిస్తారనే విషయములో ఎటువంటి మార్పును మీరు కల్గి యుంటారు?
- యేసును గురించి ఈ కథ ఏమి చెప్తుంది?
- ఈ వారము మీరు ఈ కథను ఎవరితో పంచుకుంటారు?

## బైబిల్ కథ (కొనసాగింపు)

వచ్చు రాజు స్తుతింపబడునుగాక పరలోక మందు సమాధానమును సర్వోన్నతమైన స్థలములలో మహిమయు ఉండునుగాక అని తాము చూచిన అద్భుతములన్నిటిని గూర్చి మహా శబ్దములో దేవుని స్తోత్రము చేయసాగిరి ఆ సమూహములో ఉన్న కొందరు పరిసయ్యులు బోధకుడా, నీ శిష్యులను గద్దింపుమని ఆయనతో చెప్పగా ఆయన వారిని చూచి వీరు ఊరకుండిన యెడల ఈ రాళ్లు కేకలు వేయునని మీతో చెప్పుచున్నాననెను.

## ⑧ముగింపు ఆశీర్వాదము

ఈలోకములో యేసు కలిగియున్న ఉద్దేశ్యమును ప్రజలు అపార్థం చేసుకున్నారు. దేవుడు మీ యెడల కలిగియున్న ఆయన ఉద్దేశ్యమును తెలుసుకొనునట్లు దేవుడు మిమ్మును ఆశీర్వదించును గాక!

# యేసు పరలోకమునకు వెళ్ళుట (1)

KIDStory

## అపోస్తలుల కార్యములు 1:8-11; లూకా 24:52-53

### ①పునర్విమర్శ

- నేర్చుకొనిన కథలను ఏ చిన్నారులైనా చెప్తారేమో చూడండి.
- ఎవరైనా గత వారము నేర్చుకొనిన కథలను ఎవరితోనైనా పంచుకున్నారా? ఏమి జరిగిందో వారు పంచుకొనునట్లు చూడండి.
- గత వారపు పరిశుద్ధాత్మ నడిపింపుకు నీవెలా స్పందించావు?

### ②ప్రారంభించుట

మీరు నిజముగా సంతోషముగా ఉన్నప్పుడు మీ అనుభవాన్ని పంచుకోండి.

### ③నేపథ్యం ➞

### ④బైబిల్ కథను చెప్పండి ➞

### ⑤మరలా చెప్పండి

**కథ పునర్విమర్శ:** ప్రశ్నలను, తప్పు ప్రకటనలను సరిదిద్దుటను ఉపయోగించుట ద్వారా మరలా కథను పునర్విమర్శ చేయండి.

**బైబిల్ కథ ప్రసారం:** చిన్నారులను బృందములుగా విభజించండి. వారు నిర్ణయించబడిన ఒక స్థలమునకు వెళ్లి వెనక్కిరావాలి. వారు తిరిగి వచ్చేటప్పుడు కథలోని తరువాత భాగమును వారు పెద్దగా చెప్పాలి. అప్పుడు తరువాత వ్యక్తి ఆ స్థలమునకు వెళ్లి తిరిగి వచ్చే తప్పుడు కథలోని తరువాత భాగమును పెద్దగ అరుస్తూ చెప్పాలి ఆ విధముగా కథను ప్రతి బృందము కథను తిరిగి చెప్పునంత వరకు దీనిని కొనసాగించాలి.

### నేపథ్యం

యెరూషలేముకు వచ్చిన తరువాత మతాధికారులు యేసును చంపవలెనని ప్రణాళిక కలిగియున్నారు. వారు ఆయనను గురించి అబద్ధామాడారు మరియు ఆయనను సిలువకు మేకులతో కొట్టారు. కానీ మూడు రోజుల తరువాత ఎక్కడైతే ఆయనను సమాధి చేసారో అక్కడ అయన లేడు – ఆయన జీవించి యున్నాడు!

యేసు మరణము నుండి తిరిగి లేచాడు మరియు తన శిష్యులతో ఆయన 40 రోజులు ఉన్నాడు. ఆయన అక్కడనుండి వెళ్ళిన తరువాత వారితో ఉండునట్లు పరిశుద్ధాత్మని పంపుతానని చెప్పాడు.

### బైబిల్ కథ

అయినను పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునప్పుడు మీరు శక్తినొందెదరు గనుక మీరు యెరూషలేములోను, యూదయ సమరయ దేశముల యందంతటను భూదిగంతముల వరకును నాకు సాక్షులైయుందురని చెప్పెను. ఈ మాటలు చెప్పి, వారు చూచుచుండగా ఆయన ఆరోహణమాయెను, అప్పుడు వారి కన్నులకు కనబడకుండ ఒక మేఘము ఆయనను కొనిపోయెను. ఆయన వెళ్ళుచుండగా, వారు ఆకాశము వైపు తేరి చూచుచుండిరి. ఇదిగో తెల్లని వస్త్రములు ధరించుకొనిన యిద్దరు మనుష్యులు వారియొద్ద నిలిచి గలిలయ మనుష్యులారా, మీరెందుకు నిలిచి ఆకాశమువైపు చూచుచున్నారు? మీయొద్ద నుండి పరలోకమునకు చేర్చుకొన బడిన యీ యేసే,ఏ రీతిగా పరలోకమునకు వెళ్లుట మీరు చూచితిరో ఆ రీతిగానే ఆయన తిరిగి వచ్చునని వారితో చెప్పిరి.

వారు ఆయనకు నమస్కారము చేసి మహా ఆనందముతో యెరూషలేమునకు తిరిగి వెళ్లి యెడతెగక దేవాలయములో ఉండి దేవుని స్తోత్రము చేయుచుండిరి.

## ⑥అన్వేషణ ప్రశ్నలు

- మీరు ఈ కథలో ఏమి ఇష్టపడ్డారు?
- ఈ కథను గురించి మిమ్మును ఆశ్చర్యపరచిన విషయాలేవీ?
- పరలోకమునకు వెళ్తున్న యేసును చూస్తున్న శిష్యులను గురించి మీరేమి ఆలోచిస్తున్నారు? మీరక్కడ ఉన్నట్లయితే, మీ స్పందన ఎలా ఉంటుంది?
- యేసు పరలోకమునకు ఆరోహణమైన తరువాత, దూతలు శిష్యులను ఇంకా ఎందుకు నిలిచియున్నారని వారిని అడిగారు. యేసు మిమ్ములను ఇప్పుడు ఎక్కడికి వెళ్ళమని చెప్పియున్నాడు మరియు మీరు ఆయనను గురించి ఏమి విన్నారు? మీరెవరితో చెప్పాలని ఆశిస్తున్నారు?
- మీరు యేసును ఎలా అరాధించాలని ఆశిస్తున్నారు?
- ఈరోజు నేను యేసును గురించి ____________________

________________________________ నేర్చుకున్నాను.

## ⑦వ్యక్తిగత స్పందన ప్రశ్నలు

- మీరు ఈ కథను వినియుండగా యేసును ఏయే మార్గములలో అనుసరించాలని ఆశించారు?
- ఈరోజు కథ వలన, మీరు యేసును ప్రేమించుటలో మరియు సేవించుటలో ఎటువంటి మార్పులు చేయగలరు?
- దేవుడు తన కథలో మీరెటు వంటి భాగమును కలిగి యుండవలెనని దేవుడు ఆశిస్తున్నాడు?

## బైబిల్ కథ (కొనసాగింపు)

## ⑧ముగింపు ఆశీర్వాదము

యేసు సన్నిధిలో ఉండుట మన హృదయములను స్తుతులతో నింపుతుంది. దేవా, నిన్ను స్తుతించే నిండు హృదయములతో మమ్మల్ని ఆశీర్వదించండి.

# యేసు పరలోకమునకు వెళ్ళుట (౨)

## అపోస్తలుల కార్యములు 1:8-11; లూకా 24:52-53

### ①పునర్విమర్శ

- నేర్చుకొనిన కథలను ఏ చిన్నారులైనా చెప్తారేమో చూడండి.
- ఎవరైనా గత వారము నేర్చుకొనిన కథలను ఎవరితోనైనా పంచుకున్నారా? ఏమి జరిగిందో వారు పంచుకొనునట్లు చూడండి.
- గత వారపు పరిశుద్ధాత్మ నడిపింపుకు నీవెలా స్పందించావు?

### ②ప్రారంభించుట

మీ స్నేహితులు లేక కుటుంబ సభ్యులు ఎవరైనా మిమ్మల్ని విడిచి వెళ్ళారా? అది మీకెలా అనిపిస్తుంది?

### ③నేపథ్యం ⟶

### ④బైబిల్ కథను చెప్పండి ⟶

### ⑤మరలా చెప్పండి

**కథ పునర్విమర్శ:** ప్రశ్నలను, తప్పు ప్రకటనలను సరిదిద్దుటను ఉపయోగించుట ద్వారా మరలా కథను పునర్విమర్శ చేయండి.

**చిత్రలేఖనం –** మీ వద్ద వస్తువులునట్లైతే పిల్లలు చూసిన దానిని లేక కథ చెప్పినప్పుడు వారు ఇష్టపడిన దానిని గీయమని చెప్పండి. బృందములో మిగిలిన వారితో వారి చిత్రములను పంచుకొనుమని ప్రతి చిన్నారితో చెప్పండి. ఒకవేళ కథకు విభిన్నముగా ఉన్నట్లయితే, పిలలు వాటిని క్రమములు పెట్టునట్లు చూడండి. లేక, వేర్వేరు వారికీ వేర్వేరు చిత్రములను అప్పగించండి. కథను తిరిగి చెప్పునట్లు చిత్రములను క్రమములో అమర్చునట్లు చూడండి.

### నేపథ్యం

యేసు సిలువవేయబడి సమాధిలో పెట్టబడినప్పటికీ, అయన తిరిగి లేచాడు మరియు సజీవుడుగా ఉన్నాడు! కొంతమంది ప్రజలు ఆయన ఇక మరణించడని తెలుసుకొని చాల ఉత్సాహముతో నింపబడ్డారు. మరి కొందరు ఆయన మరణించడం చుసియున్నారు కాబట్టి ఇదెలా సాధ్యమని సందేహించారు.

యేసు తిరిగి పరలోకమునకు ఆరోహనమవ్వక మునుపు 40 రోజులు వారితో ఉన్నాడు.

### బైబిల్ కథ

అయినను పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునప్పుడు మీరు శక్తినొందెదరు గనుక మీరు యెరూషలేములోను, యూదయ సమరయ దేశముల యందంతటను భూదిగంతముల వరకును నాకు సాక్షులైయుందురు. ఈ మాటలు చెప్పి, వారు చూచుచుండగా ఆయన ఆరోహణమాయెను, అప్పుడు వారి కన్నులకు కనబడకుండ ఒక మేఘము ఆయనను కొనిపోయెను. ఆయన వెళ్లుచుండగా, వారు ఆకాశము వైపు తేరి చూచు చుండిరి. ఇదిగో తెల్లని వస్త్రములు ధరించుకొనిన యిద్దరు మనుష్యులు వారియొద్ద నిలిచి గలిలయ మనుష్యులారా, మీరెందుకు నిలిచి ఆకాశము వైపు చూచుచున్నారు? మీయొద్దనుండి పరలోకమునకు చేర్చుకొనబడిన యీ యేసే,ఏ రీతిగా పరలోకమునకు వెళ్లుట మీరు చూచితిరో ఆ రీతిగానే ఆయన తిరిగి వచ్చునని వారితో చెప్పిరి.

వారు ఆయనకు నమస్కారము చేసి మహా ఆనందముతో యెరూషలేమునకు తిరిగి వెళ్లి యెడతెగక దేవాలయములో ఉండి దేవుని స్తోత్రము చేయుచుండిరి.

## ⑥ అన్వేషణ ప్రశ్నలు

- ఈరోజు కథలో మీరు గుర్తించిన విషయాలేవీ?
- మీరక్కడ ఉన్నట్లు ఉహించగలరా? ఆ కథ చెప్పబడుతుండగా మీరేమి విన్నారు మరియు చూసారు?
- మీరు అక్కడ నిలబడి యున్న శిష్యులలో ఒకరైతే మీరెలాంటి అనుభూతిని కలిగి యుంటారు?
- ఇది మీ జీవితములో సంభవించినట్లైతే ఆ తరువాత మీరేమి చేస్తారు? మీరెవరితో చెప్తారు? మీరు వారితో ఎం చెప్తారు?
- ఈ కథ ద్వారా దేవుడు ____________________ అని నేను తెలుసుకున్నాను.

## ⑦ వ్యక్తిగత స్పందన ప్రశ్నలు

- ఈ కథ నుండి మీరు యేసు యొక్క అనుచరుడుగా ఉండుటను గురించి మీరేమి నేర్చుకున్నారు? ఈ వారము మీరు ప్రత్యేకముగా విధేయత చూపవలసిన దేదైనా ఉన్నదా?
- ఈరోజు మీరు దేవునికి మరియు యేసుకు ఎలా స్పందిస్తారు?
- ఈ కథను మీరు ఈ వారము ఎవరితో పంచుకుంటారు

## బైబిల్ కథ (కొనసాగింపు)

## ⑧ ముగింపు ఆశీర్వాదము

దేవా, మీలో పూర్తిగా విశ్వసముంచే హృదయములు మరియు మనస్సులతో మమ్ము ను ఆశీర్వదించండి.

# యేసు సౌలును ఎన్నుకున్నాడు (1)

## అపోస్తలుల కార్యములు 9:3-18

### ①పునర్విమర్శ

- నేర్చుకొనిన కథలను ఏ చిన్నారులైనా చెప్తారేమో చూడండి.
- ఎవరైనా గత వారము నేర్చుకొనిన కథలను ఎవరితోనైనా పంచుకున్నారా? ఏమి జరిగిందో వారు పంచుకొనునట్లు చూడండి.
- గత వారపు పరిశుద్ధాత్మ నడిపింపుకు నీవెలా స్పందించావు?

### ②ప్రారంభించుట

మీరు యేసును అనుసరించుటకు నిర్ణయం తీసుకున్నారా? అది ఎప్పుడు జరిగిందో మీరు చెప్పగలరా?

### ③నేపథ్యం ⟶

### ④బైబిల్ కథను చెప్పండి ⟶

### ⑤మరలా చెప్పండి

**కథ పునర్విమర్శ:** ప్రశ్నలను, తప్పు ప్రకటనలను సరిదిద్దుటను ఉపయోగించుట ద్వారా మరలా కథను పునర్విమర్శ చేయండి.

**హాస్యపు పట్టీ –** ప్రతి చిన్నారికీ ఒక పేపరు షీట్ ఇవ్వండి. వారు దానిని సగముగా మడత పెట్టనివ్వండి, తరువాత, దానిని మరలా సగానికి మడత పెట్టండి మరియు మూడవ సారి కుడా అలాగే చేయండి. మీరు పేపరును తెరచినప్పుడు ఆ కాగితములో 8 బాక్సులు ఉండవలెను. బైబిల్ కథలోని ప్రతి సన్నివేశము లేక క్రియను ప్రతి చిన్నారి ప్రతి బాక్సులో ఒక సాధారణ చిత్రము గీయాలి లేక ఒక వస్తువును ఉంచాలి. ఈ హాస్యపు పట్టీలను ఉపయోగించి చిన్నారులు కథను తిరిగి చెప్పునట్లు చూడండి.

### నేపథ్యం

ప్రజలు యేసునందు నమ్మిక యుంచుచు ఆయనను అనుసరిస్తున్నందున యూదా మతాధికారులు ఎంతో నిరాశ చెందారు. వారు హింసించడం మొదలు పెట్టారు అనగా వారు యేసును అనుసరించుట అపవలేనని ఆశిస్తూ వారిని శిక్షించడం మొదలు పెట్టారు.

అది పని చేస్తుందని మీరు అనుకుంటున్నారా? దేవుడు దానిని చేస్తాడని మనము విందాము.

### బైబిల్ కథ

అతడు (సౌలు) ప్రయాణము చేయుచు దమస్కుదగ్గరకు వచ్చినప్పుడు, అకస్మాత్తుగా ఆకాశము నుండి యొక వెలుగు అతనిచుట్టు ప్రకాశించెను. అప్పుడతడు నేలమీదపడి సౌలా, సౌలా, నీవేల నన్ను హింసించుచున్నావని తనతో ఒక స్వరము పలుకుట వినెను. ప్రభువా, నీవెవడవని అతడడుగగా ఆయననేను నీవు హింసించు చున్న యేసును; లేచి పట్టణములోనికి వెళ్లుము, అక్కడ నీవు ఏమి చేయవలెనో అది నీకు తెలుపబడునని చెప్పెను. అతనితో ప్రయాణము చేసిన మనుష్యులు ఆ స్వరము వినిరి గాని యెవనిని చూడక మౌనులై నిలువబడిరి. సౌలు నేలమీదనుండి లేచి కన్నులు తెరచినను ఏమియు చూడలేక పోయెను గనుక వారతని చెయ్యి పట్టుకొని దమస్కులోనికి నడిపించిరి. అతడు మూడు దినములు చూపులేక అన్నపానము లేమియు పుచ్చుకొనకుండెను. దమస్కులో అననీయ అను ఒక శిష్యుడుండెను. ప్రభువు దర్శనమందు అననీయా, అని అతనిని పిలువగా అతడు ప్రభువా, యిదిగో

(తరువాత పేజీలో కథ కొనసాగింపు)

## ⑥ అన్వేషణ ప్రశ్నలు

- ఈ కథలో మీకు బాగా గుర్తున్న విషయం ఏది?
- సౌలు కొరకు దేవుడు కలిగియున్న పని ఏమిటి?
- సౌలు యేసుకు ఎలా స్పందించాడు?
- కథ చెప్పబడుతుండగా మీరు దేనిని గురించి ఆశ్చర్యపడ్డారు? అది సౌలు విషయంలోనా ? అననీయా విషయంలోనా?
- మీరు సౌలు ఐన యెడల మీరెలా స్పందిస్తారు? దేవుడు మీ మనస్సును ఆయన వైపు త్రిప్పుటకు దేవుడెలా ప్రయత్నిస్తున్నాడు? ఒకవేళ మీరు దమస్కులోని ప్రజలైనట్లితే, మీరు యేసు అనుచరుడు కాబట్టి మిమ్మల్ని గాయపరచుటకు ఒకరు వస్తున్నట్లైతే మీరెలా స్పందిస్తారు?
- యేసు మీ కొరకు కలిగియున్న పనిని గురించి తెలుసుకోండి. (మీరు చిన్నారుల మీద చేతులుంచి వారి కొరకు ప్రార్థించండి).
- ఈరోజు మీరు యేసును గురించి ఏమి నేర్చుకున్నారు?

## ⑦ వ్యక్తిగత స్పందన ప్రశ్నలు

- ఈరోజు కథ వలన మీరు విభిన్నముగా ఎలా జీవించగలరు?
- ఈ కథను వినుట నుండి పరిశుద్ధాత్మ దేవుడు మిమ్మును ఏమి అడుగుతున్నట్లు మీరెలా భావిస్తున్నారు?

## బైబిల్ కథ (కొనసాగింపు)

నేనున్నాననెను. అందుకు ప్రభువు నీవు లేచి, తిన్ననిదనబడిన వీధికి వెళ్లి, యూదా అనువాని యింట తార్సువాడైన సౌలు అనువానికొరకు విచారించుము; ఇదిగో అతడు అననీయ అను నొక మనుష్యుడు లోపలికివచ్చి, తాను దృష్టిపొందునట్లు తలమీద చేతులుంచుట చూచి యున్నాడని చెప్పెను. అందుకు అననీయ ప్రభువా, యీ మనుష్యుడు యెరూషలేములో నీ పరిశుద్ధులకు ఎంతో కీడు చేసి యున్నాడని అతనిగూర్చి అనేకులవలన వింటిని. ఇక్కడను నీ నామమునుబట్టి ప్రార్థనచేయు వారినందరిని బంధించుటకు అతడు ప్రధానయాజకులవలన అధికారము పొంది యున్నాడని ఉత్తరమిచ్చెను. అందుకు ప్రభువునీవు వెళ్లుము, అన్యజనుల యెదుటను రాజుల యెదుటను ఇశ్రాయేలీయుల యెదుటను నా నామము భరించుటకు ఇతడు నేను ఏర్పరచుకొనిన సాధనమై యున్నాడు. ఇతడు నా నామముకొరకు ఎన్ని శ్రమలను అనుభవింపవలెనో నేను ఇతనికి చూపుదునని అతనితో చెప్పెను. అననీయ వెళ్లి ఆ యింట ప్రవేశించి, అతని మీద చేతులుంచి సౌలా, సహోదరుడా నీవు వచ్చిన మార్గములో నీకు కనబడిన ప్రభువైన యేసు, నీవు దృష్టి పొంది, పరిశుద్ధాత్మతో నింపబడునట్లు నన్ను పంపియున్నాడని చెప్పెను అప్పుడే అతని కన్నులనుండి పొరలవంటివి రాలగా దృష్టికలిగి, లేచి బాప్తిస్మము పొందెను; తరువాత ఆహారము పుచ్చుకొని బలపడెను.

## ⑧ ముగింపు ఆశీర్వాదము

ప్రభువా, మీరు ప్రతి ఒక్కరి యెడల కలిగియున్న ప్రణాళికలు వారు చూచే సామర్థ్యమును కలిగి యుండునట్లు ప్రతి ఒక్కరినీ ఆశీర్వదించండి.

KIDStory

# యేసు సౌలును ఎన్నుకున్నాడు (౨)

## అపోస్తలుల కార్యములు 9:3-18

### ①పునర్విమర్శ

- నేర్చుకొనిన కథలను ఏ చిన్నారులైనా చెప్తారేమో చూడండి.
- ఎవరైనా గత వారము నేర్చుకొనిన కథలను ఎవరితోనైనా పంచుకున్నారా? ఏమి జరిగిందో వారు పంచుకొనునట్లు చూడండి.
- గత వారపు పరిశుద్ధాత్మ నడిపింపుకు నీవెలా స్పందించావు?

### ②ప్రారంభించుట

మీరు దేవునిని ఏదైనా ప్రశ్న అడగాలనుకుంటే అది ఏమిటి?

### ③నేపథ్యం ⟶

### ④బైబిల్ కథను చెప్పండి ⟶

### ⑤మరలా చెప్పండి

**కథ పునర్విమర్శ:** ప్రశ్నలను, తప్పు ప్రకటనలను సరిదిద్దుటను ఉపయోగించుట ద్వారా మరలా కథను పునర్విమర్శ చేయండి.

**దానిని నటించండి:** చిన్నారులలో ప్రతి ఒక్కరికీ విభిన్న పాత్రలు పోషించే బాధ్యతను అప్పగించండి. వాస్తవానికి కథను నటించే ముందు వారు ప్రాక్టీస్ చేయనివ్వండి. కథ చెప్పే వ్యక్తి కావాలనుకునే ఒకటి లేదా ఇద్దరు పిల్లలు ఉన్నారా అని చూడండి, ఇతర పిల్లలు దీనిని ప్రదర్శిస్తారు.

### నేపథ్యం

దేవుని ప్రేమ ఎంతో గొప్పది. ఆయన తనను గురించి ప్రజలు తెలుసుకోవాలని ఆశిస్తున్నాడు మరియు మనము దానిని అర్థం చేసుకొనునట్లు కొన్ని విభిన్నమైన విషయాలను చేసియున్నాడు.

కొన్నిసార్లు మరియొక వ్యక్తి యొక్క దయ ద్వారా రావచ్చు, కొన్నిసార్లు అది అయన సృష్టి యొక్క అద్భుతము నుండి రావచ్చు, మరి కొందరికి ఇది దేవుని వాక్యమును వినుట ద్వారా రావచ్చు. కొన్నిసార్లు ఈరోజు కథ వలె అసాధారణ మార్గముల వలె జరుగవచ్చు.

### బైబిల్ కథ

అతడు ప్రయాణము చేయుచు దమస్కు దగ్గరకు వచ్చినప్పుడు, అకస్మాత్తుగా ఆకాశమునుండి యొక వెలుగు అతనిచుట్టు ప్రకాశించెను. అప్పుడతడు నేలమీదపడి సౌలా, సౌలా, నీవేల నన్ను హింసించుచున్నావని తనతో ఒక స్వరము పలుకుట వినెను. ప్రభువా, నీవెవడవని అతడడుగగా ఆయన నేను నీవు హింసించు చున్న యేసును; లేచి పట్టణములోనికి వెళ్లుము, అక్కడ నీవు ఏమి చేయవలెనో అది నీకు తెలుపబడునని చెప్పెను. అతనితో ప్రయాణము చేసిన మనుష్యులు ఆ స్వరము వినిరి గాని యెవనిని చూడక మౌనులై నిలువ బడిరి. సౌలు నేలమీద నుండి లేచి కన్నులు తెరచినను ఏమియు చూడలేక పోయెను గనుక వారతని చెయ్యి పట్టుకొని దమస్కులోనికి నడిపించిరి. అతడు మూడు దినములు చూపులేక అన్నపానము లేమియు పుచ్చుకొన కుండెను. దమస్కులో అననీయ అను ఒక శిష్యుడుండెను. ప్రభువు దర్శనమందు అననీయా, అని అతనిని పిలువగా అతడు ప్రభువా,

(తరువాత పేజీలో కథ కొనసాగింపు)

## ⑥అన్వేషణ ప్రశ్నలు

- ఈరోజు కథలో మీరు ఎక్కువగా దేనిని ఇష్టపడ్డారు?
- ప్రజలు ఎటువంటి ఎంపికలు చేసియున్నారు? వారింకా ఏమి చేయగలరు? వారు తీసుకున్న నిర్ణయాల ద్వారా ఏమి జరిగింది?
- సౌలు జీవితములో ఎటువంటి మార్పులు సంభవించాయి?
- మీరు అక్కడ ఉన్నట్లు ఊహించగలరా? కథ చెప్పబడుతుండగా మీరేమి విన్నారు మరియు చుసియున్నారు?
- ఈ కథలో సౌలు హృదయములో మరియు మనస్సులో ఏమి జరుగుతుంది? (అతడు అనుభవించిన ఉద్రేకములను గురించి ఈ కథ మాట్లాడుతున్న ప్రతి భాగమును గురించి మీరు తెలుసుకొని ఉంటారు). అననీయ గురించి ఏమిటి?
- దేవుడు ఈ కథను బైబిల్‌లో ఎందుకు ఉంచాడని మీరనుకుంటున్నారు?
- ఈ కథ దేవుని గురించి ఏమి చెప్తుంది?

## ⑦వ్యక్తిగత స్పందన ప్రశ్నలు

- ఏయే విధాలుగా దేవుడు మీధ్యాసను తన వైపు త్రిప్పుటకు ప్రయత్నిస్తున్నాడు? ఆయన మిమ్మును ఏమి అడుగుతున్నాడు? ఏయే విధాలుగా ఇది మీకు చాల కష్ట తరముగా ఉన్నది?
- ఈ కథ మనకు దేవుని గురించి ఏమి చెప్తుంది?
- పరిశుద్ధాత్మ దేవుడు మీతో ఇప్పుడు ఏమి చెప్తున్నాడు?

### బైబిల్ కథ (కొనసాగింపు)

యిదిగో నేనున్నాననెను. అందుకు ప్రభువు నీవు లేచి, తిన్ననిదనబడిన వీధికి వెళ్లి, యూదా అనువాని యింట తార్సువాడైన సౌలు అనువాని కొరకు విచారించుము; ఇదిగో అతడు ప్రార్థనచేయుచున్నాడు. మరియు అతడు అననీయ అను నొక మనుష్యుడు లోపలికివచ్చి, తాను దృష్టిపొందునట్లు తలమీద చేతులుంచుట చూచి యున్నాడని చెప్పెను. అందుకు అననీయ ప్రభువా, యీ మనుష్యుడు యెరూషలేములో నీ పరిశుద్ధులకు ఎంతో కీడు చేసి యున్నాడని అతనిగూర్చి అనేకులవలన వింటిని. ఇక్కడను నీ నామమును బట్టి ప్రార్థనచేయు వారినందరిని బంధించుటకు అతడు ప్రధాన యాజకుల వలన అధికారము పొంది యున్నాడని ఉత్తరమిచ్చెను. అందుకు ప్రభువునీవు వెళ్లుము, అన్యజనుల యెదుటను రాజుల యెదుటను ఇశ్రాయేలీయుల యెదుటను నా నామము భరించుటకు ఇతడు నేను ఏర్పరచుకొనిన సాధనమై యున్నాడు. ఇతడు నా నామముకొరకు ఎన్ని శ్రమలను అనుభవింపవలెనో నేను ఇతనికి చూపుదునని అతనితో చెప్పెను. అననీయ వెళ్లి ఆ యింట ప్రవేశించి, అతని మీద చేతులుంచి సౌలా, సహోదరుడా నీవు వచ్చిన మార్గములో నీకు కనబడిన ప్రభువైన యేసు, నీవు దృష్టి పొంది, పరిశు ద్ధాత్మతో నింపబడునట్లు నన్ను పంపియున్నాడని అతనితో చెప్పెను. అప్పుడే అతని కన్నులనుండి పొరలవంటివి రాలగా దృష్టి కలిగి, లేచి బాప్తిస్మము పొందెను; తరువాత ఆహారము పుచ్చుకొని బలపడెను.

## ⑧ముగింపు ఆశీర్వాదము

దేవా, ప్రతి ఒక్కరూ వారి జీవిత కాలమంతయు మిమ్మును అనుసరించాలనే వాంఛతో మిమ్మును ప్రేమించే సున్నిత హృదయముతో వారిని ఆశీర్వదించండి.

# తబిత తిరిగి జీవమును పొందుకొనుట (1)

## అపోస్తలుల కార్యములు 9:36-42

### ① పునర్విమర్శ

- నేర్చుకొనిన కథలను ఏ చిన్నారులైనా చెప్తారేమో చూడండి.
- ఎవరైనా గత వారము నేర్చుకొనిన కథలను ఎవరితోనైనా పంచుకున్నారా? ఏమి జరిగిందో వారు పంచుకోనునట్లు చూడండి.
- గత వారపు పరిశుద్ధాత్మ నడిపింపుకు నీవెలా స్పందించావు?

### ② ప్రారంభించుట

మీకెవరైనా ఒక మంచి కార్యమును మీకోరకు జరిగించి యున్నారా? వారేమి చేసి యున్నారు?

### ③ నేపథ్యం ⟶

### ④ బైబిల్ కథను చెప్పండి ⟶

### ⑤ మరలా చెప్పండి

**కథ పునర్విమర్శ:** ప్రశ్నలను, తప్పు ప్రకటనలను సరిదిద్దుటను ఉపయోగించుట ద్వారా మరలా కథను పునర్విమర్శ చేయండి.

**వరుసలో నిలబెట్టండి –** ఎత్తు, వయస్సు, పుట్టిన రోజు, లేక మొదటి లేక చివరి పేరులోని అక్షర క్రమంలో చిన్నారులను నిలబెట్టండి. మొదటి వ్యక్తి కథలోని మొదటి సంఘటనను పంచుకొనుటతో ప్రారంభించును. రెండవ వ్యక్తి కథలోని తరువాత అంశాన్ని పంచుకుంటారు, ఆ విధముగా కథ తిరిగి పూర్తిగా ముగింపు వరకుకొనసాగుతుంది.

### నేపథ్యం

యేసు తిరిగి పరలోకమునకు వెళ్ళాడు. ఆయనను ఎవరైతే నమ్మి అనుసరిస్తారో వారికి ఆయన తన శక్తిని మరియు అధికారమును అనుగ్రహించును.

శిష్యులు లేక అనుచరుల్లో మొదటివాడు పేతురు. యేసు ద్వారా అతడు పొందుకొని యున్న శక్తిని ఎలా ఉపయోగించుకున్నాడో చూద్దాము.

### బైబిల్ కథ

మరియు యొప్పేలో తబితా అను ఒక శిష్యురాలు ఉండెను; ఆమెకు భాషాంతరమున దొర్కా అని పేరు. ఆమె సత్ క్రియలను ధర్మకార్యములను బహుగా చేసి యుండెను.

ఆ దినములయందామె కాయిలాపడి చని పోగా, వారు శవమును కడిగి మేడ గదిలో పరుండ బెట్టిరి.

లుద్ద యొప్పేకు దగ్గరగా ఉండుటచేత పేతురు అక్కడ ఉన్నాడని శిష్యులు విని, అతడు తడవు చేయక తమయొద్దకు రావలెనని వేడుకొనుటకు ఇద్దరు మనుష్యులను అతని యొద్దకు పంపిరి. పేతురు లేచి వారితోకూడ వెళ్లి అక్కడ చేరినప్పుడు, వారు మేడగదిలోనికి అతనిని తీసికొని వచ్చిరి; విధవరాండ్రందరు వచ్చి యేడ్చుచు, దొర్కా తమతోకూడ ఉన్నప్పుడు కుట్టిన అంగీలును వస్త్రములును చూపుచు అతని యెదుట నిలిచిరి. పేతురు అందరిని వెలుపలికి పంపి మోకాళ్లూని ప్రార్థనచేసి శవమువైపు తిరిగి తబితా, లెమ్మనగా ఆమె కన్నులు తెరచి పేతురును చూచి లేచి కూర్చుండెను.

(తరువాత పేజీలో కథ కొనసాగుతుంది)

## ⑥అన్వేషణ ప్రశ్నలు

- ఈరోజు కథలో విభిన్నమైన ప్రజలు ఎవరు?
- మీరు ఈ కథలోని ఉత్తమమైన భాగమేదని మీరను కుంటున్నారు?
- ప్రజలతో మరియు ప్రభువుతో తబిత కలిగియున్న సంబంధము నుండి మీరేమి నేర్చుకున్నారు?
- మీరక్కడ ఉన్నట్లు ఊహించికుంటారా? ఆ కథ చెప్పబడు తుండగా మీరేమి విన్నారు మరియు చూసారు?
- ఈ కథలో పేతురు హృదయంలో మరియు మనస్సులో ఏమి జరుగుతుందని మీరు అనుకుంటున్నారు? ప్రజలు ఎటువంటి ఉద్రేకములను కలిగి యున్నారని మీరను కుంటున్నారు?
- మీరు యేసు యొక్క అనుచరుడైనట్లితే, పేతురు కలిగియున్న అదే శక్తి మరియు అధికారమును మీరు కలిగి యుంటారా? ఈ శక్తి మరియు అధికారమును మీరెంతగా వాడుకొనవలెనని దేవుడు ఆశిస్తున్నాడు?
- మీరు ఈ శక్తి మరియు అధికారమును కలిగియున్నారని తెలుసుకొనుట ద్వారా మీరు ఎంత విభిన్నముగా జీవించ గలరు?

## ⑦వ్యక్తిగత స్పందన ప్రశ్నలు

- ఈ కథ ద్వారా మీరు దేవునిని గురించి ఏమి నేర్చుకున్నారు?
- పరిశుద్ధాత్ముడు మిమ్మును ఏమి అడుగుతున్నాడని మీరనుకుంటున్నారు?
- దేవుడు తన కథలో మీరు భాగమై యుండాలని ఆశిస్తున్నట్లు మీరెలా అనుకుంటున్నారు?

## బైబిల్ కథ (కొనసాగింపు)

అతడామెకు చెయ్యి యిచ్చి లేవనెత్తి, పరిశుద్ధులను విధవరాండ్రను పిలిచి ఆమెను సజీవురాలనుగా వారికి అప్పగించెను. ఇది యొప్పేయందంతట తెలిసినప్పుడు అనేకులు ప్రభువు నందు విశ్వాసముంచిరి. పేతురు యొప్పేలో సీమోనను ఒక చర్మకారునియొద్ద బహుదినములు నివసించెను.

## ⑧ముగింపు ఆశీర్వాదము

దేవా, మా స్వంత ప్రణాళికలు కాక మీ ప్రణాళికలను విశ్వాసముతో క్రియరూపములో పెట్టుటకు మమ్మల్ని ఆశీర్వదించండి.

KIDStory®

# తబిత తిరిగి జీవమును పొందుకొనుట (౨)

## అపొస్తలుల కార్యములు 9:36-42

### ①పునర్విమర్శ

- నేర్చుకొనిన కథలను ఏ చిన్నారులైనా చెప్తారేమో చూడండి.
- ఎవరైనా గత వారము నేర్చుకొనిన కథలను ఎవరితోనైనా పంచుకున్నారా? ఏమి జరిగిందో వారు పంచుకోనునట్లు చూడండి.
- గత వారపు పరిశుద్ధాత్మ నడిపింపుకు నీవెలా స్పందించావు?

### ②ప్రారంభించుట

నీవు ఇతరుల కొరకు చేసిన ఒక మంచి కార్యము ఏది?

### ③నేపథ్యం ⟶

### ④బైబిల్ కథను చెప్పండి ⟶

### ⑤మరలా చెప్పండి

**కథ పునర్విమర్శ:** ప్రశ్నలను, తప్పు ప్రకటనలను సరిదిద్దుటను ఉపయోగించుట ద్వారా మరలా కథను పునర్విమర్శ చేయండి.

**బృందపు పోస్టర్ –** మీ వద్ద వస్తువులున్నట్లైతే, చిన్నారులు కలిసి బైబిల్ కథను తెలిపే ఒక పోస్టరు తయారు చేయవలెను. చిన్నారులు పోస్టర్ మీద దేనిని గీస్తారో దానిని ఉపయోగించి కథను తిరిగి చెప్పునట్లు ప్రోత్సహించండి.

### నేపథ్యం

పేతురు ప్రయాణం చేస్తూ లుద్దకు వచ్చియున్నాడు. తరువాత అతడు ఒక కుంటి వాని కొరకు ప్రార్థించగా అతడు స్వస్థత నొంది యున్నాడు.

సమీప పట్టణములో ఉన్న ప్రజలు దీనిని గురించి విన్నప్పుడు, వారు తమ ప్రియులైన వారి కోసం ప్రార్థించమని ఆయనను పిలిచియున్నారు.

### బైబిల్ కథ

మరియు యొప్పేలో తబితా అను ఒక శిష్యురాలు ఉండెను; ఆమెకు భాషాంతరమున దొర్కా అని పేరు. ఆమె సత్ క్రియలను ధర్మకార్యములను బహుగా చేసి యుండెను.

ఆ దినములయందామె కాయిలాపడి చని పోగా, వారు శవమును కడిగి మేడ గదిలో పరుండ బెట్టిరి.

లుద్ద యొప్పేకు దగ్గరగా ఉండుటచేత పేతురు అక్కడ ఉన్నాడని శిష్యులు విని, అతడు తడవుచేయక తమయొద్దకు రావలెనని వేడుకొనుటకు ఇద్దరు మనుష్యులను అతని యొద్దకు పంపిరి. పేతురు లేచి వారితో కూడ వెళ్లి అక్కడ చేరినప్పుడు, వారు మేడగదిలోనికి అతనిని తీసికొని వచ్చిరి; విధవరాండ్రందరు వచ్చి యేడ్చుచు, దొర్కా తమతోకూడ ఉన్నప్పుడు కుట్టిన అంగీలను వస్త్రములును చూపుచు అతని యెదుట నిలిచిరి. పేతురు అందరిని వెలుపలికి పంపి మోకాళ్లూని ప్రార్థనచేసి శవమువైపు తిరిగి తబితా, లెమ్మనగా ఆమె కన్నులు తెరచి పేతురును చూచి లేచి కూర్చుండెను.

(తరువాత పేజీలో కథ కొనసాగుతుంది)

## ⑥అన్వేషణ ప్రశ్నలు

- ఈ కథలో మీరేమి ఇష్టపడ్డారు?
- పేతురు ఎటువంటి ఎంపికలను చేసియున్నాడు? ఇంకా అతడు ఏమి చేయగలడు?ఆయన తీసుకున్న ఎంపికల వలన ఏమి జరిగింది?
- ఈరోజు కథలో మీరు ఏది అతి ప్రాముఖ్యమైన విషయమని అనుకుంటున్నారు?
- ఈ కథ చెప్పబడుతుండగా మీరు దేనిని చూసి ఆశ్చర్యపడ్డారు? అది పేతురుకు అని మీరనుకుంటున్నారా? తబితా? అది పేతురుకు ఎలా ఉండిందని అనుకుంటున్నారు? తబితకు ఎలా ఉండింది
- ఒకవేళ మీరక్కడ ఉన్నట్లయితే, అక్కడ జరిగిన విషయాన్ని గురించి మీరు ప్రజలతో ఏమి చెప్తారు?
- మీ జీవితములో లేక మీ కుటుంబములో దేవుడు చేసిన కార్యములను మీరు ఇతరులతో పంచుకుంటారా? మీరెవరితో చెప్తారు లేక ఏమి చెప్తారు?
- మీ జీవితములో ఏ పరిస్థితిలోనైనా నిరీక్షణ లేని వారుగా ఎప్పుడైనా ఉన్నారా? దేవుడు మీ కొరకు లేక మీకు తెలిసిన వారి జీవితములోనైనా ఎంత అద్భుతము చేయగలడు?
- దేవునికి నిజముగా ఏది చాలా ప్రాముఖ్యమై యున్నది?

## ⑦వ్యక్తిగత స్పందన ప్రశ్నలు

- యేసు అనుచరుడుగా ఉండుటను గురించి ఈరోజు మీరు ఏమి నేర్చుకున్నారు?
- ఈరోజు మీరు నేర్చుకున్న దాని నుండి దేవుడు మీకేమి చెప్తున్నాడని మీరు భావిస్తున్నారు?
- ఈ వారము మీరు ఈ కథను ఎవరితో పంచుకుంటారు?

## బైబిల్ కథ (కొనసాగింపు)

అతడామెకు చెయ్యి యిచ్చి లేవనెత్తి, పరిశుద్ధులను విధవరాండ్రను పిలిచి ఆమెను సజీవురాలనుగా వారికి అప్పగించెను. ఇది యొప్పేయందంతట తెలిసినప్పుడు అనేకులు ప్రభువు నందు విశ్వాసముంచిరి. పేతురు యొప్పేలో సీమోనను ఒక చర్మకారుని యొద్ద బహుదినములు నివసించెను.

## ⑧ముగింపు ఆశీర్వాదము

మనము దేవునితో భాగస్వామ్యమును కలిగి యున్నప్పుడు, గొప్ప విషయాలు జరుగవచ్చు మరియు ఆయన సమృద్ధిని కలుగ జేస్తారు!!! ఈరోజే ఆయనను అనుసరించుటకు ఎన్నుకోండి.

# ఆక్టివిటీస్ మరియు వివరణలను తిరిగి చెప్పుట

కథ చెప్పిన తరువాత దానిని తిరిగి చెప్పడం చాల ప్రాముఖ్యమైనది. కాబట్టి పిల్లలు కథలో నిమగ్నమవుతుండగా దానిని బాగుగా నేర్చుకొనుటకు వారికీ సహాయం చేయండి, తద్వారా వారు ఆ కథను మరియొకరికి తిరిగి చెప్పగలరు.

తిరిగి చెప్పే కార్యక్రమములు సరదాగా ఉండాలి మరియు పిల్లలను కథలో నిమగ్నం చేయాలి. పిల్లలను వివిధ మార్గాల్లో నిమగ్నం చేసే బైబిల్ కథను తిరిగి చెప్పడానికి వివిధ మార్గాలు క్రింద ఇవ్వబడ్డాయి. జాబితాలో లేని ఒక మార్గమేదనగా పిల్లలకు బైబిల్స్ ఉంటే, వాటిని తెరిచి కథను తిరిగి చదవడం. ఎవరైనాకథ చదవడం ద్వారా దీనిని చేయవచ్చు  మరియు నాయకుడు వరుస ప్రశ్నలను అడగడం ద్వారా బైబిల్ లో చూసి జవాబులు చెప్పవచ్చు.

## ■ కళ

- **చిత్రలేఖనం –** మీ వద్ద వస్తువులునట్లైతే పిల్లలు చుసిన దానిని లేక కథ చెప్పినప్పుడు వారు ఇష్టపడిన దానిని గీయమని చెప్పండి. బృందములో మిగిలిన వారితో వారి చిత్రములను పంచుకోమని ప్రతి చిన్నారితో చెప్పండి. ఒకవేళ కథకు విభిన్నముగా ఉన్నట్లయితే, పిలలు వాటిని క్రమములు పెట్టునట్లు చూడండి. లేక, వేర్వేరు వారికీ వేర్వేరు చిత్రములను అప్పగించండి. కథను తిరిగి చెప్పునట్లు చిత్రములను క్రమములో అమర్చునట్లు చూడండి.

- **బృందపు పోస్టర్ –** మీ వద్ద వస్తువులున్నట్లైతే, చిన్నారులు కలిసి బైబిల్ కథను తెలిపే ఒక పోస్టర్ తయారు చేయవలెను. చిన్నారులు పోస్టర్ మీద దేనిని గీస్తారో దానిని ఉపయోగించి కథను తిరిగి చెప్పునట్లు ప్రోత్సహించండి.

- **కథ భాగాలు:** ప్రతి చిన్నారికి  కథలోని యొక్క ఒక నిర్దిష్ట దృశ్యాన్ని గీయడానికి ఇవ్వండి. పిల్లలు రూపొందించిన చిత్ర లేఖనం ద్వారా కథను క్రమబద్ధీకరించండి. పిల్లలు వారు గీసిన చిత్రాలను ఉపయోగించి కథను తిరిగి చెప్పవచ్చు.

- **ఆర్ట్ ఎటాక్:** అందుబాటులో ఉన్న కాగితం మరియు రంగు పెన్నులను ఉపయోగించండి. కాగితం తగినంత పెద్దదిగా ఉంటే, పిల్లలు కథ చెప్పే పోస్టర్‌తో మీరు పని చేయవచ్చు,  మీకు ఒక్క షీట్ మాత్రమే ఉంటే, ప్రతి చిన్నారి కథలోని వేరే భాగాన్ని లేదా కథలో వారికి ఇష్టమైన భాగాన్ని గీయండి మరియు దీనిని తరగతిలో పంచుకోండి.

- **హాస్యపు పట్టీ –** ప్రతి చిన్నరికీ ఒక పేపరు షీట్ ఇవ్వండి. వారు దానిని సగముగా మడత పెట్టనివ్వండి, తరువాత, దానిని మరలా సగానికి మడత పెట్టండి మరియు మూడవ సారి కుడా అలాగే చేయండి. మీరు పేపరును తెరచినపుడు ఆ కాగితములో 8 బాక్సులు ఉండవలెను. బైబిల్ కథ లోని ప్రతి సన్నివేశము లేక క్రియను  ప్రతి చిన్నారి ప్రతి బాక్సులో ఒక సాధారణ చిత్రము గీయాలి లేక ఒక వస్తువును ఉంచాలి. ఈ హాస్యపు పట్టీలను ఉపయోగించి చిన్నారులు కథను తిరిగి చెప్పునట్లు చూడండి.

- **బిల్ బోర్డు:** బైబిల్ కథలోని ఒక భాగమును రోడ్డు ప్రక్కన బిల్ బోర్డ్‌గా డిసైన్ చేయండి లేక మీరు దానితో ఎలా అనుసంధానం చేయబడతారో చూడండి.

- **పిక్షనరి:** కథలోని విభిన్న భాగములను ఎన్నుకొనండి మరియు ఇతరులు దానిని గుర్తిన్చునట్లు ప్రతి ఒకరు ఒక్కొక్క బొమ్మను గీయవలెను.

- **గ్రఫ్ఫితి వాల్:** ఒక బృందముగా కథను చెప్పే మాటలను వ్రాయండి లేక చిత్రములను గీయండి.

- **టీ షర్ట్ రూపకల్పన:** కథలోని ప్రధాన భాగములను తెలియజేసే భాగములు టీ షర్ట్ మీద ప్రతి ఒక్క చిన్నారి రూప కల్పనా చేయవలెను.

- **లోగో రూప కల్పన:** పదాలు లేకుండా కేవలం ఒక చిత్రం మాత్రమే ఉంటే, అది బైబిల్ కథను ఉత్తమంగా చెబుతుంది, అది ఏమిటి? పిల్లలు దానిని గీయునట్లు చూడండి. రాబోయే వారాల్లో విభిన్న బైబిల్ కథలను సమీక్షించే మార్గంగా మీరు ఈ సాధారణ చిత్రాన్ని ఉపయోగించవచ్చు.


- **బుక్ కవర్ డిజైన్:** పిల్లలు బైబిల్ కథలోని విభిన్న భాగాలను ఉత్తమంగా సంగ్రహించే పదాలు మరియు చిత్రాలతో వారి స్వంత పుస్తకం యొక్క కవరును  రూపొందించారు మరియు దానిని గీయాలి.  కథల పుస్తకాలు: కథల పుస్తకములోని చిత్రములు మరియు / లేక మాటల ద్వారా కథను మరలా తిరిగి చెప్పవచ్చును. అడిషనల్ అపెండిక్స్ లో పిల్లలు ఎలా నూతన విధానములను సృష్టించగలరో చూడండి.


# వ్రాయుటకు ఖాళీ పుస్తకములను ఎలా తాయారు చేయాలి

ఖాళీ పుస్తకాన్ని రూపొందించడానికి ఇక్కడ గొప్ప పద్ధతి ఉంది. ఈ మడతపెట్టిన చిన్న పుస్తకాలను తయారు చేయడానికి మీ పిల్లలతో కలిసి పనిచేయండి. పిల్లలు పుస్తకాలను మడత పెట్టుటయనే నైపుణ్యతను నేర్చుకున్న తర్వాత, వారు తమ స్వంతగా వ్రాయుటకు మరియు విశదీకరణ ప్రయోజనాల కోసం ఖాళీ పుస్తకాలను (ఏ పరిమాణంలోనైనా) సృష్టించడానికి ఆసక్తిగా ఉపయోగిస్తారు.

## పుస్తకాన్ని మడత పెట్టుటకు సూచనలు


1. దీర్ఘచతురస్రాకార కాగితపు కాగితాన్ని సగం పొడవుగా మడవండి. (మేము కొన్నిసార్లు ఈ "హాట్ డాగ్" లేదా సమాంతర మడత అని అంటాము.)
2. పుస్తకం కోసం మళ్ళీ సగం మడత వేయండి. గట్టిగా మడవండి.
3. మళ్ళీ సగం మదవండి. గట్టిగా క్రీజ్ చేయండి.
4. షీట్ విప్పండి – నిలువుగా పట్టుకోండి (పైకి క్రిందికి)
5. సగం వెడల్పు వారీగా మడవండి. ("హాంబర్గర్" రెట్లు.)
6. మడతపెట్టిన అంచు నుండి x వరకు సెంటర్ క్రీజ్ వెంట కత్తిరించండి.
7. షీట్ మళ్ళీ తెరవండి.
8. అసలు పొడవు వైపు మడతకు తిరిగి రండి (#1 లో ఉన్నట్లు).
9. ముగింపు విభాగాలను ఒకదానితో ఒకటి నెట్టండి మరియు అది పిల్లల–సైజులో చిన్న పుస్తకము వలె మడవబడుతుంది. నాలుగు విభాగాలు ఏర్పడతాయి.




## కత్తిరించి – పిన్ను కొట్టే పుస్తకమునకు సూచనలు

ఒక కాగితము (లేక కొన్ని కాగితములు) ను తీసుకొని సగము లేక మూడు వంతులు మడచి పిన్ను కొట్టి 8,12, లేక 16 పేజీలతో ఉన్న చైల్డ్ – పరిమాణపు చిన్న పుస్తకము వలె చేయండి.



# ఆక్టివిటీస్ మరియు వివరణలను తిరిగి చెప్పండి

## ■ డ్రామా / ఆర్ట్స్

- **కథను నటించండి:** చిన్నారులలో ప్రతి ఒక్కరికీ విభిన్న పాత్రలు పోషించే బాధ్యతను అప్పగించండి. వాస్తవానికి కథను నటించే ముందు వారు ప్రాక్టీస్ చేయనివ్వండి. కథ చెప్పాలనుకునే కథలో వున్న వివిధ పాత్రలు లేదా వ్యక్తుల దృష్టి నుండి కథను తిరిగి చెప్పండి. ఒకటి లేదా ఇద్దరు పిల్లలు ఉన్నారా అని చూడండి, ఇతర పిల్లలు దీనిని ప్రదర్శిస్తారు.
- **వ్యక్తులు కళ్ళ ద్వారా తిరిగి చెప్పండి.**
- **ఒక పాటను సృష్టించండి:** కథను పునరావృతం చేయునట్లు ఒక పాటను వ్రాయండి. చిన్నారులను తెలిసిన పాటను ఎంచుకోండి మరియు బైబిల్ కథను తిరిగి చెప్పునట్లుగా ఆ ఆ పాటలోని పదములను మార్చండి. వారు ఒక ఒరిజినల్ పాటను లేక ఒక రాప్ పాటను వ్రాయవచ్చు.
- **భాగస్తులు –** ఇద్దరు లేక ముగ్గురుతో చిన్నారులు బృందముగా కూడుకొనునట్లు చూడండి. ప్రతి చిన్నారి వారి వంతు వచ్చినప్పుడు కథను తిరిగి చెప్పాలి. ఒకవేళ ఎవరైనా మర్చిపోయి ఆగినప్పుడు, బృందములోని ఇతరులు సహాయం చేయవచ్చు.
- **చేతి కదలికలు –** బైబిల్ కథను మరల చదివి బృందపు సభ్యులు కథలోని ప్రతి భాగమును జ్ఞాపకముంచుకొనునట్లు విభిన్న చేతి కదలికను తెలియజేయవలెను. కథయంతయు తిరిగి చెప్పబడేంత వరకు మరి కొన్ని చేతి కదలికలను కలపండి.
- **మూగ నాటిక:** బృందమును అనేక చిన్న గుంపులుగావిడగొట్టండి. మాటలను ఉపయోగించకుండా ఒక బృందము మొదటి భాగమును నటించనివ్వండి. మిగిలిన బృందములు ఏమి జరుగుతుందో చెప్పవలెను. తరువాత బృందము కథలోని తరువాత భాగమును నటించగా మిగిలిన బృందములు ఏమి జరుగుతుందో చెప్పవలెను. కథ యంతయు చెప్పబడు వరకు దీనిని కొనసాగించండి.
- **పప్పెట్స్:** సాక్సులు, పేపర్ ప్లేట్స్, పేపర్ కప్స్, కర్రలు, మొదలగువాటి నుండి సామాన్య పప్పెట్లను తయారు చేసి ఈ వ్యక్తులతో కథను తిరిగి చెప్పండి.
- **వస్తువులు:** ప్రతి బృందమునకు 3 విభిన్న వస్తువులను ఇవ్వండి. కథను తిరిగి చెప్పేటప్పుడు బృందములు మూడు విభిన్న వస్తువులను ఉపయోగించవలెను. వారి ఇతర వస్తువులను కూడా కలపవచ్చు కానీ వారికి ఇవ్వబడిన ఈ మూడు వస్తువులను మాత్రమూ ఉపయోగించవలెను.
- **వైరు మరియు మట్టి:** నిర్మించుటకు మరియు బైబిల్ కథను తిరిగి చెప్పుటకు మీరు ఈ వస్తువులను లేక అందుబాట్లులో ఉన్న ఇతర వస్తువులను ఉపయోగించండి.
- **Charades షరాడ్స్:** మాటలు ఉపయోగించకుండా చిన్నారులు విభిన్న సన్ని వేశాములను నటిస్తుండగా వారి కథలోని ఏ భాగమును నటిస్తున్నారో ప్రేక్షకులు ఉహించి చెప్పాలి.
- **శబ్దములు & కదలికలు:** బైబిల్ కథను మరలా చదివి కథ యంతయు తిరిగి చెప్పబడునట్లు మాటలు లేక క్రియలను విభిన్న ధ్వని మరియు / లేక కదలికలతో తెలియజేయాలి.
- **వస్తువు(లు) (అనగా: స్కార్ఫ్, త్రాడు),** వారు కథను చెప్పుటకు ఎన్నిసార్లు వస్తువులను వాడుతున్నారో చూడండి. మరొక మార్గమేదనగా ప్రతి బృందమునకు 3 విభిన్న వస్తువులను ఇవ్వాలి మరియు  కథను మరల తిరిగి చెప్పుటకు వారు వాటిని వాడవలెను.
- **కదలికలు:** కథలోని ప్రతి భాగమును వివరించుటకు విభిన్న కదలికలను ఉపయోగించండి. మీరు ప్రతి చిన్నారికి లేదా చిన్న బున్దమునకు ఒక కదలికను కేటాయించవచ్చు మరియు వారు వారి కదలికను కథలో వచ్చే క్రమంలో ప్రదర్శించాలి.
- **హ్యూమన్ స్లైడ్ షో:** కర్టెన్‌గా ఉపయోగించడానికి పెద్ద వస్త్రాన్ని కనుగొనండి. ఇద్దరు పిల్లలు దానిని పట్టుకొని ఉండాలి మరియు, మీరు వారికి చెప్పినప్పుడు వదిలివేయవచ్చు. కథలోని పాత్రలుగా ఉండటానికి చాలా మంది పిల్లలను ఎంచుకోండి. ప్రతి కథ విభాగానికి, కర్టెన్ ని పైకెత్తినప్పుడు , కథలోని ఆ భాగంలో చిత్రం లేదా పెయింటింగ్ ఉన్నట్లుగా పిల్లలు అక్కడ నిలబడతారు. వారు పూర్తిగా కదల కుండా నిలబడినప్పుడు కర్టెన్ ను దింపగా మిగిలిన బృందము వారిని చూడగలుతుతారు. మీరు కథ చెప్తుండగా ప్రతి సన్నివేశం మారుతుంది.
- **నృత్యం:** మ్యూజిక్ లేదా మాటలు ఉన్న లేకున్నా నృత్యం ద్వారారా కథను తిరిగి చెప్పండి.
- **టాప్ టెన్:** చిన్నారులు బృందముగా లేక వ్యక్తిగతముగా కథలోని మొదటి పది గొప్ప కథలను వ్రాయునట్లు చూడండి.
- **జర్నల్ పుస్తకాలు:** చిన్నారులు నిశ్శబ్దముగా కూర్చుని కథలో ఏమి ఉందొ మరియు దాని అర్థమేమీతో తెలుసుకొనుటకు ఆ పుస్తకాన్ని చదవండి.

# ఆక్టివిటీస్ మరియు వివరణలను తిరిగి చెప్పండి

■ **ఆటలు ।**

- **బంతి ఆట –** మీరు “వెళ్ళు” అని చెప్పినప్పుడు పిల్లలు వృత్తము చుట్టూ బంతిని త్రిప్పుతూ ఆగుము అని చెప్పినప్పుడు ఆపాలి. అప్పుడు బంతి ఎవరి దగ్గర ఉన్నదో కథలోని తరువాత భాగమును పంచుకోవాలి. మీరు “వెళ్ళు” అని చెప్పినప్పుడు, పిల్లలు “ఆగుము” అని చెప్పేంత వరకు ఆ బంతిని ప్రక్కవారికి అందిస్తూ ఉండాలి. లేక పిల్లలు కథలోని తరువాత భాగమును పంచుకొనుటకు ఎవరైనా సిద్ధంగా ఉంటె ఆ బంతిని అందించవచ్చు లేక వారికీ విసిరి వేయవచ్చు.
- **త్రాడు ఆట –** 15 అడుగుల పొడవులో ఉన్న ఒక త్రాడును తీసుకొని దాని రెండు చివరలను ముడి వేయండి. చిన్నరులందరూ ఆ త్రాడును పట్టుకొని ఒక వృత్తముగా నిలబడవలెను. ఒక దిశలో ఆ త్రాడును పట్టుకొని కదులుతూ ఉండండి మీరు ఆపండి అని చెప్పినప్పుడు ఆ ముడికి దగ్గరలో ఉన్న వ్యక్తి కథలోని తరువాత భాగమును చెప్పాలి. కథ అంత చెప్పబడునంత వరకు దీనిని చేస్తూ ఉండండి.
- **మూవర్స్ & షేకర్స్:** సంగీతం వస్తున్నప్పుడు బంతిని ఒక వ్యక్తి నుండి మరొకరికి విసిరేయడం. సంగీతం ఆగిపోయినప్పుడు, బంతిని పట్టుకున్న వ్యక్తి (లేదా మీరు పిల్లవాడు పట్టుకొని ఉన్న ఒక పొడవైన తాడును ఉపయోగిస్తుంటే మరియు తాడుకు ముడి వేసుకుంటే) మీరు పేర్కొన్న విధంగా వచనం యొక్క తరువాత భాగాన్ని చెప్పాలి. కొన్ని ఉదాహరణలు ఇలా ఉండవచ్చు:
  - సాధారణ వేగంతో
  - జాగింగ్ చేస్తున్నప్పుడు వేగంగా ముందుకువెళ్ళడం
  - టిప్టోయింగ్ చేస్తున్నప్పుడు గుసగుసలతో
  - కవాతు చేస్తున్నప్పుడు అరవడం
  - స్లో మోషన్‌లో జాగింగ్ చేస్తున్నప్పుడు స్లో మోషన్‌లో
  - వెనుకకు నడుస్తున్నప్పుడు సాధారణ స్వరంలో
- **మ్యూజికల్ చైర్స్:** ఒక్కరికి తప్ప బృందములో ఉన్నవారందరి కొరకు ఒక్కొక్క కుర్చీని ఒక వృత్తాకారములో పెట్టండి. మిగిలిన ఒక్క వ్యక్తి తప్ప బృందములో ఉన్న ప్రతి ఒక్కరూ కూర్చొనుటకు ఒక కుర్చీ ఉంటుంది. మ్యూజిక్ ప్రారంభించ బడినప్పుడు కుర్చీల చుట్టూ వృత్తాకారములో తిరగడం ప్రారంభించాలి. మీరు మ్యూజిక్‌ను స్టాప్ చేసినప్పుడు ప్రతి ఒక్కరు ఒక్కొక్క కుర్చీని పొందుకోవాలి. మిగిలిన వ్యక్తీ కథలోని తరువాత భాగమును చెప్పాలి. కథ మరలా చెప్పబడేంత వరకు దీనిని కొనసాగించాలి.
- **తిరిగి చెప్పుటకు సమయం:** ఒక నిర్దిష్ట సమయములో బృందము కథను తిరిగి చెప్పునట్లు చూడండి.
- **టింగో టింగో టాంగో:** చిన్నరులందరూ ఒక వృత్తాకారములో నిలబడునట్లు చూడండి. మీరు టింగో టింగో టాంగో అని పలుకు తుండగా మీ చుట్టూ ఒక వస్తువును ఒకరి తరువాత ఒకరికి ఇచ్చునట్లు చూడండి. మీరు టాంగో అని చెప్పినప్పుడు ఎవరి దగ్గర ఆ వస్తువు ఉంటుందో వారు కథ లోని తరువాత భాగమును పంచుకోవాలి. ఈ మాటలు పలికేటప్పుడు సమయాన్ని మారుస్తూ ఉండండి తద్వారా చిన్నారులుతరువాత ఎవరు చెప్పాలో ఎవరికీ తెలియదు.
- **వరుసలో నిలబెట్టండి –** ఎత్తు, వయస్సు, పుట్టిన రోజు, లేక మొదటి లేక చివరి పేరు లోని అక్షర క్రమంలో చిన్నారులను నిలబెట్టండి. మొదటి వ్యక్తి కథలోని మొదటి సంఘటనను పంచుకొనుటతో ప్రారంభించును. రెండవ వ్యక్తి కథలోని తరువాత అంశాన్ని పంచుకుంటారు, ఆ విధముగా కథ తిరిగి పూర్తిగా ముగింపు వరకుకొనసాగుతుంది.
- **బెల్లూన్ లేక బంతిని టాస్ వేయుట:** పిల్లలు దాదాపు 8 వృత్తములలో ఉండునట్లు చూడండి. మ్యూజిక్ ప్రారంభమైనప్పుడు మీరు “వెళ్ళండి” అని చెప్పినప్పుడు ఒకరి నుండి మరొకరు బంతిని లేక బెలూన్ను అందించాలి మరియు “ఆపండి” అని చెప్పినప్పుడు ఎవరి చేతిలోనైతే బంతి ఉంటుందో వారు కథలోని తరువాత కథను చెప్పాలి. మీరు ఆ బంతిని ఊదుటకు ముందు ఆనందము కొరకు అందులో చిన్న చిన్న మార్బుల్స్ ను వేయండి.
- **బెలూన్ పెల్చడంలో “ఆశ్చర్యం”:** కథకు విభాగాలు ఉన్నందున మీకు సమూహానికి తగినంత బెలూన్లు అవసరం. ఈ పనిని చేయడానికి ముందు, బైబిల్ కథలోని విభిన్న భాగాలను కాగితపు స్లిప్‌లపై రాయండి. ప్రతి బెలూన్లలో ఒక స్లిప్ ఉంచండి. బెలూన్ ఊది దాన్ని కట్టండి. పిల్లలను వృత్తంలో నిలబెట్టి బెలూన్లను మధ్యలో ఉంచండి. మీరు వారికి చెప్పినప్పుడు, పిల్లలు బెలూన్ పగిలేంత వరకు దాని మీద కూర్చుని ఉండండి. అప్పుడు పిల్లలు బెలూన్‌లో కాగితపు స్లిప్ తీసుకొని కథాంశానికి అనుగుణంగా వాటిని అమర్చుతారు.

# ఆక్టివిటీస్ మరియు వివరణలను తిరిగి చెప్పండి

■ **ఆటలు ll**

- **గుసగుసలు:** పిల్లలను వృత్తాకారంలో కూర్చోబెట్టండి. కథలోని మొదటి భాగాన్ని ఒక బిడ్డతో గుసగుసలతో చెప్పండి. అతను లేదా ఆమె ఆ కథలోని భాగాన్ని మరియు కథ యొక్క తరువాతి భాగాన్ని తరువాతి వ్యక్తికి గుసగుసలతో చెప్తారు ఆ విధంగా ఆ కథ గుంపులో చివరి వ్యకి చెప్పేంత వరకు కొనసాగుతుంది.

- **పాచికలు:** ప్రతి చిన్న గుంపుకు ఒక పాచిక ఇవ్వబడుతుంది. మొదటి వ్యక్తి పాచికను వేస్తారు. ఒకవేళ వారు 1 లేక 2 సంఖ్యను పొందు కున్నట్లైతే వారు దానిని తరువాత వ్యక్తికీ ఇచ్చి కథలో ఏ భాగమును పంచుకోనవసరం లేదు. తరువాత వ్యక్తి పాచికను వేసినప్పుడు 3 లేక 4 సంఖ్యా వచ్చినట్లయితే వారు కథలోని తరువాత భాగమును చెప్పవలెను. ఒకవేళ వారు పాచికను వేసినప్పుడు 5 లేక 6 సంఖ్య వచ్చినట్లయితే ఆ పాచిన మరలా ఆ వ్యక్తికే వస్తుంది మరియు వారు కథలోని తరువాత భాగమును చెప్పవలెను.

- **స్టోరీ కార్డులు:** బైబిల్ కథలోని వేర్వేరు భాగాలను ప్రత్యేక కాగితపు షీట్లలో వ్రాయండి లేదా గీయండి. తరగతిలోని వేర్వేరు పిల్లలకు ఇవ్వండి మరియు పిల్లలను కథ ప్రకారంగా పొందునట్లు చూడండి. స్టోరీ లైన్ యొక్క 2 లేదా అంతకంటే ఎక్కువ కాపీలను చేయడానికి  లేదా వ్రాయడానికి మీరు వారికి కొంత సమయం ఇవ్వవచ్చు మరియు పూర్తి చేసిన మొదటి బృందముగా ఉండటానికి ప్రయత్నిస్తున్న పిల్లల సమూహాలను కలిగి ఉండవచ్చు.

- **సంకేత భాష:** మీరు మరియు మీరు కథ చెప్పడానికి ప్రయత్నిస్తున్న వ్యక్తి చెవిటివాడిగా నటిస్తారు. అది ఎలా ఉంటుంది?

- **బైబిల్ కథ ప్రసారం:** చిన్నారులను బృందములుగా విభజించండి వారు నిర్ణయించ బడిన ఒక స్థలమునకు వెళ్లి వెనక్కిరావాలి. వారు తిరిగి వచ్చేటప్పుడు కథలోని తరువాత భాగమును వారు పెద్దగా చెప్పాలి. అప్పుడు తరువాత వ్యక్తి ఆ స్థలమునకు వెళ్లి తిరిగి వచ్చే తప్పుడు కథలోని తరువాత భాగమును పెద్దగ అరుస్తూ చెప్పాలి ఆ విధముగా కథను ప్రతి బృందము కథను తిరిగి చెప్పునంత వరకు దీనిని కొనసాగించాలి.

- **గ్రాఫిటీ స్టైల్:** వేర్వేరు బైబిల్ స్టోరీ విభాగాలను బోర్డు మీద గ్రాఫిటీ స్టైల్‌లో రాయండి (పదాలు గందరగోళంగా ఉన్నాయి). మొదటి పదాన్ని కనుగొనమని ఒక చిన్నారిని అడగండి మరియు రెండు వాక్యములను పునరావృతం చేసే కథ యొక్క తరువాతి భాగానికి బాణం గీయండి. తరువాతి వ్యక్తి రెండవ వాక్యాన్ని మూడవదానికి అనుసంధానించే బాణాన్ని గీస్తాడు మరియు మూడింటినీ పునరావృతం చేస్తాడు. బైబిల్ కథను తిరిగి చెప్పే వరకు కొనసాగించండి.

- **దాగుడు మూతలు:** కార్డులు లేదా కాగితపు స్ట్రిప్స్‌పై బైబిల్ కథ యొక్క వాక్యములను వ్రాయండి. వాటిని గది చుట్టూ పేర్చండి. పిల్లలను వెతకడానికి బయటకు పంపండి మరియు వారు చేస్తుండగా, వారు గది ముందు సమావేశమై తమను తాము సరైన క్రమంలో ఉంచాలి. ఎవరైనా కథ చదివి తిరిగి చెప్పండి. మీరు కార్డులను దాచకుండా కూడా ఈ ఆక్టివిటీని  కూడా చేయవచ్చు, కాని వరుసక్రమం పాటించకుండ పిల్లలకు కార్డులను ఇవ్వండి మరియు కథను చదవడానికి వాటిని సరైన క్రమంలో పొందండి.

- **స్టోరీ చేజ్:** కథలోని ప్రతి భాగాన్ని చిన్న కార్డులలో వ్రాయండి. యాదృచ్ఛికంగా ప్రతి పిల్లవాని వెనుకవైపు ఒక కార్డును టేప్ చేయండి. పిల్లలు వారి స్వంతంగా కథను కలపనివ్వండి. ప్రతి బిడ్డ వారి ముందు ఉన్న  వచనములను చూడగలిగేలా వారు వరుసలో ఉండాలి. పిల్లలు వారి ముందు ఉన్న వ్యక్తిపై కార్డు చదవడం ద్వారా కథను తిరిగి చెప్పండి..

- **ఎవరు స్టార్ పొందారు?** నిర్మాణ కాగితం నుండి ఒక నక్షత్రాన్ని తయారు చేయండి. పిల్లలను ఒక వ ృత్తంలో కుర్చీల్లో కూర్చోబెట్టండి. ప్రతి ఒక్కరూ కళ్ళు మూసుకోవాలని సూచించండి. నక్షత్రాన్ని మరొకరి కుర్చీ కింద ఉంచండి. మీరు వారికి కళ్ళు తెరవమని చెప్పినప్పుడు ఎవరి క్రింద నక్షత్రం ఉంటుందో వారు కథ యొక్క మొదటి భాగాన్ని చెప్పగలరు. చిన్నారి దానిని చెప్పగలిగితే, ప్రతి ఒక్కరూ మళ్ళీ కళ్ళు మూసుకోండి మరియు ఇప్పుడు అతను లేదా ఆమె మరొకరి కుర్చీ కింద నక్షత్రాన్ని ఉంచాలి. కథ చెప్పే వరకు ఆక్టివిటీ జరుగుతుంది. వైవిధ్యం: నక్షత్రం స్థానంలో నాణెం లేదా ఇతర టోకెన్ ఉపయోగించవచ్చు.

# ప్రశ్నలు కనుగొనండి మరియు స్పందించండి



✦ ప్రశ్నలను కనుగొనండి - తల (వాస్తవాలు)

**నా లక్ష్యమేదంగా కథలోని సారంశామును అర్థం చేసుకొనుట.**

**కథ ఏమని చెప్తుంది? కథలో ఏమి జరిగింది? దేవునిని ఆయన వాక్యము ద్వారా నేను తెలుసుకోవాలని ఆశిస్తున్నారు.**

---

a. కథ చెప్పబడుతుండగా మీరేమి ఉహించుకుంటున్నారు? అది మిమ్మల్ని ఎలా భావించునట్లు చేసింది?

b. మీరు అక్కడ ఉండినట్లు ఉహించుకుంటారా? కథ చెప్పబడుతుండగా మీరేమి విన్నారు / చూసారు / వాసన చూసారు?

c. ఈ కథలో ఏమి ప్రాముఖ్యమై యున్నది?

d. ఈ కథలో దేవుడు / యేసు ఏమి బోధిస్తున్నారు?

e. గత కథల్లో దేవుడు దీనిని చేసియున్నాడని మీరెక్కడైనా చూసారా?

f. మీ గత కథలను గుర్తు తెచ్చే విధముగా మీరేదైనా విన్నారా? మీరెటువంటి అనుసందానములను కలిగి యున్నారు?

g. మన ఏ ఇతర కథలు ____________________ గురించి మాట్లాడుతున్నాయి?

h. ఇక్కడ ఏదైనా అర్థం చేసుకొనుటకు కష్టంగా ఉందా?

i. ఈ కథ ప్రజలతో దేవుని / యేసు యొక్క సంబంధమును గురించి ఎలా వివరిస్తుంది?

j. మనము ఈ కథనుండి ____________________ తో దేవుడు / యేసుతో సంబధమును గురించి ఏమి మాట్లాడుతుంది?

k. ఈ కథలోని ప్రజలతో దేవుడు / యేసు ఎలా స్పందిస్తున్నారు? ఇది మనకు ఏమి చూపిస్తుంది?

l. ______________ జరిగినప్పుడు దేవుడు / యేసు ఎలా స్పందించారు?

m. ______________ జరిగినప్పుడు ప్రజలెలా స్పందించారు?

m. ______________ తో దేవుడు / యేసు ఎలా చేసారా?

o. ఈ సంఘటనలో దేవుడు / యేసు వారి ఏమి బోధిస్తున్నారు లేక చూపిస్తున్నారు?

p. ఈరోజు మీరు ఈ క్రింది వారిని గురించి ఏమి నేర్చుకున్నారు..

- దేవుడు?
- యేసు ?
- ఈ కథ ?
- యేసును అనుసరించుట అనగా దీని అర్థమేమి?
- మీ గురించి?

q. దేవుడు / యేసు ఎలా ఉంటారని మీరు నేర్చుకున్నారు?

r. ప్రజలు ఎటువంటి నిర్ణయాలు తీసుకున్నారు? వారింకా ఏమి చేయగలరు? వారు తీసుకున్న ఎంపికల విషయంలో ఏమి జరిగింది?

s. నమ్మకాలు, ప్రవర్తనలు, లేక వైఖరులలో మార్పులను గురించి ఈ కథలో ఎవరైనా అనుభవాన్ని కలిగియున్నారా?

t. మీరు దేవుడు / యేసును / ______________ గురించి ఈ కథ నుండి మీరేమి గుర్తించారు?

u. దేవుడు / యేసును అనుసరించే క్రమములో ఎదుర్కొనే కష్టాలేవి?

v. కథలోని పాత్రలు ఒకరితో ఒకరు సమానంగా లేక విభిన్నంగా ఎలా ఉన్నారు?

w. మన పరిస్థితి ______________ ఈ విధంగా ఏయే మార్గాల్లో ఉంటుంది?

---

## ప్రశ్నలను కనుగొనండి & స్పందించండి

✦ **ప్రశ్నలు కనుగొనండి – హృదయం (భావనలు)**

**నా లక్ష్యమేదంగా కథను నా హృదయములోనికి చొచ్చుకొని పోవునట్లు అనుమతిస్తూ ఉద్రేకపూర్వకముగా మరియు అత్మీయముగా అనుసంధానము కలిగి యుండుట. ఈ కథ నా జీవితమునకు ఎలా సంబంధించి యున్నది? ఇది నాకెందుకు ప్రాముఖ్యమైనది?**

**దేవుని వాక్యము ద్వారా ఆయనను ప్రేమించాలని ఆశిస్తున్నాను.**



---

a. మీరు ఈ కథలో దేనిని ఇష్టపడ్డారు? మీకు ఇష్టం లేనిది ఏదైనా ఉన్నదా?

b. ఈ కథలో మీకు ఏది ప్రాముఖ్యముగా ఉన్నది?

c. ఈరోజు కథలో అత్యంత ప్రాముఖ్యమైన భాగము ఏది?

d. మీ ఈ కథ వినుచుండగా మీరెటు వంటి భావనలను కలిగి యున్నారు? ______________________ అయితే మీరెలా భావిస్తున్నారు?

e. మీరు ఈ కథను వినుచుండగా మీరేమి ఉహించుకున్తునంరు?

f. ఈ కథ చెప్పబడుతుండగా మీరేమి ఆలోచిస్తున్నారు?

- మీరెటువంటి ఉద్రేకములను గురించి ______________________ ఆలోచిస్తున్నారు?
- ______________________ ఉతేజింపబడుటకు మీరెటువంటి భావనలను కలిగి యున్నారు?
- ______________________ గురించి మీరేమి ఆలోచిస్తున్నారు?

g. ఈ కథలో ______________________ యొక్క హృదయము మరియు మనస్సులో ఏమి జరుగుతుందని అనుకుంటున్నారు?

h. ఈరోజు కథను గురించి మిమ్మును ఆశ్చర్య పరచినది ఏది?

i. ఈరోజు కథలో ఎటువుంటి వ్యక్తిని పోలియున్నారు?

j. దేవుడు / యేసుకు నిజముగా ఏది ప్రాముఖ్యమైయునది? గుణలక్షణమునకు?

k. మనము కూడా ______________________ వలె ఎన్ని విధాలుగాఉంటాము? మనముఏయే విధాలుగా విభిన్నముగా ఉంటాము?

l. మనము ఈ కథను వినిన తరువాత, ఇది ఎలా మారుతుంది మరియు నున్ను నీవు ఎలా చూసుకుంటావు?

m. దేవుడు మిమ్మును ______________________ ఎప్పుడైనా వాడుకున్నారా?

n. ______________________ ఇలా ఎందుకున్నారు?

o. దేవుడు ఈ కథను బైబిల్ లో ఎందుకు ఉంచాడని మీరనుకుంటున్నారు?

p. దేవుడు / యేసును గురించి మీరిప్పుడు ఎలా భావిస్తున్నారు?

q. ఈరోజు కంటే ముందు మీరెప్పుడు గుర్తించనిది ఏదైనా ఉన్నదా?

r. ఈరోజు మీరు వివిన అత్యంత ఆసక్తికరమైన విషయమేది?

s. ఈ కథ మిమ్మును ఎలా సవాలు చేస్తుంది మరియు ప్రోత్సహిస్తుంది?

## ప్రశ్నలను కనుగొనండి మరియు స్పందించండి

**✦ స్పందన ప్రశ్నలు – చేతులు (క్రియలు)**



**నా లక్ష్యమేదనగా నేను ఈ కథ నుండి నేర్చుకొనిన దానిని అన్వయించుకోనుటకు మరియు స్పందించుకోనుటకు పరిశుద్ధాతమ నడిపింపును గురించి వెదకుట.**

**నేను ఈ కథను నా జీవితమునకు ఎలా అన్వయించుకోవాలి? నేను ఈ కథ నుండి నేర్చుకొనిన దాన్ని ప్రత్యేకముగా దేవుడు నా నుండి ఏమి ఆశిస్తున్నారు?**

**నేను దేవుని వాక్యమునుండి నేర్చుకొనిన దానికి విధేయత చుపుట ద్వార నేను సేవించాలని ఆశిస్తున్నాను.**

---

a. నీవు ఏమి విన్నావో అది మీ జీవితములో ఒక మార్పు కలుగవలేనని నీవు ఆశించునట్లు చేసినట్లతే అది ఏమి?

b. ఈరోజు మీరు నేర్చుకొనిన దాని నుండి మీరు దేవుడు / యేసు / పరిశుద్ధాత్మ దేవుడు ఏమి చేయమని చెప్తున్నాడని మీరు అనుకుంటున్నారు?

c. దేవుడు / యేసు / పరిశుద్ధాత్ముడు మీతో ఏమి చెప్తున్నాడని మీరనుకుంటున్నారు?

d. ఈరోజు కథ ద్వారా మీరు విభిన్నముగా ఏమి చేయగలరు?మీరు ఆయనను ఎలా ప్రేమించాలనే విషయములో మీరు ఎటువంటి తేడాను కలిగి యున్నారు?

e. ఈ కథ నుండి మీరు యేసు అనుచరుడుగాఉండుటను గురించి ఏమి నేర్చుకున్నారు? మీరు ఈ అంతర్యమును ఈవారము ఎలా మీరు అభ్యసిస్తారు?

f. ఈరోజు మీరు దేవునికి / యేసుకు ఎలా స్పందిస్తారు?

g. దేవుడిలా ఉంటాడని మీరు తెలుసుకోవాలనుకుంటున్నారా? దేవుడు / యేసు / పరిశుద్ధాత్మ దేవుడు మీకు సహాయం చేయునట్లు మీ జీవితములో ఇప్పుడు ఏదైనా జరిగియున్నదా?

h. మీరు ఈ వారు ఈ కథను ఎవరితో పంచుకుంటారు?

i. దేవుడు తన కథలో మీరు ఒక భాగముగా ఉండాలని ఆశించినట్లు మీరెలా ఆలోచిస్తున్నారు?

# కిడ్స్ స్టోరీ పాఠములు సంవత్సరములు ఎ-డి

| | మూలము | సంవత్సరము ఎ | సంవత్సరము బి | సంవత్సరము సి | సంవత్సరము డి |
|---|---|---|---|---|---|
| 1 | సృష్టి | దేవుడు సమస్తమును సృష్టించెను - ఆదికాండము 1:1, 3-5; 6-25 (క్లుప్తీకరణ), 26, 31; 2:1-3 | దేవుడు ఆదాము హవ్వకు ఏదేను తోట నిచ్చుట ఆదికాండము 1:27-30; 2:8-9, 15-17 | దేవుడు ఆదామును సృష్టించుట ఆది కాండము 2:4-8 | దేవుడు హవ్వను సృజించుట God Creates Eve ఆదికాండము 2:18-25 |
| 2 | పతనం / పాపము | ఆదాము మరియు హవ్వ మొదటి పాపం ఆదికాండము 3:1-7 | ఆదాము మరియు హవ్వ సిగ్గుపడుట ఆదికాండము 3:7-13 | ఆదాము మరియు హవ్వ: పతనం యొక్క పర్యవసానము ఆదికాండము 3:16-21 | కయీను తన సహోదరుడైన ఏబెల్ ను సంహరించుట ఆదికాండము 4:1-7 |
| 3 | ఆదికాండములోని కథలు | నోవాహు ఓడను నిర్మించుట ఆదికాండము 6:17-22 | అబ్రాహాము: దేవుని నిబంధన ఆదికాండము 17:1-8 | ఇస్సాకు కవలలు యాకోబు మరియు ఏసావులు ఆదికాండము 25:27-34 | యోసేపు కలలు మరియు రంగుల అంగీ ఆదికాండము 37:3-8 |
| 4 | | నోవాహు: జంతువులు ఓడలోనికి ప్రవేశించుట ఆదికాండము 7:5-10 | అబ్రహాము హాగరును మరియు ఇష్మాయేలును పంపివేయుట ఆదికాండము 21:14-20 | యాకోబు తన తండ్రియైన ఇస్సాకును మోసగించుట ఆదికాండము 27:18-27 | యోసేపు బానిసత్వమునకు అమ్మబడ్డాడు ఆదికాండము 37:18-28 |
| 5 | | నోవహు: రంగులతో కూడిన ఒక వాగ్దానము ఆదికాండము 9:8-15 | అబ్రాహాము కుమారుడు ఇస్సాకు జన్మించుట ఆదికాండము 21:1-7 | మోషే: దేవుడు అరణ్యములో ఆహారము దయచేయుట నిర్గమకాండము 16:15-24 | యోసేపు ఐగుప్తును ఏలుట ఆదికాండము 41:37-42 |
| 6 | | భాష తారుమారు, ప్రజలు చెదరి పోవుట ఆదికాండము 11:1-9 | అబ్రాహాము ఇస్సాకును వదిలేస్తాడు ఆదికాండము 22:9-18 | మోషే: దేవుడు 10 ఆజ్ఞలను ఇచ్చుట నిర్గమకాండము 20:1-17 | యోసేపు తనను తాను కుటుంబమునకు బయలుపరచు కుంటాడు. ఆదికాండము 45:4-9 |
| 7 | నిర్గమకాండములోని కథలు | మోషే: బుట్టలోని బాలుడు నిర్గమకాండము 2:1-10 | మోషే ఫరోతో "నా ప్రజలను పంపుము" అనే చెపాడు!" నిర్గమకాండము 7:14-10:29 | దేవుడు సౌలును పిలచుట 1 సమూయేలు 3:1-10 | మోషే: దేవుని ప్రజలు బంగారు దూడను పూజించుట నిర్గమకాండము 32:1-14 |

# కిడ్స్ స్టోరీ పాఠములు సంవత్సరములు ఎ-డి

| | మూలము | సంవత్సరము ఎ | సంవత్సరము బి | సంవత్సరము సి | సంవత్సరము డి |
|---|---|---|---|---|---|
| 8 | | మోషే మరియు మండుచున్న పొద నిర్గమకాండము 3:1-12 | మోషే: పస్కా పండుగ నిర్గమకాండము 12:21-30 | రాజైన సౌలును దేవునికి అవిధేయత చూపుట 1 సమూయేలు 15:17-23 | మోషే: దేవుని ప్రత్యక్ష గుడారము నిర్గమకాండము 35-40 (క్లుప్త వివరణ) |
| 9 | | మోషే: ఆరిన నెల మీద ఎర్ర సముద్రమును దాటుట. నిర్గమకాండము 14:21-31 | మోషే: దేవుడు అరణ్యములో నీటిని అనుగ్రహించుట. నిర్గమకాండము 17:1-6 | దేవుడు దావీదు ఏర్పరచుకొనుట 1 సమూయేలు 16:6-13 | దేవుడు గిద్యోనును ఎన్నుకొనుట న్యాయాధిపతులు 6:11-24 |
| 10 | చారిత్రాత్మ పుస్తకాలు | వాగ్దాన భూమికి వేగులను పంపుట సంఖ్యాకాండము 13:25-33 | దానియేలు దేవునికి నమ్మకముగా ఉండుట దానియేలు 1:11-20 | దావీదు గోల్యతును ఓడించుట 1 సమూయేలు 17:40-50 | గిద్యోను శత్రువును ఓడించుట న్యాయాధిపతులు 7:2-7 |
| 11 | | యెహోషువ: ఏరికో గోడలు కూలుట యెహోషువ 6:8-16, 20 | దానియేలు స్నేహితులు అగ్ని గుండములో నుండి రక్షించబడుట దానియేలు 3:13-28 | దావీదు మందసమును తిరిగి తెచ్చుట 2 సమూయేలు 6:12-15 | సంసోను తన బలమును పోగొట్టుకొనుట న్యాయాధిపతులు 16:15-20 |
| 12 | | ఎలిషా: నయమను స్వస్థత నొందుట 2 రాజులు 5:9-15 | సింహముల గుహలో దానియేలు దానియేలు 6:10-23 | సోలోమోను జ్ఞానము కోఅకు ప్రార్ధించుట 1 రాజులు 3:5-14 | యోనా పశ్చాత్తాపమును గురించి ప్రకటించుట. యోనా 3:1-6, 10 |
| 13 | ప్రవక్త | యెషయాకు దేవుని దర్శించుట యెషయా 6:1-8 | ఎలియ మరియు అబద్ద ప్రవక్తలు 1 రాజులు 18:25-39 | ఎలిషా బీదలకు సహాయపడుట 2 రాజులు 4:1-7 | ఎలిషా ఒక బాలుని బ్రతికించుట 2 రాజులు 4:25-35 |
| 14 | యేసు జననము మరియు బాల్యము | యేసు జననము: మరియా వద్దకు ఒక దూత వచ్చుట లూకా 1:26-38 | యేసు జననం: గొర్రెల కాపరులు ఆయనను దర్శించుట లూకా 2:8-20 | యేసు జననము: జ్ఞానులు బహుమనములు తెచ్చుట మత్తయి 2:8-12 | యేసు జననం: సిమియోను ప్రవచనం లూకా 2:25-34 |

# కిడ్స్ స్టోరీ పాఠములు సంవత్సరములు ఎ-డి

| | మూలము | సంవత్సరము ఎ | సంవత్సరము బి | సంవత్సరము సి | సంవత్సరము డి |
|---|---|---|---|---|---|
| 15 | యేసు జీవితం | ఒక బాలునిగా యేసు లూకా 2:41-52 | యేసు బాప్తిస్మమొందుట మత్తయి 3:13-17 | యేసు సాతాను యొక్క శోధనలను ఎదిరించుట మత్తయి 4:1-11 | యేసు మొదటగా తన శిష్యులను ఏర్పరచుకొనుట లూకా 5:1-11 |
| 16 | బోధకుడు | నికోదేము యేసును దర్శించుట యోహాను 3:1-8, 16-17 | యేసు శిష్యుల పాదములను కడుగుట యోహాను 13:3-15 | యేసు: చింత పడకుడి మత్తయి 6:25-34 | యేసు "మీరు జ్ఞానులా లేక అజ్ఞానులా?" అని అడుగుట మత్తయి 7:24-29 |
| 17 | ఉపమానము | యేసు: తప్పి పోయిన గొర్రె కథ లూకా 15:1-7 | యేసు ధనమును గురించి బోధించుట మత్తయి 13:44-46 | యేసు: తప్పిపోయిన కుమారుని కథ లూకా 15:11-24 | ఉపమానము: మంచి సమరయుని కథ లూకా 10:25-37 |
| 18 | అద్భుతము | పుట్టు గ్రుడ్డి వానిని యేసు స్వస్థపరచుట యోహాను 9:1-11 | యేసు తుఫానును అణచివేయుట మార్కు 4:35-41 | యేసు మరియు పేతురు నీటి మీద నడచుట మత్తయి 14:23-33 | యేసు దయ్యములను వెళ్ళగొట్టుట మార్కు 5:1-13 |
| 19 | స్వస్థపరచువాడు | యేసు యాయీరు కుమార్తెను స్వస్థపరచుట లూకా 8:49-56 | యేసు గుడ్డివాడైన బర్తిమయిని స్వస్థపరచుట మార్కు 10:46-52 | యేసు పక్షవాయు రోగిని స్వస్థపరచుట లూకా 5:17-26 | యేసు పది మంది కుష్ట రోగులను స్వస్థపరచుట లూకా 17:11-19 |
| 20 | ఒక వ్యక్తితో సంభాషణ | జాక్కయ్య యేసు చూడవలసి యున్నది. లూకా 19:1-10 | యేసు చిన్న బిడ్డలను దీవించుట మార్కు 10:13-16 | ఒక స్త్రీ యేసు అభిషేకించుట లూకా 7:36-50 | యేసు మరియు యవ్వనుడైన అధికారి. మార్కు 10:17-27 |
| 21 | మరణము మరియు పునరుత్థానము | యేసు విజయోత్సవముతో యేరూషలేములోనికి ప్రవేశించుట లూకా 19:29-41 | యేసు సిలువ వేయబడుట మార్కు 15:33-39 | పేతురు యేసును ఎరుగనని బొంకుట మత్తయి 26:69-75 | యేసు సజీవుడు! లూకా 24:1-12 |

# కిడ్స్ స్టోరీ పాఠములు సంవత్సరములు ఎ–డి

| | మూలము | సంవత్సరము ఎ | సంవత్సరము బి | సంవత్సరము సి | సంవత్సరము డి |
|---|---|---|---|---|---|
| 22 | పెంతెకోస్తు మరియు సంఘ ప్రారంభము | యేసు పరలోకమునకు వెళ్ళుట అపోస్తలుల కార్యములు 1:8–11; లూకా 24:52–53 | దేవుడు పెంతెకోస్తు దినమున పరిశుద్ధాత్మను పంపాడు. అపోస్తలుల కార్యములు 2:1–12 | ఆదిమ విశ్వాసుల సహవాసము అపోస్తలుల కార్యములు 2:42–47 | ఫిలిప్ ఎతియోపీయునితో యేసు క్రీస్తు సువార్తను పంచుకొనుట అపోస్తలుల కార్యములు 8:26–39 |
| 23 | అపోస్తలుల కార్యములు, పౌలు, యోహాను | యేసు తనను హింసించిన సౌలును ఏర్పరచుకొనుట అపోస్తలుల కార్యములు 9:3–18 | పౌలు యొక్క చెరసాల నాయకుడు క్రీస్తు అనుచరుడుగా మారుట అపోస్తలుల కార్యములు 16:25–34 | పేతురు పుట్టు కుంటివానిని స్వస్థపరచుట అపోస్తలుల కార్యములు 3:1–10 | దేవుని ప్రజలు ఆయన కవచమును ధరించుకొనవలెను ఎఫెసీ 6:10–18 |
| 24 | | తబిత తిరిగి జీవమును పొందుకొనుట అపోస్తలుల కార్యములు 9:36–42 | కొరింతులో పౌలు అపోస్తలుల కార్యములు 18:4–11 | పేతురు ఒక దూత ద్వారా చెరసాల నుండి విడిపించబడుట అపోస్తలుల కార్యములు 12:6–16 | పరలోకమును గురించి అపోస్తలుడైన యోహాను దర్శనం ప్రకటన 21:1–7 |